# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**ఏప్రిల్ - 2013**

సంపుటి-39 సంచిక : 4



## సంపాదక వర్గం

సిహెచ్. రవి, ప్రధాన సంపాదకులు
ఎం. సంయుక్త
ఎన్. పురుషోత్తమరావు
టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు
డా॥ ఏ. విద్యాదేవి


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 13వ రాష్ట్ర మహాసభల ఆహ్వానం | - 2 |
| మన ప్రాథమిక పాఠశాలల్ని ఏం ..... | - 3 |
| సమసమాజ స్వాప్నికుడు అంబేద్కర్ | - 5 |
| 10టీవీ ప్రారంభం | - 6 |
| పిండికొద్ది రొట్టె | - 7 |
| ఇంటర్ / ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణ | - 9 |
| విద్యాహక్కు అమలు అగమ్యగోచరం | - 10 |
| ఎస్‌టిఎఫ్‌ఐ కార్యవర్గ సమావేశాలు | - 11 |
| పెన్షనర్స్ మహాసభలు | - 13 |
| కుటుంబ సంక్షేమ పథకం | - 14 |
| పోరుబాటలో ఉపాధ్యాయులు | - 17 |
| ప్రభుత్వ విద్యతోనే ...... | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 20 |
| ఉద్యమ వార్తలు | |
| ఇ-మెయిల్ / పోస్టు కార్డ్ క్యాంపెయిన్స్ | - 24 |
| జిల్లా మహాసభలు | - 25 |
| అంతర్జాతీయ మహిళా సదస్సులు | - 28 |
| ఎమ్మెల్సీ ఎన్నికల నిధికి విరాళాలు | - 33 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 33 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 850-00 |
| 5 సం॥ చందా | : | ₹ 450-00 |
| సం॥ చందా | : | ₹ 100-00 |
| విడిప్రతి | : | ₹ 10-00 |

SBI Online
A/c No. 30206957939



**ఐక్య ఉపాధ్యాయ**
గగన్‌మహల్ రోడ్ నం. 7
దోమల్‌గూడ, హైదరాబాద్-29
Ph.No. : 040-27636840
Fax. No. : 040-27650366
MobileNo. : 9490300573
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya@gmail.com


# విద్యాహక్కుకు విఘాతం

సంస్కరణల యుగంలో పేద పిల్లలకు చదువు దూరమౌతున్న తరుణంలో ఆర్భాటంగా కేంద్రం తీసుకొచ్చిన ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం అమలు అస్తవ్యస్తంగా వున్నది. విద్యా వ్యాపారంపై ప్రజల్లో వెల్లువెత్తిన నిరసనల వల్లనో, ప్రపంచబ్యాంక్ నిధులను ఆశించో ఎందు వలనైనా సరే సర్కారు తెచ్చిన విద్యాహక్కు చట్టం పేద పిల్లలకు చదువు అందిస్తుందంటే యావత్ ప్రజానీకం ఆహ్వానించారు. యుపిఏ-2 ప్రభుత్వం గద్దెనెక్కిన రెండు మాసాలకే 2009 ఆగస్టు 4న పార్లమెంటులో బిల్లు పాస్ కాగా 2010 ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా చట్టం అమల్లోకొచ్చింది. ఆరు నుంచి 14 ఏళ్లలోపు బాలలకు నాణ్యమైన, ఉచిత, నిర్బంధ విద్య నందించడం దీని ప్రధాన ఉద్దేశమనాలి. కేంద్రం 70 శాతం, రాష్ట్రాలు 30 శాతం భరించే విధంగా ఐదేళ్లకు విధి విధానాలు, మూడేళ్లకు, ఐదేళ్లకు లక్ష్యాలు నిర్దేశించారు. ఈ ఏడాది మార్చి 31కి చట్టం వచ్చి మూడేళ్లయింది. రాష్ట్రంలో ఈ కాలంలో చట్టం అమలుపై సమీక్షించగా లక్ష్యాలకు, ఆచరణకు నడుమ భారీ అగాధం నెలకొంది. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రమాణాలు పాటించని పాఠశాలలు మార్చి 31 తర్వాత మూతబడాల్సిందే. సరిపడా టీచర్లు, తరగతి గదులు, ఆట సథలం, త్రాగునీరు, మరుగుదొడ్లు ఇత్యాది మౌలిక సౌకర్యాలు కల్పించలేని బళ్లు కొన సాగరాదు. ఇప్పటికీ ప్రమాణాలు పాటించని వేలాది పాఠశాలలు, వాటిలో చదువుతున్న లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. సుమారు 65 వేల ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చట్టం నిర్దేశించిన ప్రమాణాలకు దూరంగా సగం ఉన్నాయంటే ఈ అధోగతికి ప్రభుత్వానిది బాధ్యత కాదా? సర్కారీ బళ్ల సంగతి ఇలా వుండగా అడ్డూ అదుపూ లేని ప్రైవేటు స్కూళ్లు ఇంకెంత అధ్వానంగా ఉన్నాయో ఊహించడానికే భయమేస్తుంది. బాలలకు కల్పించిన విద్యా హక్కును ప్రభుత్వమే హరిస్తోంది.

మూడేళ్లు అలక్ష్యం వహించిన ప్రభుత్వం గడువు ముగిశాక యిప్పుడు తీరిగ్గా ప్రమాణాల పాటింపునకు సమయం కావాలనడం బాధ్యతారాహిత్యం. ఇటీవల ఢిల్లీలో భేటీ అయిన విద్యారంగ కేంద్ర సలహా బోర్డు (కేబ్) గడువు పెంపునకు నిరాకరించింది. మన రాష్ట్రానికే చెందిన కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి పల్లం రాజు కూడా రాష్ట్ర మంత్రి పార్థసారథికి తెగేసి చెప్పడం కొసమెరుపు. మూడేళ్ల లక్ష్యాల్లో ప్రధానమైనవి ప్రైవేటు పాఠశాలల్లో పేద పిల్లలకు 25% సీట్ల కేటాయింపు, బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక వ్యవస్థ, అనధికారిక ప్రైవేటు పాఠశాలల నిషేధం. చట్టం రూపొందించే సమయంలో సెంట్రల్ లా కమీషన్ ప్రైవేటులో పేదలకు సామాజిక వర్గాల వారీగా 50 శాతం సీట్లు కేటాయించాలని సిఫారసు చేయగా కేంద్రం పాతిక శాతానికి పరిమితం చేసింది. రాష్ట్రంలో ఇది కూడా అమలు కావట్లేదు. యాజమాన్యాలు డొనేషన్, క్యాపిటేషన్ తదితర పేర్లతో భారీగా గుంజుతున్నా, గుర్తింపులేని స్కూళ్లు ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నా అడిగే నాథుడే లేడు. 90 శాతం జిల్లా ఉప విద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 80శాతం మండలాల్లో ఎంఇఓలు లేరు. వాటిని భర్తీచేసి పర్యవేక్షణా వ్యవస్థను పటిష్టం చేయాలన్న ధ్యాస ప్రభుత్వానికి లోపించింది.

విద్యాహక్కు చట్టం ప్రకారం బాల బాలికలందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం వీలైనన్ని ఎక్కువ బళ్లు తెరవాల్సి ఉండగా వేలాదిగా మూతబడుతున్నాయి. నిర్ణీత సంఖ్యలో విద్యార్థులు లేరనే పేర ఈ మూడేళ్లలో ఐదువేల బళ్లు మూతేశారు. ఈ సంవత్సరం మరొక 1200 మూస్తామంటున్నారు. పిల్లలు అసలే చేరని పాఠశాలలు, 10మందిలోపు వున్న పాఠశాలలు మూసేస్తామంటున్నారు. కానీ అందుకు క్షేత్ర స్థాయి కారణాలను అధ్యయనం చేయడం లేదు. భౌగోళిక పరిస్థితులు, ఉపాధ్యాయులు లేకపోవడం, మౌలిక సదుపాయాలేమి వంటి అంశాలు కారణమైతే వాటిని అధిగమించే ప్రయత్నం చేయకుండా పాఠశాలలను మూసివేయడంలో అర్థం లేదు.

బడిఈడు పిల్లలను స్కూళ్లలో చేర్చాలని, డ్రాపవుట్స్‌ను పూర్తిగా అరికట్టాలని చట్టం చెబుతుండగా పది లక్షల మంది ఇంకా బడి బయటనే ఉన్నారు. వీధి బాలలు బాల కార్మికులుగా దుర్భర జీవితం గడుపుతున్నారు. సర్కారీ బళ్లలో మౌలిక సదుపాయాలు ఘోరం. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి కిలోమీటరుకొక ప్రాథమిక పాఠశాల, మూడు కిలోమీటర్లకో ఉన్నత పాఠశాల ఉండాలి. ఏ స్థాయి స్కూల్లో ఎన్ని తరగతి గదులుండాలో చట్టం నిర్దేశించింది. అయినా గదుల కొరత తీవ్రంగా ఉంది. నిరుడు 20వేల అదనపు తరగతి గదులు మంజూరు కాగా రెండు వేలు పూర్తయ్యాయి. విద్యార్థి, టీచర్ నిష్పత్తి అమలు కావాలంటే ఇంకా లక్ష మంది టీచర్లు కావాలి. మరుగుదొడ్లు, త్రాగునీరు, మధ్యాహ్న భోజన వంట షెడ్లు లేని పాఠశాలలు వేలల్లో ఉన్నాయి. మౌలిక వసతులు కల్పించాలని పలుమార్లు న్యాయస్థానాలు మొట్టికాయలేసినా పరిస్థితిలో మార్పు లేదు. విద్య కోసం బడ్జెట్‌లో నిధుల కేటాయింపులే తక్కువ కాగా ఖర్చు చేసే నిధుల్లో ఎక్కువ భాగం పక్కదారి పడుతున్నాయి. డిపెప్, సర్వశిక్షా అభియాన్ (రాజీవ్ విద్యామిషన్) అవినీతి, అక్రమాలకు నెలవులయ్యాయి. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుస్తుల గురించి ఎంత తక్కువ చెబితే అంతమంచిది. ఏనాడూ అందరికీ అందింది లేదు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో కమీషన్ ఇంకా ఏర్పడలేదు. రాజ్యాంగంలో 21వ ఆర్టికల్ బాలలందరికీ విద్యను ప్రధాన హక్కుగా పేర్కొనగా స్వాతంత్ర్యం వచ్చిన 60 ఏళ్ల తర్వాత అరకొర సదుపాయాలతో విద్యాహక్కు చట్టం వచ్చింది. దాని అమల్లోనూ ప్రభుత్వానికి నిలువెత్తు నిర్లక్ష్యం ఆవహించిందంటే పేదలకు, విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. చట్టాలు ఎన్ని వచ్చినా వాటిని అమలు చేసే యంత్రాంగంలో చిత్తశుద్ధి లోపిస్తే ఫలితం ఉండదు. ☯

# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# 13వ రాష్ట్ర మహాసభలు

**2013 ఏప్రిల్ 27-29 తిరుపతి**

## పతాకావిష్కరణలు

ది: 27.04.2013 శనివారం ఉదయం 10 గంటలకు

ఎన్‌టిఆర్ స్టేడియం, ఎస్.వి.యూనివర్శిటీ వద్ద

ఎస్‌టిఎఫ్ఐ పతాకం : **శ్రీ సిహెచ్.సుభాష్ చంద్రబోస్**
UTF రాష్ట్ర గౌరవాధ్యక్షులు

యుటిఎఫ్ పతాకం : **శ్రీ డి.రామిరెడ్డి**, Ex.MLC
UTF సీనియర్ నాయకులు

## ప్రారంభోత్సవ సభ

ఉదయం 11 గంటలకు

స్వాగతం : శ్రీ **వై.శ్రీనివాసులురెడ్డి**, MLC

సభాధ్యక్షులు : శ్రీ **నాగటి నారాయణ**
UTF రాష్ట్ర అధ్యక్షులు

ముఖ్యఅతిథి : గౌ॥శ్రీ **ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

ప్రారంభకులు : గౌ॥శ్రీ **సీతారాం ఏచూరి**
పార్లమెంట్ సభ్యులు

విశిష్ట అతిథులు : గౌ॥శ్రీమతి **గల్లా అరుణకుమారి**
రాష్ట్ర భూగర్భ, గనుల శాఖామాత్యులు

: గౌ॥శ్రీ **కె.పార్థసారధి**
రాష్ట్ర మాధ్యమిక విద్యాశాఖామాత్యులు

: గౌ॥శ్రీ **ఎస్.శైలజానాథ్**
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖామాత్యులు

గౌరవ అతిథులు : శ్రీ **వి.బాలసుబ్రహ్మణ్యం**, MLC
: **శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు**, MLC
: **ప్రొ॥ కె.నాగేశ్వర్**, MLC
: శ్రీ **ఎం.వి.ఎస్.శర్మ**, MLC
: డా॥ **ఎం.గేయానంద్**, MLC
: శ్రీ **బి.నాగేశ్వరరావు**, MLC
: శ్రీ **వి.గోపాల్‌రెడ్డి**, JAC చైర్మన్
: శ్రీ**ఎం.జనార్ధన్‌రెడ్డి**, JAC కో-చైర్మన్

## రాష్ట్ర విద్యా సదస్సు

మధ్యాహ్నం 2:30 గంటలకు

సభాధ్యక్షులు : శ్రీ **వి.బాలసుబ్రహ్మణ్యం**, MLC

పాఠశాల విద్య పరిస్థితి: శ్రీ **ఐ.వెంకటేశ్వర రావు**
UTF రాష్ట్ర ప్రధానకార్యదర్శి

ఉపన్యాసకులు : శ్రీ **ఎన్.తులసిరెడ్డి**
కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

: శ్రీ **జి.ముద్దు కృష్ణమనాయుడు**
టిడిపి నాయకులు

: శ్రీ **కె.నారాయణ**
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

: శ్రీ **బి.వి.రాఘవులు**
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

సా॥4:30 గం॥ **మహాప్రదర్శన**

ది:28.04.2013 ఆదివారం ఉ॥ 9 గం॥

## ప్రతినిధుల సభ

ప్రారంభకులు : శ్రీ **ఎం.వి.ఎస్.శర్మ**, MLC

నివేదికలు - చర్చలు - తీర్మానాలు

మధ్యాహ్నం 2 :30 గం॥

## మహిళా టీచర్ల రాష్ట్ర సదస్సు

అధ్యక్షులు : శ్రీమతి **ఎం.సంయుక్త**
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

ముఖ్య అతిథి : ప్రొ॥ **ఎస్.రత్నకుమారి**, వైస్‌ఛాన్సలర్
శ్రీమతి పద్మావతి మహిళా యూనివర్శిటీ

ఉపన్యాసకులు : శ్రీమతి **కె.ధనలక్ష్మి**, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి
: శ్రీమతి **రమాదేవి**, ఎస్‌టిఎఫ్ఐ, కర్ణాటక
: శ్రీమతి **ఇ.సెల్వకుమారి**, ఎస్‌టిఎఫ్ఐ, తమిళనాడు

ది : 29.04.2013 సోమవారం ఉదయం 9 గంటలకు

## ప్రతినిధుల సభ

**సందేశాలు - తీర్మానాలు - చర్చలు**

మ॥ 3 గంటలకు **రాష్ట్ర కమిటీల ఎన్నికలు**

ఎన్నికల అధికారి : శ్రీ **ఎం.ఎ.కె. దత్తు**
UTF సీనియర్ నాయకులు

- మొదటి రోజు ప్రారంభ సభ, విద్యాసదస్సు,ర్యాలీ; రెండోరోజు మహిళా సదస్సుకు అందరూ ఆహ్వానితులే.
- ప్రతినిధుల సభకు రాష్ట్ర మహాసభకు ఎన్నికైన ప్రతినిధులు, ఆహ్వానితులు పాల్గొనాలి.

# మన ప్రాథమిక పాఠశాలల్ని ఏం చెయ్యాలి? ఏం చెయ్యాలనుకొంటున్నారు?



వి.బాలసుబ్రహ్మణ్యం
ఎమ్మెల్సీ

కొన్ని జబ్బులు ఎవరో అంటిస్తే వచ్చేవి. కొన్ని కోరుకొని తెచ్చుకొనేవి. కొన్నిటిని నిర్లక్ష్యంతో ముదర పెట్టుకొని తర్వాత బాధ పడతాం. కొన్ని అసలు జబ్బులుగా కూడా కనబడవు. కష్టాలు మాత్రం తెస్తాయి.

మన ప్రాథమిక పాఠశాల వ్యవస్థను పట్టుకొన్న జబ్బుకు ఈ అన్ని లక్షణాలూ వుండటం విశేషం. ప్రపంచబ్యాంకు పసిపిల్లల చదువులో కూడా వేలు పెట్టడం గాదు, 'ఐరన్‌లెగ్' పెట్టి ఈ రోగాన్ని అంటించింది. దీన్ని మన రాష్ట్రం చేతులెత్తి ఆహ్వానించింది. పన్నెండేళ్ల నుంచి సర్వ శిక్షాభియాన్ చేస్తున్న విన్యాసాలు మరింత ఊబిలోకి దిగబడుతున్నట్టు కళ్లముందు కనబడుతున్నా నిర్లక్ష్యం చేశాం. పేటకొక బడి పెట్టి 'అందరికీ విద్య అందించేశాం' అంటే అందులోని మతలబు మనకు తెలియలేదు. ఇప్పుడు చేతులు కాలాక ఆకులు పట్టుకొంటే ఎలా వుంటుందని యింకా తర్జన భర్జన పడుతున్నాం.

**ముదిరిన సంక్షోభం :**

మనకు పేదలకు ఐటిడిఏ (ఆశ్రమేతర) పాఠశాలలతో కలిపి 65, 221 ప్రైమరీ స్కూళ్ళున్నాయి. వీటిలో ఒక్క పిల్లకాయ కూడా లేని బడులు 864 అని అధికార్లంటున్నారు). పదిలోపు పిల్లలున్నవి 2296. వీటిలో సగానికి సగం 5లోపు పిల్లలున్నవి. ఇక 11-20 మధ్య పిల్లలున్నవి 7715 అంటే ఎప్పుడైనా 10 లోపుకు దిగజారబోయేవి. ఎక్కువగా స్కూళ్ళు 21-60 పిల్లలవి. ఇవి 32,206. వీటిలో మూడింట రెండొంతల స్కూళ్ళలో 40లోపు పిల్లలుంటారని అంచనా. వీటిలో పేరుకు ఇద్దరు టీచర్లున్నా కనీసం 70-80 రోజులు సింగిల్ టీచరు స్కూళ్ళే! ఇక 61-90 మధ్య 9939; 91-120 మధ్య 5274; 121-150 మధ్య 3171 వున్నాయి. 'నీపా' ప్రమాణాల మేరకు 150మంది పిల్లలుంటే 5 రూములు, ఐదుగురు టీచర్లు, ఒక ప్రధానోపాధ్యాయుడు వున్నవి కేవలం 3783! నలుగురు టీచర్లకు అర్హత గల్గి, 91పైన పిల్లలున్నవి లెక్కిస్తే 12228 వున్నాయి.

భారత దేశంలో ఇంత దిగాలుగా వున్న స్కూళ్ళు ఏ రాష్ట్రంలోనూ లేవు.

పోతే ఈ పన్నెండేళ్ళలో 76శాతం నుంచి మన స్కూళ్ళలో చదువుతున్న పిల్లలు 54 శాతానికి పడిపోయారు. విచిత్రంగా హైస్కూళ్ళ లోని పిల్లల శాతం కంటే ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల శాతం ప్రభుత్వ రంగంలో తక్కువగా వుంది.

మాటిమాటికీ వస్తున్న సర్వేల ఫలితాలు సరేసరి. వీటి సారాంశం 54% పిల్లలు వుండాల్సిన ప్రమాణాలతో లేరని, మూడవ తరగతి స్థాయికి కూడ 5వ తరగతి పిల్లలు సరిపోరని.

వీటికి తోడు కొత్త సమస్యలు కూడా వున్నాయి. పిల్లల జననాలు బాగా తగ్గిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. మన సాఫల్య రేటు (కుటుంబానికి పిల్లల రేటు) 1:1గా నమోదైంది. దీన్ని మన పాఠశాల పిల్లలతోనే సరిచూసుకోవచ్చు. 2000-2001లో 1వ తరగతిలో చేరిన పిల్లలు (అన్ని యాజమాన్యాల్లో కలిపి) 22,89, 220. అయితే వీరి సంఖ్య 2011-12 నాటికి 15,23,639కి పడి పోయింది. అంటే ఏడున్నర లక్షలమంది పిల్లలు తగ్గారన్నమాట.

మరో ధోరణి పట్టణీకరణ. చాలా వేగంగా పట్టణ జనాభా పెరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుంది. ఇప్పటికే పట్టణ జనాభా 33% దాటింది.

ఇవన్నీ ఒక ఎత్తయితే విచ్చలవిడిగా ప్రైవేటు స్కూళ్ళు విస్తరించడం, వీటికి ఏ అదుపూ లేకపోవడం, ప్రజల్లో ఒక సంస్కృతిగా ప్రైవేటు పిల్లల్ని పంపడం ఒక హోదాగా మారడం మన రాష్ట్రంలో ఒక మహమ్మారిగా తయారైంది.

కర్ణుడి చావుకు కారణాలు ఎన్నో.... ఇలా చూస్తే మన ప్రైమరీ స్కూళ్ళ కష్టాలక్కూడా కారణాలు అన్ని.

**ఎక్కడుంది లోపం?**

అసలు లోపం మన ప్రభుత్వ దృక్పథంలో వుంది. అందరికీ కనీసం నాణ్యమైన, సమానమైన ప్రాథమిక విద్యను ఆధునిక అవసరాలకు తగ్గట్లు, ప్రజలకు, ముఖ్యంగా పేదల ఆకాంక్షలకు తగ్గట్లు అందించడం మన సర్కారు వారి అజెండాలో లేదు. "మేము బడిని అందుబాట్లో వుంచుతాం. చదువు రుచి చూపిస్తాం. ఆ బడి ఎలాంటిది, అందులో ఏ చదువొస్తుంది అనేది మాకు అనవసరం" అనే ధోరణి ఇది. ప్రజలకు చదువు పట్ల స్పృహ పెరిగేకొలదీ ప్రైవేటు స్కూళ్ళకు వెళతారు. వెళ్ళాలి. ఇది మార్కెట్ సూత్రం అనేది మన వ్యూహం, తాత్వికతా కూడా! ఈ దృక్పథం లేకుంటే మన స్కూళ్ళు ఇంత దివాలా తీసేవి కావు. చాలా రాష్ట్రాల్లో ఇలా ఏమీ జరగలేదు. ప్రపంచంలో ఎక్కడా పాఠశాల విద్యను మార్కెటుకు అప్పజెప్పిన దాఖలా లేదు. అప్పజెప్పి బాగుపడ్డ దేశమూ లేదు. ఇది అమెరికా నుంచి శ్రీలంక దాకా చూడొచ్చు.

మనం ఈ 10-12 ఏళ్ళలో వ్యవహరించిన తీరు. రెండో లోపం. దాదాపు 20వేలకోట్లు ఎస్ఎస్ఏ పేర ప్రాథమిక పాఠశాలల్లో మనం ఖర్చు చేశాం. ఒక ప్రణాళికాబద్ధంగా, దూరదృష్టితో వ్యవహరించిన రాష్ట్రాలు ఈ నిధులతో అద్భుతాలే చేశాయి. దీనికి తమిళనాడు చక్కటి ఉదాహరణ. బలమైన వ్యవస్థ, మంచి స్కూళ్ళు, అన్ని వసతులు, ఆధునిక బోధనా పద్ధతులు ఒకవైపూ, పిల్లలకి మంచి ఆశ్రయం, సైకిళ్ళతో సహా అందించడం లాంటివి మరోవైపు తమిళనాడు చేసింది. కేరళకు ఈ వారసత్వం ఎప్పటినుంచో వుండటంతో వసతులతో పాటు ప్రామాణికమైన అత్యాధునిక విద్యనందించడంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించింది. ఇవేగాదు హిమాచల్ కూడా ఓ ఆదర్శమే. ఇటీవల బీహార్ వూహించని మార్పులు తెచ్చింది.

అవసరంతో నిమిత్తం లేకుండా విచ్చలవిడిగా స్కూళ్ళు పెట్టడం, వాటిని ఆలనా పాలనా లేకుండా చెయ్యడం, మన పాఠశాలల్ని ఒంటరి తనం వెంటాడేలా చెయ్యడం, పిల్లల అవసరాలు గాలికొదిలేసి గాలి పటాలు ఎగరెయ్యడం, బడిలో టీచర్లని వుండనివ్వకుండా ఊపిరాడని శిక్షణలతో, గణాంకాల తయారీతో విన్యాసాలు చెయ్యడం... ఇలా ఎన్నైనా చెప్పుకోవచ్చు.

ఈ పన్నెండేళ్ళలో ఇంత సొమ్మునీ ఎలా ఖర్చు చేశామన్నది ఎవరైనా ఓ మండలాన్ని యూనిట్‌గా తీసుకొని సామాజిక తనిఖీ చేస్తే గుండె

గుభేలుమంటుంది. అవధుల్లేని అవినీతి, అంతులేని రాజకీయ ప్రమేయం, అధికార్ల ఇష్టారాజ్యం, కాంట్రాక్టర్ల నిలువు దోపిడీ, స్వచ్ఛంద సంస్థల పైరవీలు, పుస్తకాల పత్రికల, పరికరాల సరఫరాదార్ల దగాలు... ఇలా ఎంత చెప్పుకోకుంటే అంత మంచిది.

దీనికి తోడు ఎంఇఓలు లేకపోవడం లాంటివి వున్నాయనుకోండి. అన్నీ కలిపి ఇప్పుడీ స్థితికి తెచ్చాయి. ఇక తీరిగ్గా ఏం చేద్దామని సర్కారువారు చర్చలు ప్రారంభించారు. కసరత్తు తమ ఫక్కీలో మొదలు పెట్టారు.

### ఏం చెయ్యాలి? ఏం చెయ్యబోతున్నారు?

దీనిపట్ల అటు ప్రభుత్వానికీ, ఇటు మనకూ కూడా గందరగోళమే కన్పిస్తోంది. ప్రభుత్వం దీన్ని చక్కదిద్దడానికి ఒక స్థాయిగల కమీషన్ వేసి, ఓ నివేదిక తెచ్చి, ప్రణాళికతో ముందుకొస్తే బావుండేది. ఇలా చెయ్యమని చెప్పిచెప్పీ అలిసి పోయాము. అలాంటిపని మనమూ చెయ్యలేకున్నాము.

ఇప్పుడు కావాల్సింది పాఠశాలల్ని మూసెయ్యడం, సర్దుబాట్లు చెయ్యడంతో సరిపెట్టడం కాదు, వాటికవే మూతబడ్డవి 864 వుండనే వున్నాయి. మరో అయిదేళ్ళు కళ్ళు మూసుకొంటే సగానికి సగం వాటికవే మూతబడతాయి. ప్రాథమిక విద్యకూ, నగదు బదిలీ పెడితే, 25% పిల్లల్ని ప్రైవేటు స్కూళ్ళలో చేర్పిస్తే ఈ పని మరింత సులభమవుతుంది.

మంచి స్కూళ్ళు మనక్కావాలి. ఆరుగురు టీచర్లు (హెడ్మాష్టరుతో) అవసరం. వీరిలో ఒకరు ఇంగ్లీషు టీచరు, ఒకరు మాతృభాషా పండితుడు వుండాలి. ప్రీప్రైమరీని తప్పనిసరిగా వీటిలో చేర్చాలి. ఇతర వసతులన్నిటితో విశాలంగా వుండాలి. ఇలాంటివి కేరళలో 98% పాఠశాలలుంటే, తమిళనాడులో 78% వుంటే, ఆంధ్రప్రదేశ్ 15% సైతం లేవు. ఒక్కో పాఠశాలకు 50లక్షలు కేటాయించాలి. 20 వేల పాఠశాలలు లక్ష్యంగా 10వేలతో మొదలు పెట్టి మూడేళ్ళు ఈ పని చేయాలి. దీనికి 10వేల కోట్లు ఖర్చవుతుంది. ఏడాదికి 3300 కోట్లు అంతే!

ప్రభుత్వం ధైర్యంగా ఈ పని చేస్తామని చెప్పాలి. దీనికి తగ్గ కేటాయింపులు జరగాలి. మన రాష్ట్రం పాఠశాల విద్యా బడ్జెట్‌లో ఒకటవ స్థానంలో వుంది. పిల్లల నమోదులోనే 12వ స్థానంలో (కేంద్ర ఆర్థిక సర్వే) వుందని అంగీకరించాలి.

పిల్లల్లేని స్కూళ్ళని, 10లోపు పిల్లలున్న స్కూళ్ళని మూసివేస్తామనేది ప్రభుత్వ ప్రయత్నం. ప్రారంభించాల్సింది మూతతో గాదు, మంచి స్కూళ్ళ నిర్మాణంతో మొదలెట్టాల్సింది కిందనుంచి గాదు, పైనుంచి. మంచి చదువుకు భరోసా యిచ్చే స్కూళ్ళు మనం చూపిస్తే, తల్లిదండ్రులు పిల్లల్ని పంపిస్తారు. 100మంది పిల్లలుండే స్కూళ్ళతో దీన్ని ప్రారంభించాలని మనం ఏళ్ళ తరబడి అడుగుతున్నాం. వీటిలో అయిదుగురు టీచర్లను నియమించడంతో మొదలెడితే మంచి ఫలితాలొస్తాయి. దీనికి తోడు బాల్యారంభ కేంద్రాలు అనుబంధంగా వుండి తీరాలి.

బలమైన పర్యవేక్షణా, నిర్వహణా వ్యవస్థలుండాలి. ఎంఇఓల సంగతి సరేసరి. మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని పటిష్టం చెయ్యాలి. దీంతోపాటు ప్రజావ్యవస్థల్ని కూడా నిర్మించడం అవసరం. కేరళలో పంచాయితీలు, తమిళనాడు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కమిటీలు అద్భుతంగా ఈ పాత్ర పోషిస్తున్నాయి. మన పాఠశాల నిర్వహణా కమిటీలు పసలేనివి.

స్కూళ్ళని స్థానిక పెత్తందార్లకప్పగిస్తే కుదరదు. పేద పిల్లల చదువు కోసం కృషి చేస్తున్న వారిని ముందుకు తేవాలి. సలహా మండళ్ళు కూడా పెట్టవచ్చు. సామాజిక సంస్థల్ని ప్రోత్సహించవచ్చు. ప్రపంచంలో ఎక్కడా ప్రజల ప్రమేయం, భాగస్వామ్యం, నిర్వహణలు లేకుండా మంచి పాఠశాల వ్యవస్థల్ని నిర్మించుకొన్న దాఖలాలు లేవు.

ఇవన్నీ జరగాలంటే అధికార వ్యవస్థలోనే తీవ్ర మార్పులు రావాలి. ఉపాధి హామీ పథకం, ఆరోగ్యశ్రీలు ప్రభుత్వాలకు ఓట్లు తెస్తాయను కొన్నప్పుడు వాటికోసం ఎలాంటి అధికార వ్యవస్థ ఏర్పరిచారు.! ఎక్కడెక్కడి మంచి అధికార్లనీ ఏరికోరి తెచ్చుకోలేదా? నిమిషాల మీద విధాన నిర్ణయాలు చెయ్యలేదా? కిందినుంచి పైదాకా ఎంత కసరత్తు చెయ్యలేదా? ఎన్ని లోపాలున్నా కొన్ని ఫలితాలు వచ్చాయి గదా! ఈ పని పాఠశాల విద్యారంగం కోసం ఎందుకు చెయ్యరు?

పాఠశాల విద్య పతనమవుతోందని బాధపడుతున్న వాళ్ళెందరో వున్నారు. స్వతంత్రంగా, స్వయంగా ఎన్నో ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్న వాళ్ళున్నారు. దాతలున్నారు. వీరందరినీ ఈ అధ్యయనంలోకి ఆహ్వానించాలి. వీరి మాట వినాలి. అధికార్ల పాండిత్యంతోగాదు, రాజకీయ నాయకుల పెత్తనంతో కాదు, విద్యా వ్యవస్థ బాగుపడేది, ఒక ప్రజాస్వామిక చర్య ద్వారా, ప్రజా వ్యవస్థల ద్వారా, విద్యారంగ ప్రేమికులు ఉద్యమకారుల ద్వారా పాఠశాలల్ని ఎక్కడికక్కడ పునరుజ్జీవింపజేయాలి. ఆ ఓపికా, ప్రజాస్వామిక లక్షణమూ, దృక్పథమూ ప్రభుత్వాలకుండాలి. సాక్షరతా ఉద్యమంలో ఈ ప్రయత్నం ఎంత సత్ఫలితాలిచ్చిందో మనం చూశాం.

ఉపాధ్యాయుల్ని విమర్శించి లాభం లేదు. మీ వల్లనే అంతా చెడిపోయిందని నిందల్ని నెత్తికెత్తినా, మీరనుకొంటే స్వర్గం దిగివస్తుందని కిరీటం పెట్టచూచినా రెండూ అర్థం లేనివి. ఉపాధ్యాయ సంఘాలు అంతా సంస్కరించగలవనుకోవడం భ్రమ. ప్రభుత్వం ముందుండి, ప్రజల్ని తోడు పెట్టుకొని టీచర్లను కదిలిస్తేనే ఫలితాలొస్తాయి. ఒక వంతు అద్భుతమైన వారున్నారు. మరో మూడవ వంతు తమ పని తాము చెమటోడ్చి చేసే వారున్నారు. మొదటి వారిని ప్రోత్సహించి ముందుకు తెండి. రెండో వారిని కలుపుకురండి. మూడవ వర్గం దానికంతకదే దారిలోకి వస్తుంది. మంచి టీచర్లిప్పుడు ఒంటరివారు. ఒక నిరాశావహ వాతావరణంలో వారున్నారు. సగటు టీచర్ని తట్టిలేపి, భుజం తట్టి నడిపించగల వ్యూహం వుండాలి. వారికా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలివ్వాలి.

ప్రభుత్వ రంగం కోసం తపించే వాళ్ళం మనం. దీనికి మన మెప్పుడూ ముందుంటాం. ఈ భరోసా (లేదా సవాలు) మనమిద్దాం! పాఠశాల విద్య చుట్టూ ఒక సామాజిక ఉద్యమం నిర్మించాల్సిన తరుణమిది. దీనికి మనమెప్పుడూ సిద్ధమని ప్రకటిద్దాం!

### పాఠశాలలో కాపలదారులను నియమించాలి

గుంటూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో కాపలదారులు లేకపోవడంతో విలువైన వస్తువులు దొంగల పాలవుతున్నాయని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 16న యుటియఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సురేష్‌కుమార్‌ను క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులతో జీతాలను చెల్లించి కావలాదారులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. హనుమంతరావు, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల కార్యదర్శి మధుసూదనరావు పాల్గొన్నారు.

# సమ సమాజ స్వాప్నికుడు అంబేద్కర్






**కె.సురేష్‌కుమార్**
ప్రధానకార్యదర్శి
యుటిఎఫ్, కర్నూల్‌జిల్లా


"ఒక గొప్ప మార్పు రావాలంటే విప్లవం తప్పనిసరి. విప్లవమూ, సమాజంలోని మార్పు ఒకటి కావు. విప్లవం అధికార పార్టీలను మారుస్తుంది. మారిన పార్టీల వల్ల వివిధ రంగాలలో సమాజ ధోరణి మారేటట్లుగా ఉంటే అది సాంఘిక విప్లవంగా భావించవచ్చు"

**- ఆగస్ట్ 8, 1930 నాగపూర్ సభలో అంబేద్కర్**

డా॥ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి సంకేతం. గొప్ప స్ఫూర్తి ప్రదాత. నిమ్న కులంలో జన్మించిన ఆయన కులవివక్షను స్వయంగా అనుభవించారు. ఎంత విద్య అభ్యసించినా, ఎన్ని ఉన్నత పదవులు నిర్వహించినా కుల వివక్షకు ఆయన గురికాక తప్పలేదు. అంబేద్కర్ కేవలం దళితుల కోసం పోరాడిన వ్యక్తి మాత్రమే కాదు. గొప్ప రాజనీతిజ్ఞుడు, న్యాయ శాస్త్ర కోవిదుడు. స్వతంత్ర భారత రాజ్యాంగ రచనలో ఆయన కీలక పాత్ర పోషించి రాజ్యాంగ నిర్మాతగా పేరు గడించాడు. ఆయన గొప్ప ఆర్థిక వేత్త కూడా. భూ సమస్యతో సహా అనేక అంశాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించాడు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు, కార్మిక సమస్యలు, మార్క్సిజం తదితర అనేక అంశాలపై ఆయనకు నిర్దిష్టమైన అభిప్రాయాలు వున్నాయి.

కులవ్యవస్థ సహజమైనది, స్వాభావికమైనది ఎంతమాత్రం కాదని, ఇది పాలకవర్గాలు పాలితులపై బలవంతంగా రుద్దిన విషపూరిత వ్యవస్థ అని, దీనికి మూలం హిందూమత పునాదులేనని సూత్రీకరించాడు. గుప్తుల కాలంలోనే అటుఇటుగా అస్పృశ్యత మానవ జీవితంలోకి ప్రవేశించిందని నిర్ధారించాడు. నాసిక్ జిల్లా యివోలాలో 1935 అక్టోబర్ 13న ఒక సదస్సులో చేసిన అధ్యక్షోపన్యాసంలో "హిందూ మతంలో పుట్టనైతే పుట్టాను కానీ హిందువుగా మాత్రం మరణించను" అనే ఏకవాక్య ప్రకటనతో హిందూ మతాన్ని విడిచి పెట్టాననే నిర్ణయాన్ని ప్రకటించాడు.

అంబేద్కర్ వాస్తవిక చరిత్రకారుడు కూడా. చరిత్ర ఆధారంగా శాస్త్రీయంగా సామాజిక, ఆర్థిక కోణాల నుంచి కొన్ని నిర్ధారణలు చేశాడు. సామాజిక పరివర్తన, సామాజిక విప్లవాలకు విద్య, ఆర్థికాంశాలే ముఖ్యమని సూత్రీకరించాడు. "స్వతంత్ర భారత దేశంలో అందరికీ సమాన హక్కులు లేనప్పుడు, సాంఘిక వ్యవస్థలో మార్పు రానప్పుడు ఈ దేశానికి ప్రజాస్వామ్యం పనికిరాదు. కమ్యూనిజం లాంటిదేదో రావాలి" అనేవాడు. 1956లో ఖాట్మండులో జరిగిన నాల్గవ ప్రపంచ బౌద్ధుల సమావేశంలో "బుద్ధుడు - కార్లమార్క్స్" అనే అంశంపై ప్రసంగిస్తూ "బౌద్ధం స్వంత ఆస్తిని నిషేధిస్తున్నది, కమ్యూనిజమూ స్వంత ఆస్తి వద్దంటున్నది. అయితే రెండూ అవి అనుసరిస్తున్న విధానాలలో భేదిస్తున్నాయి. బుద్ధునిది గణతంత్ర విధానము, ప్రజాస్వామ్యము. కమ్యూనిజం కార్మిక వర్గ నియంతృత్వంపై ఆధారపడింది. గనుక, బుద్ధుని మార్గమే మానవులకు శాంతియుతంగా జీవించడానికి దోహదం చేస్తుంది" అని అభిప్రాయపడ్డాడు. అయితే, కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆయనకు కరతలామలకాలు. వాటిపై ఆయనకు అపార గౌరవం ఉంది. పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంతాలను అన్వయిస్తూ ప్రయోజనాత్మకంగా సాగిపోవాలంటాడు. భారత దేశం బౌద్ధమత సిద్ధాంతాలను అనుసరించకపోతే ఐరోపా దేశాలలో జరిగిన ఘర్షణ ఆసియాలో అనివార్యమవుతుందని జోస్యం చెప్పాడు. ఏమైనా భారత దేశం ఎప్పటికో ఒకప్పటికి కమ్యూనిస్టు దేశం అవుతుందన్నది ఆయన నమ్మకం. ఆయనకు మార్క్సు అన్నా, మార్క్స రచనలన్నా ఎనలేని గౌరవం. (ఆయన మరణించేముందు రాత్రి తన ప్రక్కన వున్న అతికొద్ది పుస్తకాలలో "దాస్‌కేపిటల్" ఒకటి)

తాను రచించిన రాజ్యాంగంలో లక్ష్యాల తీర్మానం స్పష్టంగా లేదని, అది దేశంలో సామాజిక, ఆర్థిక న్యాయం చేకూర్చేదిగా లేదని, ఈ దేశంలోని పరిశ్రమలు, భూమిని జాతీయం చేయడం గురించి స్పష్టత లేదని విమర్శించాడు. బడుగు వర్గాల్లో విద్యావ్యాప్తి గురించి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డాడు. అవి :

1. నిర్బంధ ప్రాథమిక విద్యా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.
2. హంటర్ కమీషన్ సిఫార్సులను మహమ్మదీయుల విద్యకేగాక, అణచివేతకు గురవుతున్న వర్గాలకు కూడా వర్తింపచేయాలి.
3. ప్రభుత్వ సర్వీసుల్లో ప్రవేశానికి స్పష్టమైన హామీతోకూడిన విద్యనందించాలి.

విద్య వంటి కీలక అంశాలు అప్పగించబడిన సంస్థలు బడుగు వర్గాలను నిర్లక్ష్యం చేయకుండా తన ప్రత్యక్ష నియంత్రణలో కొన్ని పర్యవేక్షక ఏజెన్సీలను ప్రభుత్వం నియమించాలన్నాడు. గాంధీ సిద్ధాంతం ప్రాతిపదికగా రూపొందించబడిన వార్ధా విద్యా పథకాన్ని విమర్శించాడు. ప్రస్తుత విద్యావ్యవస్థ మంచి ప్రొఫెసర్లను తయారు చెయ్యలేదని, విశ్వ విద్యాలయ విద్యకు సంబంధించి సాడ్లర్ కమీషన్ సిఫార్సులు మేలైనవని అభిప్రాయపడ్డాడు. విశ్వ విద్యాలయ విద్య ఆధునిక ప్రపంచ అవసరాలను తీర్చేదిగా ఉండాలని, వాటిని గుమాస్తాలకు శిక్షణ యిచ్చే కేంద్రాలుగా కాక విజ్ఞానానికి నెలవులుగా రూపొందించాలన్నాడు. అంబేద్కర్ దృష్టిలో చదవడం, తెలుసుకోవడం కన్నా పవిత్రమైనదేమీ లేదు.

"పోయిన హక్కులు పొందడానికి ప్రార్ధనలు, బ్రతిమాలడాలు పనికిరావు. పోరాడాలి- పోరాడి తెచ్చుకోవలసిందే"

**- బాబా సాహెబ్ డా॥బి.ఆర్.అంబేద్కర్.**



# ఛానల్ ప్రారంభం

జర్నలిజంలో నాణ్యత కలిగిన పాత్రికేయులు, వ్యాఖ్యాతల సంఖ్య చాలా తక్కువగా ఉందని ప్రముఖ సంపాదకులు ఎన్.రామ్ వ్యాఖ్యానించారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన భారతదేశ మీడియా అభివృద్ధి చెందాలంటే పాఠకులు, వీక్షకులకు విశ్వసనీయమైన సమాచారం, విశ్లేషణ, విమర్శనాత్మక, ప్రజానుకూల చర్చలు, వివరాలు అందించాల ని సూచించారు. వార్తలకు, విశేషణకు స్పష్టమైన విభజన పాటించడం తో పాటు పాఠకులకు నమ్మకమైన సమాచారం ఇవ్వాలన్నారు. దీనితో పాటు పారదర్శకంగా పరిశోధనలు, విమర్శలు, ప్రజావేదికల నిర్వహణ, చర్చా కార్యక్రమాలు అందించాలని సూచించారు. మార్చి 16న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో వేలాదిమంది వీక్షకుల సమక్షంలో 10టీవీ వార్తా ఛానల్ ప్రారంభించిన రామ్ ఆ వేదికపై ప్రసంగించారు. ఎక్కువ వార్తా ఛానల్‌లో సమాచారం వివరాలకంటే అరుపులు, కేకలతోనే నెట్టుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ఇది ఒక జబ్బుగా తయారవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజం విలువలు పెంచేందుకు కొన్ని సూత్రాలను ఆయన ప్రతిపాదించారు. 'సామాజిక మంచితనం ఆస్తిత్వాన్ని కాపాడాలి, నేటి రాజకీయార్థిక పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవాలి, మానవత్వాన్ని ప్రదర్శించాలి. సెన్సేషనల్‌లకు బదులు సామాజిక పరిజ్ఞానం, నూతన విద్య, ఆరోగ్యం తదితర విషయాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి, సేకరణ, ప్రచురణలో వివక్ష పాటించకుండా వ్యాఖ్యలు, విశ్లేషణలు చొప్పించకుండా వాస్తవాలనే వార్తలుగా యిచ్చిన ప్పుడే ఇవన్నీ సాధ్యం' అని వివరించారు. 10టీవీ ప్రజలకు అర్థవంతమై న సమాచారాన్ని ఆలోచనల్ని అవకాశాలను అందించాలని ఎన్.రామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. 10టీవీలో వినూత్న ఆలోచనలు కలిగిన బృందం ఉందనీ, ప్రజల సహకారంతో వచ్చిన 10టీవీని దేశమంతా గమనిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన 10 టీవీ చైర్మన్, ఎమ్మెల్సీ ప్రొ॥ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ 'అంతరాలు, అసమానతలు ఉన్న సమాజంలో ..........పెట్టుబడి-శ్రమ, పెత్తనం – అణిచివేత ఉన్నచోట 10టీవీ ప్రేక్షకపాత్ర వహించబోదు. అశేష జనవాహిని కోసం జనహితానికి నిలువుటద్దంలా నిలబెడతాం.

ప్రజల భాగస్వామ్యంతో ప్రజల కోసం ప్రజలే పెట్టుకున్న వార్త ఛానల్ ఇది. రేపు 10టీవీ తప్పు చేసినా, తప్పటడుగులు వేసినా నిలదీయడానికి ప్రజలకు హక్కు వుంటుంది అని స్పష్టం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బి.వీ.రాఘవులు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి పురోగతిని నిర్దేశించేలా, ప్రజలకు రాజకీయ అజెండాను అందించేలా 10టీవీ పని చేయాలని కోరారు. రాష్ట్రంలో మీడియా సంస్థలు ఏదో ఒక పార్టీకి అనుబంధంగా కొనసాగుతున్నాయనీ, నాలుగు ఛానళ్ళు చూస్తేనే వార్తను నమ్మాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెదేపా ఎంపీ దేవేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అవాకులు, చవాకులు మీడియాలో వార్తలుగా వస్తున్నాయని లోక్‌సత్తా నేత ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ అన్నారు. నేటి మీడియా ప్రజల భావాలను నిర్దేశించేందుకు ప్రయత్నిస్తోందని, అందుకే రాజకీయ నాయకులు, పెట్టుబడిదారులు వార్తా ఛానళ్లు పెడ్తున్నారని తెరాస నేత టి.హరీష్‌రావు విమర్శించారు. సైద్ధాంతిక పునాదితో వస్తున్న 10టీవీ ప్రజల భావాలకు నిలవుటద్దంలా పని చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమాన్ని 10టీవీ ప్రజల ఉద్యమంగా గుర్తించి అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ శాసనసభ పక్షనేత గుండా మల్లేశ్, వైకాపా ఎమ్మెల్యే శోభానాగిరెడ్డి, ప్రముఖ రచయిత దేవీప్రియ, పరుచూరి గోపాలకృష్ణ, సుద్దాల అశోక్ తేజ, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, విద్యావేత్తలు సి.రామయ్య, రాజేశ్వర్ రెడ్డి, సినీ నటుడు మాదాల రవి, 10టీవీ సీఈవో అరుణ్‌సాగర్, స్ఫూర్తి కమ్యూనికేషన్స్ ఎండీ వేణుగోపాల్ ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు. తమ ఛానల్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు మొదలు కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యవసాయ కార్మికులు, రైతులు అన్ని వర్గాల నుంచి 1.80లక్షల మంది పెట్టుబడి పెట్టారని వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ 10టీవీ యాజ మాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపించారు. ☯




# ఐక్య ఉపాధ్యాయ క్యాంపెయిన్‌లో పాలకొల్లు ఆదర్శం

ఐక్య ఉపాధ్యాయ చందాలు చేర్పించడంలో యుటియఫ్ పాలకొల్లు పట్టణశాఖ ఆదర్శంగా నిలిచింది. పట్టణంలో గల 220మంది ఉపాధ్యాయులను 100% చందాదారులుగా చేర్పించడం విశేషం. ఐక్య ఉపాధ్యాయ స్పెషల్‌డ్రైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా ఏప్రిల్ మొదటి వారంలో పట్టణంలో క్యాంపెయిన్ నిర్వహించి 2008, 2012 డిఎస్‌సిల ద్వారా నియామకమైన ఉపాధ్యాయులు 105 మందిలో 83మందిని దశాబ్ది, 22మందిని అర్థ దశాబ్ది చందా దారులుగా చేర్పించారు. లోగడ 2008లోనే 100 మందిని దశాబ్ది చందాదారులుగా చేర్పించారు. దీనితో పట్టణంలో పనిచేస్తున్న 220 మంది ఐక్య ఉపాధ్యాయ చందాదారులుగా చేరినట్లైంది. ఈ క్యాంపెయిన్‌లో జిల్లా కార్యదర్శి ఏ.కె.వి.రామ భద్రం, పట్టణ ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసన్, అధ్యక్షులు జె. దుర్గా రావు, సహాధ్యక్షులు ఎం.జయబాబు, కార్యదర్శి అయిన జి.లక్ష్మి నారాయణ, కె.వెంకటేశ్వరరావు, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. చందాల చేర్పింపులో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిన పాలకొల్లు పట్టణ శాఖను ఐక్య ఉపాధ్యాయ అభినందిస్తున్నది.

# పిండికొద్దీ రొట్టె నాణ్యమైన నేటి విద్య



ఎం.కోటేశ్వరరావు
ప్రముఖ పాత్రికేయులు

ఏ చెట్టూ లేని చోట ఆముదం చేట్టే మహా వృక్షం. పొట్ట కోసినా అక్షరం ముక్కరాని చోట వానా కాలం చదువులు చదుకున్నవారే గొప్ప. ఇంటికీ వంటకు తప్ప మరొకందుకు పనికిరాని ఆడదానికి చాకలి పద్దులు రాసుకొనే మాత్రపు చదువుకు మించి ఎందుకు? రాజకీయం చేయాలా రాజ్యాలేలా? అన్న ఈసడింపులు గత కాలపు కథలు, సినిమాల్లో తప్ప ఇప్పుడు మనకు కనపడవు. సున్నాతో పోల్చితే ఒకటికి విలువ ఎక్కువ. వానాకాలపు చదువుకున్నవారితో పోల్చితే ఉద్యోగం సంపాదించిన వారు నాణ్యమైన విద్య అభ్యసించినట్లు లెక్క. ఇలా చెప్పుకుంటూ పోతే అనంత విశ్వంలా దీనికి ఒక హద్దులేదు.

ప్రతి దశలోనూ అప్పటికి అందుబాటులో ఉన్నదానికంటే నాణ్యమైన విద్య కావాలనే ఆకాంక్షలు, అభిలాష ప్రతి తరంలోనూ వెల్లడౌతూనే ఉంటాయి. ఇటీవలి కాలంలో ప్రతి వారికీ నాణ్యమైన విద్య అందించాలనే మాటలు తరచూ వినబడుతున్నాయి. సామాజిక న్యాయం కోరుకొనే వారితోపాటు దాన్ని దెబ్బతీసే శక్తుల నోట మరింత ఎక్కువగా వినపడుతున్నాయి. ఏ పదజాలం వెనుక ఏ ప్రయోజనం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం మోసపోతూనే ఉంటారని కష్ట జీవులనుద్దేశించి మార్క్సిస్టు మహోపాధ్యాయులు చెప్పిన మాటతో విభేధించేవారు ఉండకపోవచ్చు. మార్చి నెల 19-21 తేదీలలో బ్రసెల్స్ నగరంలో జరిగిన ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ 41వ కార్య నిర్వాహక మండలి సమావేశంలో ఐక్యరాజ్య సమితిలో "ప్రపంచ విద్య' విభాగపు ప్రత్యేక రాయబారి గోర్డన్ బ్రౌన్ ముఖ్యోపన్యాసం చేస్తూ ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అవసరాన్ని నొక్కి చెబుతూ అందుకు అవకాశాలు కల్పించాలని కోరారు. అసలు అందరికీ సమాన విద్య అవకాశాలే లేని ఈ రోజుల్లో అందరికీ నాణ్యమైన విద్య అందించాలని బ్రౌన్ చెప్పటం తరుణం రాకముందే కోయిల కూయటం వంటిదే. పాకిస్థాన్‌లో తాలిబాన్లను వ్యతిరేకించిన స్కూల్ విద్యార్థిని మలాలాపై మత ఛాందసులు జరిపిన దాడిని ఇంకా ప్రపంచం మరిచిపోలేదు. ప్రతి బాలిక పాఠశాలకు పోవటమే కష్టంగా ఉన్న సమయమిది. శ్రీశ్రీ అన్నట్లు కష్టాల్, నష్టాల్ ఎన్ని వచ్చినా ప్రపంచం ముందుకు పోతుంది తప్ప తాలిబాన్లు, మనువాదులను చూసి వెనక్కు పోదని వేరే చెప్పన వసరం లేదు.

ప్రస్తుతం ప్రపంచంలోని ధనిక దేశాలు వాటి తోకపట్టుకొని వెళ్లాలని చూస్తున్న మనవంటి వర్ధమాన దేశాలు ఒకవైపు ఆర్థిక సంక్షోభానికి కారకులైన కార్పొరేట్ సంస్థలు, వాటికి వెన్నుదన్నుగా ఉండే ఆర్థిక సంస్థలను ఆదుకొనేందుకు యావత్ వనరులను సమీకరిస్తున్నాయి. అందుకు అవసరమైన డబ్బు ఎక్కడ చాలదోనని 'పొదుపు' పేరుతో సాధారణ పౌరుల సంక్షేమ చర్యలకు కోత పెడుతూ కుటుంబాలను సంక్షోభంలోకి నెడుతున్నాయి. అలాంటి పాలకులు, ప్రభుత్వాలు పౌరులందరికీ 'నాణ్యమైన విద్యను' అందిస్తామనే వాగ్దానాన్ని అమలు జరిపేందుకు చర్యలు తీసుకుంటాయా? పోనీ ప్రైవేటు కార్పొరేట్ సంస్థలు తమ లాభాల వాటాను కొంత తగ్గించుకొని నాణ్యమైన విద్య అందించేందుకు తోడ్పడతాయా?

పౌరులందరికీ కనీసం ప్రాథమిక విద్యను ఒక నిర్ణీత వ్యవధిలో అందించాలని నిర్ణయించటానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఐదున్నర దశాబ్దాలు పట్టింది. అది కూడా 86వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించుకున్నామంటే విద్యకు మనం యిచ్చిన ప్రాధాన్యత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. పదకొండవ ప్రణాళిక కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక, సెకండరీ, బాలికల విద్యారంగానికి చేసిన కేటాయింపులు రూ. 21,360 కోట్ల నుండి రూ. 61,734 కోట్లకు పెరగటం సంతోషించాల్సిన అంశం. అయితే తొలి ఏడాది కేటాయింపులో 70% ఖర్చు కాగా చివరి ఏడాది 61% తగ్గిపోయింది. ఈ నిధులు కూడా ఎలా ఖర్చు పెట్టారో వాటి తీరుతెన్నుల గురించి 'కాగ్' నివేదికలు బయట పెట్టాయి. అవేమైనా ఖురాన్, బైబిల్, భగవద్గీత గ్రంథాలా అంటున్న పెద్ద మనుషులు గల్లీ నుండి ఢిల్లీ వరకు మనకు నిత్యం కన్పిస్తుంటే వాటి గురించి ఎక్కువ చెప్పుకోనవసరం లేదు. కేటాయింపులే అవసరాలకు తగినట్లు లేక పోవటంతో సామాన్యులకు నాణ్యమైన విద్య సంగతి దేవుడెరుగు అసలు కనీస వసతుల గురించి న్యాయ స్థానాలు తీవ్రంగా స్పందించాల్సిన స్థితి. పోనీ ప్రభుత్వం వద్ద డబ్బు లేదా?

సరిగ్గా సర్వశిక్షా అభియాన్ యితర విద్యా కార్యక్రమాలను ప్రారంభించిన సమయంలోనే మన కేంద్ర ప్రభుత్వం వజ్రాలు, వైఢూర్యాల వంటి కేవలం ధనికులకు తప్ప సామాన్యులకు ఊహించు కోవటానికి కూడా అవకాశం లేని వాటిని ఎగుమతి చేసేవారికి, దిగుమతి చేసుకొనే వారికి ఇతర కార్పొరేట్ కంపెనీలకు అనేక పన్నుల రూపంలో యిచ్చిన రాయితీల వలన రావలసిన ఆదాయం రాకుండా ఎంత మేరకు కోల్పోతున్నామో కేంద్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో బడ్జెట్ పత్రాలలో కూడా పొందుపరుస్తోంది. గత ఆరు సంవత్సరాలలో అలాంటి మొత్తం 28 లక్షల 20వేలు, 289 కోట్ల రూపాయలంటే ముక్కుమీద వేలేసుకోవాలి. ఇది పచ్చి నిజం. ఈ మొత్తంలో ఒక్క ఏడాది మొత్తం వసూలు చేసి ఖర్చు చేసినా మన స్కూళ్లు నాణ్యమైన విద్య అందించటానికి అవసరమైన సకల హంగులతో ఉండి ఉండేవని వేరే చెప్పాలా?

'విద్య'ను దేశ ఆర్థిక వ్యవస్థ విజయానికి కీలకమైన అంశంగా గుర్తించాలని' కూడా ఐరాస అధికారి గార్డన్ బ్రౌన్ చెప్పారు. దాన్ని మన ప్రభుత్వాలు ఎంతమేరకు పాటిస్తున్నాయో పైన చూశాము. మరోవైపు రాజ్యాంగం ఆదేశించిన విద్య బాధ్యతల నుంచి వైదొలగేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పొమ్మనకుండా పొగబెట్టి నట్లు ప్రభుత్వ స్కూళ్లకు అవసరమైన కనీస వసతులను కూడా లేకుండా

చేసి పిల్లలు, తల్లిదండ్రులు అటువైపు చూడకుండా చేస్తున్నది. పట్టణాలలో ఇప్పటికే ఈ మేరకు ప్రభుత్వం అనుకున్నది సాధించింది. మరోవైపు ఎయిడెడ్ స్కూళ్లను మూసివేసేందుకు అవసరమైన రంగాన్ని సిద్ధం చేసింది.

తాజా సమాచారం ప్రకారం 'ప్రపంచ వ్యాపితంగా పిల్లలపై తగినంతగా పెట్టుబడులు పెట్టని కారణంగా ఈ రోజు 50 కోట్ల మంది సెకండరీ విద్యను పూర్తి చేయలేకపోతున్నారు. రానున్న రెండున్నర సంవత్సరాలలో సహస్రాబ్ది లక్ష్యాలను పూర్తి చేయాల్సి ఉంది. నాణ్యమైన విద్యనందించే క్రమంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాల్సి వుంది. అయితే టీచర్లకు అది తోడ్పడుతుందే తప్ప ఎన్నటికీ వారిని తొలగించ జాలదు' అని బ్రౌన్ పేర్కొన్నారు. విద్య కారణంగా వాణిజ్య వర్గాలు ఎంతో లబ్ధి పొందుతాయి తప్ప అందుకనుగుణంగా అవి విద్యకు తోడ్పడవని స్పష్టం చేశారు. అందుకే కార్పొరేట్ శక్తులు డబ్బున్న వారికి నాణ్యమైన విద్యనందించగలవు తప్ప అందరికీ అందాలన్న లక్ష్యం వాటికి పట్టదు. ప్రభుత్వాలే కుస్తీపట్టి దాన్ని సాధించాల్సి వుంది. పిండికొద్దీ రొట్టె అన్నట్లుగా కేటాయించే నిధులనుబట్టి నాణ్యమైన విద్య వుంటుంది.

అందరికీ విద్య లక్ష్యం గురించి ఐక్యరాజ్యసమితి యునెస్కో ప్రతియేటా తన పర్యవేక్షక నివేదికలను అందచేస్తున్నది. తాజా గణాంకాల ప్రకారం 2015లోగా నాణ్యమైన ప్రాథమిక, వయోజన విద్య లక్ష్యాన్ని సాధించేందుకు యేటా 3,800 కోట్ల డాలర్లను కేటాయించాల్సి వుంది. ఇందుకు ఆయా ప్రభుత్వాలు, వాగ్దానం చేసిన దాతలు నిధులు అందజేయాల్సి వుంది. పేద దేశాలకే యేటా 2,600 కోట్ల డాలర్లు అవసరం. గతంలో సమీక్షించినపుడు 2010 నాటికి అవసరమైన కేటాయింపుల మధ్య తేడా 1,600 కోట్ల డాలర్లని అంచనా వేయగా ఇప్పుడు 2,600 కోట్లకు పెరిగింది. ఈ మొత్తానికిగాను ఇప్పుడు కేటాయింపులు కేవలం 300 కోట్ల డాలర్లు మాత్రమే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో 20% కేటాయిస్తే ప్రభుత్వాల నుంచి 750 కోట్లు, దాతల నుంచి 400 కోట్ల డాలర్లు అందుబాటులో వుంటాయి. అయితే పన్నెండేళ్ల క్రితం చదువుకు డబ్బు కొరత అడ్డంకిగా ఉండదని చెప్పిన దాతలు తరువాత మరిచిపోయారు. అలాంటి వారు తమ జాతీయాదాయంలో కేవలం 0.7% యిచ్చినా ఏడాదికి 130 కోట్ల డాలర్లు అందుబాటులోకి వస్తాయి. జి-20 దేశాలలో ప్రతిపాదనలో ఉన్న అంతర్జాతీయ ద్రవ్య లావాదేవీలపై పన్నులో ఐదు శాతం మొత్తాన్ని సార్వజనిక విద్యకు మళ్లించినా ఏడాదికి 240 కోట్ల డాలర్లు అవుతాయి. బ్రిక్స్ దేశాలుగా ఉన్న బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా పేద దేశాలకు వంటి ప్రైవేటు రంగం నుంచి ప్రస్తుతం ఏటా 20 కోట్ల డాలర్లు మాత్రమే వస్తున్నాయి.

ఒకవైపు ఐక్యరాజ్యసమితి నాణ్యమైన విద్య గురించి నొక్కి వక్కాణిస్తుండగా విద్యను ప్రైవేటీకరించాలనే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఐరోపా, అమెరికా, ఆసియా ధనిక దేశాలు, సోషలిస్టు దేశాలన్నింటా విద్య ప్రభుత్వ రంగంలోనే ఉంది. ఇవన్నీ కూడా శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో ముందంజ వేశాయి. కానీ ఈ వాస్తవాన్ని మరుగుపరచి అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో ప్రభుత్వ స్కూళ్లను ప్రైవేటీకరించే యత్నాలు జోరందుకున్నాయి. విద్యను కూడా మార్కెట్ సరుకుగా మార్చి వేసేందుకు పూనుకున్నాయి. స్థానిక సంస్థలకు నిధుల కొరత పేరుతో అమెరికా, బ్రిటన్లలో స్కూళ్లను మూసివేయటంతో పాటు స్కూళ్ల ఆస్తులను, క్రీడా మైదానాలను విక్రయించేందుకు పూనుకున్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డైరెక్టర్ హామీ

విజయవాడ, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయులు, సిబ్బందికి 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని, పిఎఫ్ సౌకర్యం పునరుద్ధరించాలని, సర్వీస్ రూల్స్ విడుదల చేయాలని, కర్నూలు జిల్లా ఆదోని మున్సిపాలిటీలో యిచ్చిన అక్రమ ప్రమోషన్లు రివ్యూ చేసి సీనియార్టీ లిస్టులు రూపొందించి అర్హులకు ప్రమోషన్లు యివ్వాలని తదితర డిమాండ్లతో డిఎంఎ ఆఫీసు ఎదుట యుటియఫ్ ఆధ్వర్యంలో మార్చి 28న ధర్నా జరిగింది.

ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ & డైరెక్టర్ బి.జనార్ధన్ రెడ్డి యుటియఫ్ నాయకత్వాన్ని ఆహ్వానించి చర్చలు జరిపారు. 010 హెడ్ జీతాలకు సంబంధించిన ప్రతిపాదనలు అదే రోజే తయారుచేసి సెక్రటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు పంపించారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సదుపాయాన్ని వర్తింప చేయుటకు మరోసారి ప్రభుత్వానికి తగు ప్రతిపాదనలు పంపుతామని, ఆదోని మున్సిపాలిటీలో జరిగిన అక్రమ ప్రమోషన్లపై ఫైలు రప్పించుకొని ఏప్రిల్ 3వ తేదీన తగు నిర్ణయం తీసుకుంటామని హామీ యిచ్చారు. చర్చలలో ఇంకా అదనపు సంచాలకులు ఆర్. యాదగిరి రెడ్డి, బి.రమేష్‌బాబు మరియు సిబ్బంది యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వరరావు, విజయవాడ కార్పొరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.శివశంకర్, మామిడి శ్రీనివాసరావు, కోశాధికారి కె.శ్రీనివాస రావు, కె.మల్లికార్జునరెడ్డి, విశాఖ జిల్లా ప్రధానకార్యదర్శి వై.ఏ.ఆర్.కె.ప్రసాద్, ఆదోని మున్సిపాలిటీ అధ్యక్షులు ఆర్.విరుపాక్షి, రహమాన్, రమేష్‌రావు, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రమాదకరమైన పోకడ. చైనాలో ఎక్కడో ఒకటి అరా ప్రైవేటు స్కూళ్లున్నప్పటికీ ప్రభుత్వ స్కూళ్లలో చదివిన వారే అక్కడ అద్భుతాలను సృష్టిస్తున్నారన్న వాస్తవాన్ని మరిచిపోకూడదు. విద్యను ప్రైవేట్‌పరం చేస్తే జరిగే అనర్థాలేమిటో యిప్పటికే మన రాష్ట్రంలో చూస్తున్నాం. సాంకేతిక, వైద్య విద్యను బోధించే ప్రైవేటు కాలేజీల్లో తగిన అర్హతలున్న బోధనా సిబ్బంది తగినంత మంది లేరన్న కఠోరవాస్తవం అందరికీ తెలిసిందే. అలాగే టీచర్లను తయారు చేసే డిఎడ్, బిఎడ్ కళాశాలల్లో ప్రమాణాలు కూడా అధ్వాన్నం అన్నది తెలిసిందే. అలాంటి ప్రైవేటు సంస్థలు, నాణ్యమైన సార్వత్రిక విద్యను అందిస్తాయని ఎవరైనా భ్రమ పడితే ఎండమావులను నమ్ముకున్నట్లే. ప్రభుత్వ సంస్థలకు అవసరమైన వసతులను కల్పించి, సరైన విద్యా విధానంతో టీచర్లకు తమ వృత్తి పట్ల అంకితభావం కలిగించటం తప్ప మరొక దగ్గరిదారి లేదు. ఈ రంగంలోకి నాణ్యమైన బోధకులను ఆహ్వానించటం కూడా ఒక ముఖ్యమైన అంశమే. అందుకు అవసరమైన సామాజిక, ఆర్థిక స్థాయిని పెంపొందించటం ద్వారా బోధనా వృత్తిని ఆకర్షణీయంగా చేయాల్సి వుంది. విద్య అంటే డబ్బు సంపాదించే వృత్తి విద్యలే అనే భావన సమాజంలో నానాటికీ పెరుగుతోంది. ప్రతివారూ ఇంజనీర్లు, డాక్టర్లు అయితే వారి పిల్లలకు చదువు చెప్పేందుకు అవసరమైన టీచర్లను ఎక్కడి నుంచి తేవాలి? నిపుణులైన వారు బోధనా రంగంలో లేకపోతే నాణ్యమైన విద్య ఎలా సాధ్యమౌతుంది? ఒక ఇంజనీరుకు ఎంత ప్రాధాన్యత ఉందో జీవిత కాలంలో ఎందరో భావి ఇంజనీర్లకు విద్య గరిపే టీచర్‌కు సమాజంలో అంత గౌరవం అవసరం. లేకుంటే చివరకు అ ఆలు నేర్పే వారు కూడా ఉండరని గ్రహించాలి.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు శాపంగా మారిన ఇంటర్ / ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణ



ఎ.నర్సిరెడ్డి
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి నల్లగొండ

పై ప్రకటన చూస్తే, ఇంటర్ / యస్.యస్.సి. పరీక్షలకు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకున్న సంబంధమేమిటనే సందేహం కల్గుతుంది. పరిశీలిస్తేనే అర్థమవుతుంది. ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ పరీక్షలు మార్చి ఆరున ప్రారంభమైనాయి. యస్.యస్.సి. పరీక్షలు ఏప్రిల్ ఆరుతో ముగుస్తున్నాయి. ఈ నెల రోజుల కాలము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పై రెండు పరీక్షలకు ఇన్విజి లేటర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇది గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నది. ఇంటర్ పరీక్షలకు 25% మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, యస్.యస్.సి. పరీక్షలకు 50%పైగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు (మొత్తం ఉపాధ్యాయులలో) విధులు నిర్వహిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో ఇద్దరు లేక ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. అంతకంటే ఎక్కువ ఉపాధ్యాయులున్న ప్రాథమిక పాఠశాలలు బహుతక్కువ. ఈ పాఠశాలలనుండి ఒకరు లేక ఇద్దరు గత నెలరోజులుగా ఇంటరు మరియు యస్.యస్.సి. పరీక్షల విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులు తరగతులను పంచుకొని బోధన చేస్తున్నారు. ఒకటి రెండు తరగతులు చెప్పే ఉపాధ్యాయుడు పరీక్షల విధులకు వెళ్ళితే, అతను / ఆమే వచ్చేంతవరకు ఆ తరగతులకు బోధించే వారే ఉండరు. ఈ నెలరోజుల కాలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులకు ఆటవిడుపే. విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి మార్చి 31 నాటికి మూడు సంవత్సరాలు నిండింది. ఈ చట్టము ప్రకారం ఉపాధ్యాయులు పాఠశాల వదిలి వెళ్ళరాదు. కాని ఇంటర్ పరీక్షల ఇన్విజిలేషన్ కొరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బలిచేయటం సరైందికాదు. ఇంటర్ విద్యలో బోధనకు అధ్యాపకులుంటారు. పేపర్ల మూల్యాంకనం చేయుటకుంటారు. పరీక్షల ఇన్విజిలేషన్స్‌కు లేకపోవుట శోచనీయం. ప్రభుత్వ / ప్రయివేటు జూనియర్ కళాశాలలలోని బోధన / బోధనేతర సిబ్బంది మొత్తాన్ని ఉపయోగించుకొన్నట్లయితే, ఇంటర్ పరీక్షల నిర్వహణకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల అవసరమే ఉండదు. ఇంటర్ విద్య ఆర్.ఐ.ఓ. గారు కలెక్టరు గారి ద్వారా జిల్లా విద్యాశాఖాధి కారులను అడగటం, వీరు కిమ్మనకుండా మండల విద్యాధికారులకు ఆదేశాలివ్వటం జరుగుతున్నది. ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు కొందరు యం.ఇ.ఓ. గారిని ప్రసన్నం చేసుకున్నట్లయితే 15 రోజుల పాటు ఆటవిడుపే. ఈ విధానం మారాలి. ఇంటర్ పరీక్షలకు ఎట్టి పరిస్థితులలో కూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా ఇవ్వవలసిన అవసరం లేదు. ఈ విషయంలో ఇంటర్ విద్యా సంచాలకులు, పాఠశాల విద్యా సంచాలకులు, జిల్లా కలెక్టర్లు, ఆర్.ఐ.ఓ.లు, జిల్లా విద్యా శాఖాధికారులు సమీక్ష జరపవలసిన అవసరమున్నది. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ఇంటర్ పరీక్షల ఇన్విజిలేటర్స్‌గా ఎందుకు వేయాలని ప్రశ్నిస్తే, సమాధానమేమి చెప్పగలరు? వచ్చే విద్యా సంవత్సరము నుండైనా ఈ విధానానికి స్వస్తిపలకాలి. పాఠశాల యాజమాన్య కమిటీలు కూడ ఈ విషయంపై శ్రద్ధ పెట్టాలి.

ఇక యస్.యస్.సి. పరీక్షల ఇన్విజిలేషన్ కొరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలోని ఉపాధ్యాయులలో సగం మందికి పైగా పరీక్షల విధులు నిర్వహిస్తున్నారు. ఇది ప్రాథమిక పాఠశాలలో బోధనకు తీవ్ర ఆటంకంగా మారుతుంది. విద్యా సంవత్సరం చివరలో విద్యార్థులను వార్షిక పరీక్షల కు సిద్ధం చేయవలసిన తరుణంలో యస్‌యస్‌సి పరీక్షల విధులు నిర్వహించటం సరైందికాదు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు లేకుండానే యస్.యస్.సి. పరీక్షలు సజావుగా నిర్వహించవచ్చు. ఈ రోజు యస్.యస్.సి. విద్యార్థులలో 30% నుండి 50% వరకు ప్రయివేటు పాఠశాలల విద్యార్థులుంటున్నారు. కాని ఇన్విజిలేషన్ విధులకు మాత్రము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులనే ఉపయోగిస్తున్నారు. 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులను ఇన్విజిలేషన్ వేయరాదనే నిబంధన సరైందికాదు. ఉన్నత పాఠశాలలలో బోధనకు ఆటంకం జరగకుండా ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయులతోనే యస్‌యస్.సి. పరీక్షలు నిర్వహించవచ్చును. ప్రతి యజమాన్యంలోని 10వ తరగతి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా యాజమాన్యంలోని ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయులను ఇన్విజిలేషన్ విధులకు తీసుకోవాలి. ప్రయివేటు ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా, అట్టి ప్రయివేటు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను ఇన్విజిలేషన్ కొరకు తీసుకోవాలి. ప్రతి సెంటర్‌లో చీఫ్ మరియు డిపార్ట్‌మెంటల్ అధికారితోపాటు 20 మంది విద్యార్థులకొక ఇన్విజిలేటర్‌ను తీసుకుంటారు. వీరు కాకుండా జిల్లాకు 40 సిట్టింగ్ స్క్వాడ్ మరియు 15 వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. వాస్తవంగా ఈ సిట్టింగ్ స్క్వాడ్స్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు అవసరము లేదనేది చాల మంది అభిప్రాయము. ఈ బృందాలు నేరస్తులను వెతికే ఇన్వెస్టిగేషన్ టీమ్స్‌గా వ్యవహరిస్తున్నాయి. ఈ బృందాలు లేకుండానే పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించ వచ్చును. చీఫ్‌లకు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు పరీక్షలకు ముందు ఏర్పాటుచేసే సమావేశాలలో జిల్లా విద్యాశాఖాధికారులు స్పష్టమైన సూచనలు చేస్తేచాలు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడుతాయి. పాఠశాల స్థాయిలో జరిగే యూనిట్ పరీక్షలు, టెర్మినల్ పరీక్షలలో 50 నుండి 100 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు పరీక్ష ప్రశాంతంగా నిర్వహిస్తారు. కాని యస్.యస్.సి. పరీక్షలలో 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటరు

# విద్యాహక్కు అమలు అగమ్యగోచరం

విద్యాహక్కు అమలు రాష్ట్రంలో అగమ్యగోచరంగా వుందని యిప్పటికైనా నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ప్రభుత్వానికి సూచించింది. ప్రాథమిక విద్యాశాఖమంత్రి శైలజానాథ్ అధ్యక్షతన జూబ్లీ హాల్‌లో ఏప్రిల్ 2నాడు నిర్వహించిన రాష్ట్రస్థాయి సంప్రదింపుల సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చి 3 సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలో అమలు జరుగుతున్న తీరు తెన్నులను చెప్పకుండా సూచనలు, సలహాలు అడగటం వరకే పరిమితం కావటం సరైందికాదని అన్నారు. మంత్రి, అధికారులు అరకొరగా చెప్పిన విషయాలు కూడా నమ్మశక్యంగా లేవు. విద్యా గణాంకాల ప్రకారం బడిఈడు గల బాలబాలికలు 13 లక్షల మంది బడిబయట వుండగా కేవలం లక్షా అరవై వేలమంది మాత్రమే బడిలో లేరని చెప్పటం హాస్యాస్పదంగా వుంది. విద్యారంగానికి డబ్బు కొరత లేదని, అయినా నాణ్యత రావటం లేదని మంత్రి చెప్పుకొచ్చారు. డబ్బు దండిగా వుంటే విద్యార్థులకు బట్టలు, పుస్తకాలు ఎందుకు యివ్వటం లేదు. 60 శాతం పాఠశాలలకు టాయ్‌లెట్స్, మంచినీరు, వంటగది వంటి వసతులు ఎందుకు సమకూర్చటం లేదు. జీతాలకు డబ్బులు లేవనే కారణంతో విద్యావాలంటీర్‌లను తీసేశారు కదా అనే ప్రశ్నలకు సమాధానం లేదు. పూర్వ ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పాలని, తెలుగు మీడియంతో పాటు సమాంతరంగా ఇంగ్లీష్ మీడియం క్లాస్‌లు నడపాలని, జూన్ ఒకటో తేదీ నుండే ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకొని శిక్షణలు బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, ఎంఇఓలను నియమించి పర్యవేక్షణా వ్యవస్థ పటిష్టం చేయాలని, పబ్లిక్ పరీక్షల ఇన్విజిలేషన్ విధులను ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అప్పగించవద్దని యుటియఫ్ పక్షాన సూచించారు.

ఈ సమావేశంలో యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు, కోశాధికారి పి.మాణిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యంతోపాటు యితర ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కామన్ స్కూల్ విధానం అమలుకు ప్రయత్నించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు వుండాలి. ప్రతి మండలంలో కొన్ని స్కూళ్ళను అయినా మొదటి దశలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలి. బాలకార్మికులు, వలస కూలీల పిల్లల కోసం నైవాసిక పాఠశాలలు నెలకొల్పాలి. మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ యివ్వాలి. అమ్మాయిలకు నగదు ప్రోత్సాహకాలు యివ్వాలి. సైకిళ్లు, స్కాలర్‌షిప్‌లు కావాలి. ప్రాథమికోన్నత పాఠశాలల్లో చట్టంలో చెప్పిన ఉపాధ్యాయులు అందరినీ నియమించాలి తదితర అంశాలపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. నాలుగు గంటలుపైగా జరిగిన చర్చకు సమాధానంగా విద్యామంత్రి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలను పటిష్టం చేస్తామని, కమిటీకి చైర్మన్‌గా సర్పంచిని కాకుండా తల్లిదండ్రుల నుండే ఏర్పాటు చేస్తామని, స్వచ్ఛంద సంస్థల ద్వారా పర్యవేక్షణ కోసం లేదా ఎంఇఓలుగా ఉపాధ్యాయేతరులను నియమిస్తామని, 1284 పాఠశాలలను మూసేయాల్సి వచ్చినా పిల్లల చదువుకు ఆటంకం లేకుండా రవాణా సదుపాయం సమకూర్చి దగ్గరలోని పాఠశాలల్లో చదివిస్తామని, ఒక ఊళ్లో ఒకటికి మించి వుండే పాఠశాలలను విలీనం చేసి ఒకే స్కూల్‌గా నడుపుతామని చెప్పారు.

## ఇంటర్ / ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణ

ఉంటారు. ఇక జిల్లా కేంద్రము నుండి స్క్వాడ్ బృందాలు అవసరమా?

**పరీక్షల నిర్వహణలోనే మార్పురావాలి.**

ప్రస్తుత యస్.యస్.సి. పరీక్షా ప్రశ్నాపత్రాలు సులభంగా ఉంటున్నాయి. రెగ్యులర్‌గా పాఠశాలలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి యస్.యస్.సి. సులభంగా ఉత్తీర్ణులయ్యే అవకాశమున్నది. పరీక్షల విషయములో తల్లిదండ్రుల ఆలోచనా విధానములో మార్పు తీసుకురావాలి. మా అమ్మాయికి / అబ్బాయికి పరీక్షలలో సహకరించమని అడిగే స్థితి నుండి, పరీక్షలు ప్రశాంతంగా, పద్దతి ప్రకారము నిర్వహించమని కోరే విధంగా తల్లి దండ్రుల ఆలోచనలో, పరీక్ష అంటే స్వతహాగా వ్రాయాలనే భావన విద్యార్థులలో తీసుకురావాలి. ఈ విధంగా ప్రయత్నంచేస్తే రెండు సంవత్సరాలలోనే మార్పు వస్తుంది. పరీక్షలు అనగానే పకడ్బందిగా అనే పదం పదేపదే వినవస్తుంది. ఈ పదము శాంతి భద్రతలకు సంబంధించినదిగా ఉంటుంది. పరీక్షల నిర్వహణలో రెవిన్యూ డిపార్ట్‌మెంటు ప్రమేయం తగ్గాలి. యస్.యస్.సి. పరీక్షల నిర్వహణ రాబోయే సంవత్సరాలలో హంగులు, ఆర్భాటాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించబడాలని కోరుకుంటున్నాము.

ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు లేకుండానే యస్.యస్.సి. పరీక్షలు నిర్వహించే విధానము : నల్లగొండ జిల్లాలో ఎనిమిది యాజమాన్యాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు.

| యాజమాన్యము | పరీక్షవ్రాసే విద్యార్థుల సంఖ్య | కావలసిన ఇన్విజిలేటర్లు |
|---|---|---|
| జిల్లా పరిషత్ | 27622 | 1382 |
| ప్రభుత్వ | 1704 | 86 |
| ఎయిడెడ్ | 1245 | 63 |
| రెసిడెన్షియల్ | 281 | 14 |
| సాంఘీక సంక్షేమం | 606 | 31 |
| గిరిజన సంక్షేమం | 239 | 22 |
| కస్తూర్భాగాంధీ | 687 | 35 |
| ప్రయివేటు | 19492 | 975 |

పై పట్టికలో పేర్కొన్న సంఖ్య ప్రకారము, ఆయా యాజమాన్యాలలోని ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయులను ఉపయోగించుకొని యస్.యస్.సి. పరీక్షలను సక్రమంగా నిర్వహించవచ్చును. జిల్లాలో 1204 ఉన్నత పాఠశాలలున్నాయి. సగటున ప్రతిపాఠశాలనుండి ముగ్గురు చొప్పున తీసుకుంటే సరిపోతుంది. ఒకే ఉపాధ్యాయునికి 12 లేదా 14 పనిదినాలు నష్టపోకుండా యుండుటకు భాషలకు సంబంధించిన పరీక్షలకు భాషేతర సహోపాధ్యాయులను, భాషేతర పరీక్షలకు భాషోపాధ్యాయులను, ఇన్విజిలేటర్లుగా నియమిస్తే పరీక్షలు సజావుగా జరుగుతాయి. ఉన్నత పాఠశాలలలో బోధనకు ఎలాంటి ఆటంకముండదు. తద్వారా ప్రాథమిక పాఠశాలలకు విముక్తి కల్గుతుంది.

# విద్యాహక్కు చట్టం అమలులో లోపాలపై విస్తృత ప్రచారం చేయాలి




## ఎస్‌టిఎఫ్ఐ కేంద్ర జనరల్ కౌన్సిల్ పిలుపు

విద్యా హక్కు చట్టంగా మారి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ అమలులో పురోగతి లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి ఉన్నదని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం చట్టం అమలుకు సంబంధించిన సమీక్ష చేయాలని, స్కూల్ టీచర్సు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఒడిషా రాష్ట్రంలోని కటక్‌లో మార్చి 22,23,24 తేదీల్లో ఎస్‌టిఎఫ్ఐ కార్యవర్గం, జనరల్ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. అధ్యక్షులు అభిజిత్ ముఖర్జీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్రన్ మాట్లాడుతూ ప్రజా సమూహం, అభ్యుదయ ఉద్యమాల వత్తిడితో విద్యాహక్కు చట్టం తెచ్చిన యుపిఏ ప్రభుత్వం నిధుల మంజూరులో నిర్లక్ష్యం వహిస్తున్నదని మొత్తం భారం రాష్ట్రాలపై వేసే ఆలోచన చేస్తున్నదన్నారు. విద్య హక్కుగా అమలయ్యే స్థితి లేదని ఇప్పటికీ దేశంలో 27% నిరక్షరాస్యులుండడం సిగ్గు చేటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో 25% పేద పిల్లలకు సీట్లు కేటాయించే విషయమై కూడా ప్రభుత్వం ఆ యాజమాన్యాలతో అమలు చేయించలేక పోతున్నదని అన్నారు.

విద్యాహక్కు చట్టం అమలుపై చర్చించేందుకు, భవిష్యత్ పోరాటాలను రూపొందించుకునేందుకు కేంద్ర స్థాయిలో విశాల వేదికను ఏర్పాటు చేసుకోవాలని అందుకు ఎస్‌టిఎఫ్ఐ చొరవ తీసుకుంటుందని అన్నారు. రాబోవు విద్యా సంవత్సర ప్రారంభంలో అన్ని రాష్ట్రాల్లోనూ విద్యాచట్టం అమలులో లోపాలపై మండల స్థాయి వరకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అన్ని రాష్ట్రాల అనుబంధ సంఘాలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై అన్ని స్థాయిల్లో ఒత్తిడి పెంచడం ద్వారానే విద్యా చట్టం ఫలితాలు పేద పిల్లలకు అందుతాయని, ప్రభుత్వ రంగంలో విద్య మనుగడ సాగించగలదని ఆయన అన్నారు. మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మెమోరాండం రూపొందించి కోటి సంతకాలతో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవమైన అక్టోబరు 5వ తేదీన దేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతికి సమర్పిస్తామని అంతకుముందే సమస్యల తీవ్రతను తెలుపుతూ ప్రధానమంత్రికి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవమైన సెప్టెంబరు 5న ప్రధానమంత్రికి లేఖ రాస్తామని కె.రాజేంద్రన్ తెలిపారు. రాష్ట్రపతికి మెమోరాండం అందజేసే సందర్భంగా దేశ రాజధానిలో వేలాదిమంది మహిళా ఉపాధ్యాయులతో సెమినార్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ మెమోరాండం పై సంతకాలు సేకరించే సందర్భంగా కింది స్థాయి వరకూ సమావేశాలు నిర్వహించి మహిళా ఉపాధ్యాయులను చైతన్యపరచాలని కోరారు. ఈ మేరకు ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించిన తీర్మానాలను కార్యవర్గం, కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించాయి.

ఎస్‌టిఎఫ్ఐ మహిళా విభాగం ప్రథమ సమావేశం కూడా కటక్‌లో జరిగింది. బెంగుళూరు కన్వెన్షన్ అనంతరం దేశ వ్యాప్తంగా నిర్వహించిన జనవరి 1వ తేదీ "ఉమెన్ ప్రొటెక్షన్ డే", "మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు" అన్ని రాష్ట్రాలలోనూ నిర్వహించామని బాధ్యులు తెలిపారు. కార్యవర్గ సమావేశంలో కంప్యూటర్ టీచర్సు అఖిలభారత కన్వీనర్, ఎస్‌టిఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రవి మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్ఐ కేంద్ర కార్యాలయం నిరంతరంగా పనిలో ఉండేట్లు చూడాలని, కేంద్ర మానవ వనరుల శాఖతో నిత్య సంబంధాలు పెంచుకోవడం ద్వారా విద్యా రంగంలో వస్తున్న మార్పులను గమనించడం, స్పందించడం జరుగుతుందన్నారు.



కంప్యూటర్ టీచర్సు సమావేశాల కొరకు చేసిన ప్రయత్నం, భవిష్యత్ ప్రణాళికను, రిపోర్టును సిహెచ్.రవి ప్రవేశ పెట్టారు. జూన్ మాసంలో ఒక రోజు కన్వెన్షన్, 3 రోజులు వర్కుషాపు పెడితే బాగుంటుందన్నారు. ఒక సబ్ కమిటీని పునర్నియామకం చేసుకోవడం ద్వారా పనిలో యాంత్రికత తొలగిపోతుందని అన్నారు. ప్రతి అనుబంధ సంఘం నుండి కనిష్ఠంగా ఇరువురు గరిష్ఠంగా 5గురు హాజరు అయితే బాగుంటుందన్న ప్రతిపాదనలకు కార్యవర్గం అంగీకారం తెలిపింది. జూన్ 29న హైదరాబాద్‌లో కంప్యూటర్ టీచర్ల జాతీయ సదస్సు నిర్వహించాలని నిర్ణయించింది.



## జీన్స్, టీ షర్ట్స్, సెల్‌ఫోన్‌లపై నిషేధం

ఉపాధ్యాయులు వృత్తి గౌరవానికి తగిన దుస్తులు ధరించాలని, జీన్ ప్యాంట్లు, టీ షర్ట్‌లతో పాఠశాల విధులకు హాజరుకావద్దని విద్యాశాఖ సంచాలకులు యిచ్చిన ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) స్వాగతిస్తోంది. అలాగే తరగతి గదిలో, బోధనా సమయంలో సెల్‌ఫోన్లు వాడకూడదనే నిర్ణయాన్ని యుటియఫ్ బలపరుస్తోంది. ఈ నియమాన్ని స్వచ్ఛందంగానే పాటించాలని గత ఏడాది సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నాడు యుటియఫ్ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేసిన విషయం గుర్తుండే వుంటుంది.

వస్త్రధారణ విషయంలో కేవలం ఉపాధ్యాయులే కాకుండా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులతో సహా ఉద్యోగులందరూ విధి నిర్వహణ సమయంలో ఫార్మల్ దుస్తులే ధరించే విధంగా చర్యలు తీసుకుంటే సమంజసంగా వుంటుందని యుటియఫ్ అభిప్రాయ పడుతున్నది.

జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఎస్‌టిఎఫ్ఐ కౌన్సిల్ సభ్యులు, యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి పి.మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్-కంటాక్స్ పరిధిని పెంచాలని యుటియఫ్ చేపట్టిన ప్రధాన మంత్రికి ఇ-మెయిల్ కార్యక్రమం ఎస్‌టిఎఫ్ఐ కూడా చేపట్టాలని సూచించారు. జాతీయ అంతర్జాతీయ అంశాలను ప్రధానకార్యదర్శి బాగా వివరించా రన్నారు. ఎస్‌టిఎఫ్ఐ కేంద్ర విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. అత్యధికంగా ఉపాధ్యాయులు సైతం భాగస్వాములైన 10టీవీ ప్రారంభోత్సవ విశేషాలను మాణిక్ రెడ్డి కౌన్సిల్‌కు తెలిపారు. కేవలం ఉపాధ్యాయులే పదికోట్ల షేర్లను సమీకరించడం అద్భుతమని, అందుకు పూనుకున్న యుటియఫ్‌ను కౌన్సిలు అభినందించింది.

23వ తేదీన షహీద్ భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్‌టిఎఫ్ఐ కార్యవర్గం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించింది. భగత్‌తో పాటు సుఖ్‌దేవ్, రాజ్‌గురులను కార్యవర్గం స్మరించుకుంది. అవినీతి, అక్రమాలు, కుంభకోణాల భారతంలో, స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్యాన్ని పరిరక్షించుకోవాలంటే భగత్‌సింగ్ జీవితం అందించిన స్ఫూర్తిని యువతలో రగలించాలని నేతలు సందేశం యిచ్చారు.




ఈ మూడు రోజుల సమావేశాల్లో కోశాధికారి సి.ఎన్.భారతి, జాయింట్ జనరల్ సెక్రటరీ ఎం.షాజహాన్, ఉపాధ్యక్షులు ఎం.సంయుక్త, కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సిహెచ్.రవి, ఎస్‌టిఎఫ్ఐ పూర్వ కోశాధికారి సిహెచ్.సుభాష్‌చంద్రబోస్, ఎస్‌టిఎఫ్ఐ ఆడిట్ కమిటీ సభ్యులు ప్రభుదాస్, కౌన్సిల్ సభ్యులు పి.మాణిక్‌రెడ్డి, ఎన్.కిష్టయ్య, ఎస్.సాబ్జీ, ఏ.నర్సిరెడ్డి, సిహెచ్.దుర్గాభవాని పాల్గొన్నారు.

కవిత

## ఇంకెన్నాళ్ళు

డి.నాగజ్యోతి
ఏఎస్ పేట
నెల్లూరు జిల్లా

విలువల వలువల్ని చూపుల విచ్చుకత్తులతో చీల్చి
వ్యంగ్యోక్తుల జ్వాలతో మాడ్చి మసిగా మారుస్తూ
మాన ప్రాణాలను హరిస్తున్న మృగాళ్ళున్న
ఈ లోకంలో ఇంకెన్నాళ్ళు బ్రతకను?
మదమెక్కి మదపుటేనుగుల్లా విచక్షణారహితంగా
జనారణ్యంలో చరిస్తున్న కరుడుగట్టిన కసాయిల మధ్య
కుందేలు పిల్లలా బిక్కచచ్చి ఇంకెన్నాళ్ళు బ్రతకను?
లేడి పిల్లలా గెంతాలని మనసు తుళ్ళుతున్నా
పులి “పంజా” ఎటువైపు నుండి విసురుతోందోనని
భీత హరిణిలా దిక్కులు చూస్తూ ఇంకెన్నాళ్ళు బ్రతకను?
చిలకలా కిలకిలా నవ్వాలని, శాంతికపోతంలా నింగి కెగరాలని
కొండంత ఆశతో ఎదురు చూస్తుంటే
మూకుమ్మడి దాడితో రెక్కలు కత్తిరించి
రక్తసిక్త తనువుతో ఎగరలేక ఏడుస్తుంటే
పగలబడి నవ్వే కీచకరాజ్యంలో ఇంకెన్నాళ్ళు బ్రతకను
ఆలికి, తల్లికి, చెలికి, చెల్లికి తేడా తెలియక గుడ్డిదైన లోకంలో
కనురెప్పలాంటి తండ్రిని, కవచంలాంటి అన్నని
కడదాకా తోడొస్తాడనుకున్న చెలికాడిని
కడకు నా నీడనే చూసి భయపడుతూ ఇంకెన్నాళ్ళు బ్రతకను?
తనయులున్న తల్లిదండ్రుల్నికైమోడ్చి అడుగుతున్నా
చనుబాలతోనే సంస్కారం నేర్పండి, చదువేకాదు విలువలు నేర్పండి
నడకతోటి నడవడిని నేర్పండి, సంపాదనే కాదు సంయమనం నేర్పండి
స్త్రీ జాతిని గోరంత దీపంలానైనా వెలగనివ్వండి

## ఎయిడెడ్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు

ఎయిడెడ్ ఉపాధ్యాయుల అప్రెంటిస్ సర్వీస్‌కు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు వర్తింప చేస్తూ జిఓ 18 విద్య తేది.13.03.2012 విడుదలైంది. ఉపాధ్యాయ సంఘాల పోరాటం, పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి ఫలితంగా ఎట్టకేలకు ఈ ఉత్తర్వులు విడుదల కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ యుటియఫ్ హర్షం ప్రకటించింది. ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులతో సమానంగా తేది.01.04.2009 నుండి ఆర్థిక లాభం వర్తిస్తుంది. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పిఎఫ్ అక్కౌంట్స్ లేనందున మొత్తం బకాయిలను నగదు రూపంలోనే చెల్లిస్తారు.

# ఉత్తేజాన్నిచ్చిన ఆల్ పెన్షనర్స్ సంఘం మహాసభలు



**మోతుకూరి నరహరి**
కార్యదర్శి, ఆల్ పెన్షనర్స్ సంఘం

ఆల్ పెన్షనర్సు & రిటైర్డు పర్సన్సు అసోసియేషన్ (ఏపిఆర్‌పిఏ) రెండవ ద్వైవార్షిక మహాసభ, సదస్సులు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. హైదరాబాదు లోయర్ ట్యాంకుబండ్, అంబేద్కర్ భవన్‌లో 2013 ఫిబ్రవరి 7-9 తేదీలల్లో సదస్సులు, 10వ తేదీన రెండవ మహాసభ ఘనంగా నిర్వహించారు. శైశవ దశలో నున్న పెన్షనర్సు సంఘం ఈ మహాసభలో మహోత్తేజాన్ని పొందింది. ఈ స్ఫూర్తితో భవిష్యత్తు కార్యక్రమాలను, ఆందోళనా రూపాలను తయారు చేసుకున్నది.

మహాసభకు ముందు మూడు రోజులు సదస్సులు జరిగాయి. ఫిబ్రవరి ఏడవ తేదీన కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సదస్సు జరిగింది. సంఘం ఉపాధ్యక్షులు ప్రభాకర్‌నాయర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కొన్ని పెన్షనర్ల సంఘాలకు బ్యూరోక్రాట్లే నాయకత్వం వహిస్తున్నారని, ఒక్క ఏపిఆర్‌పిఏ మాత్రమే అన్ని రంగాల పెన్షనర్లను ఒక వేదికపైకి తేవడానికి కృషి చేస్తున్నదన్నారు. పెన్షనర్ల సంఘాల జాతీయ సమన్వయ కమిటీ అధ్యక్షులు ఆర్‌ఎల్ భట్టాచార్జీ సదస్సును ప్రారంభిస్తూ ప్రపంచ వ్యాప్తంగా సుదీర్ఘ పోరాటాల ద్వారా మాత్రమే ఉద్యోగులు, పెన్షనర్లు భద్రతను సాధించుకోగలిగారని, నేటి ప్రభుత్వాలు సౌకర్యాలను ఒక్కొక్కటిగా కత్తిరిస్తున్నాయన్నారు. సోవియట్ యూనియన్ పతనంతో సామ్రాజ్యవాదుల ఆగడాలకు అంతులేకుండా పోతున్నదని, యుపిఏ సర్కారు వారికి సాగిలపడుతూ ప్రజా సంక్షేమాన్ని తాకట్టు పెడుతున్నదని విమర్శించారు. అయితే అమెరికాసహా అనేక దేశాల్లో ప్రపంచీకరణ, ప్రైవేటీకరణలకు వ్యతిరేకంగా యువత కదం తొక్కుతున్నదని, ఇది ఆశాజనకమైన ఆహ్వానించతగ్గ మార్పు అని అన్నారు. జాతీయ స్థాయిలో పెన్షనర్ల సంఘాలన్నింటిని సంఘటితం చేసే కృషి చేస్తున్నామని తెలిపారు. 1871లో ఆంగ్లేయ ప్రభుత్వం మన దేశంలో పనిచేస్తున్న బ్రిటిషు ఉద్యోగులకే పెన్షను సౌకర్యం కల్పించిందని, అనంతరం దశల వారీ ఉద్యమాలతో పెన్షన్ సౌకర్యం అందరికీ వర్తింపచేశారని, 1972లో మాత్రమే సరళీకృత పెన్షన్ విధానం వచ్చిందని ఆయన వివరించారు. పెన్షన్ ఎవరి దయా ధర్మంకాదని, అది ఉద్యోగి హక్కు అని అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పినా పాలకులు తమవైఖరి వీడడం లేదన్నారు. పాత పెన్షన్ స్థానే కొత్త పెన్షన్ విధానంపై బిల్లు ప్రవేశ పెట్టేందుకై యుపిఏకు పార్లమెంట్‌లో ప్రతిపక్ష, బి.జె.పి. మద్ధతు యిచ్చిన విషయాన్ని పెన్షనర్లు, ఉద్యోగులు గుర్తించాలన్నారు. పాత పెన్షన్ విధానం రక్షించుకునేందుకై జరుగుతున్న ఉద్యమాల్లో పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని భట్టాఛార్జి పిలుపునిచ్చారు.

8వ తేదీన ఇపిఎస్-1995పై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు అట్లూరి రత్నకుమార్ చౌదరి అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌శర్మ ప్రధానవక్తగా పాల్గొని ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. ఇపిఎస్-1995 పూర్వాపరాలను వివరిస్తూ ఈ స్కీంను ప్రవేశపెట్టిన నాడే సిఐటియు వ్యతిరేకించిందని నాటి కేంద్ర కార్మిక శాఖా మంత్రి జి.వెంకటస్వామికి నిరసన తెలిపామని ఏ విధమైన పున:పరిశీలన జరగలేదని అన్నారు. ఆనాడు ఈ స్కీంని సమర్ధించిన కార్మిక సంఘాల నేతలు ఇప్పుడు తమ భ్రమలు వీడుతున్నాయని అంటున్నారని ఇది శుభ పరిణామమని అందరూ ఐక్యమైతేనే ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టగలమని అన్నారు. పెన్షన్ కార్పస్ ఫండు రూ.1,42,050 కోట్లు, ఇపిఎస్‌కు సంబంధించిన రూ.3,14,881 కోట్లు మొత్తం 5 లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్నాయని, ఈ డబ్బుతో ఇపిఎస్ పెన్షనర్లు అందరికీ నెలకు రూ.6500/- రూపాయలు పెన్షన్ ఇవ్వవచ్చునని అన్నారు. కొత్త పెన్షన్ స్కీం (ఎన్‌పిఎస్) ఇపిఎస్ కన్నా అన్యాయమైందని అన్నారు. కొత్త స్కీంలో పెన్షన్ ఎంత వస్తుందో చెప్పే పరిస్థితి లేదన్నారు. షేర్ మార్కెట్ పరిస్థితిని బట్టి హెచ్చు తగ్గులుంటాయన్నారు. పిఎఫ్‌ఆర్‌డిఏ బిల్లు చట్టమైతే ఇప్పుడొస్తున్న నెలకు వేయి రూపాయలు పెన్షన్ కూడా రాదని శర్మ అన్నారు. 2013 ఫిబ్రవరి 20,21 తేదీల్లో నిర్వహించబోయే దేశవ్యాప్త సమ్మె డిమాండ్ చార్టులో ఇపిఎస్-1995, పిఎఫ్‌ఆర్‌డిఏ సమస్యలున్నాయని ఆయన తెలిపారు.

9వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సంఘం అధ్యక్షులు చెరుకూరి సుభాష్‌చంద్రబోస్ అధ్యక్షత వహించారు. హెల్త్ కార్డులు, కనీస పెన్షన్‌ను నిర్ణయించడానికి శాస్త్రీయ పద్ధతిని అనుసరించాలని, ఔట్ పేషంట్ చికిత్సకు అవకాశం కల్పించాలని బోస్ వివరించారు. పై అంశాలపై జెఏసీ ప్రతిపాదించిన ప్రతి పాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జిఇఎఫ్) సీనియర్ ఉపాధ్యక్షులు సుకోమల్ సేన్ ప్రధానోపన్యాసం చేస్తూ, అసంఘటితంగా వున్న అనేకులైన పెన్షనర్లను ఒకే వేదికపైకి తెచ్చే కృషి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైందని ఆయన ఆల్ పెన్షనర్ల సంఘ నేతలను, కార్యకర్తలను అభినందించారు. అసాధారణ అధికారాలున్న ప్రభుత్వాలు అన్ని రంగాల ప్రజలను వేధిస్తున్నాయని, పెన్షన్‌ను తగ్గిస్తూ పోయి ఒక వయసు దాటాక మొత్తం పెన్షను ఎత్తివేసే దుర్మార్గమైన ఆలోచనలు కూడా చేస్తున్నాయని అన్నారు. పార్లమెంటు లోపల వామపక్షాలు, వెలుపల మన ఉద్యమాలతో ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నాం కనుకనే అప్పు డప్పుడైనా వెనక్కి తగ్గుతున్నాయని, బ్యాంకింగ్ రంగంలో సవరణలు చేయాలనుకున్నా చేయలేకపోయారన్నారు. 70 ఏళ్ళుదాటిన వారికి పెన్షను చెల్లించలేము అంటున్న మన పాలకులు ప్రతి సంవత్సరం వేలకోట్లలో పెట్టుబడి దారులకు ఆదాయపు పన్ను రాయితీ ఎందుకు కల్పిస్తున్నారో, ఏ ప్రయోజనాలను ఆశించో చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏ వర్గాలకు అనుకూలమో ఏ వర్గాలకు వ్యతిరేకమో గ్రహించాలన్నారు. వాల్‌స్ట్రీట్ ముట్టడి, యూరోపు పోరాటాలు సామ్రాజ్యవాదులకు వెన్నులో చలి పుట్టిస్తున్నాయని అన్నారు. పెన్షనర్ల జాతీయ సమన్వయ కమిటీ ప్రధానకార్యదర్శి కె.వ్యాస్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆరవ వేతన కమీషన్ వలన జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఎట్టి

పరిస్థితులలోనూ 50% పెన్షన్‌ను సాధించాలని, పిఎఫ్ఆర్‌డిఏ బిల్లులో ప్రస్తుత పెన్షను తగ్గదన్న గ్యారంటీ యివ్వాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసినా ప్రభుత్వం వినలేదన్నారు. కాబట్టి బిల్లుపై ప్రభుత్వ వాదనను మనం సమ్మొద్దు, ఉద్యమాలనే నమ్ముకోవాలని అన్నారు.

10వ తేదీన మహాసభల ప్రారంభంలో పతాకావిష్కరణలు చేశారు. జాతీయ పతాకాన్ని సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీరాములు, సంఘం పతాకాన్ని ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు విపిఆర్ పిళ్ళై ఆవిష్కరించారు. సంఘ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి కామ్రేడ్ లక్ష్మీ నారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘం ప్రధానకార్యదర్శి ఎం.ఎన్.రెడ్డి మహాసభకు స్వాగతం పలుకగా సంఘం అధ్యక్షులు చెరుకూరి సుభాష్‌చంద్రబోస్ అధ్యక్షత వహించారు. ఎం.ఎన్.రెడ్డి సంఘ కార్యాకలాపాల రిపోర్టును ప్రవేశపెట్టారు. రైల్వే ఉద్యోగుల సంఘం నాయకులు కె.ఎన్.కుట్టి ప్రారంభోప న్యాసం చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య సందేశం యిస్తూ వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలందించిన హేమా హేమీలయిన యింతమంది నాయకులు, పోరాట యోధులున్న ఈ సభలో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు. 'సంపాదించు, అనుభవించు, ఆనందించు' అనే ధోరణి సమాజంలో పెరిగిపోతున్నదని, ప్రశాంతంగా ఉండలేని పరిస్థితులు దాపురించాయని, సమిష్టి కుటుంబాల స్థానే వ్యష్టి కుటుంబాలు పెరగడంతో ఎవరు ఎవరినీ పట్టించుకునే స్థితి లేదనీ, ముఖ్యంగా వృద్ధుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటున్నదని, ఇటువంటి సమాజాన్ని మార్చవలసిన అవసరం ఉన్నదన్నారు. భారత దేశంలో ఉద్యోగుల, కార్మికుల ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా ఫిబ్రవరి 20,21 తేదీలలో దేశ వ్యాప్త సమ్మె జరుగబోతున్నదని, విజయవంతానికి సహకరించాలని ఆయన పెన్షనర్లను కోరారు. 2013 ఏప్రిల్ నుండి విద్యుత్ బిల్లులు పెరుగనున్నాయి, వాటికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనా, పోరాటాలకు తోడు నిలవండి అని అన్నారు. కా॥సుకోమల్‌సేన్, ఆర్.ఎల్.భట్టాచార్జీ, ఎస్.కె.వ్యాస్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కాన్ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి వి.నాగేశ్వర రావు, ఏపిఎన్‌జిఓ సంఘ ప్రధానకార్యదర్శి పి.అశోక్‌బాబు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ బిల్డర్, జనప్రియ సిండికేట్ చైర్మన్ కె. రవీందర్‌రెడ్డి, పబ్లిక్ సెక్టారు ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్ ఎం. జనార్ధన్‌రెడ్డి, హెచ్ఎంటి ఎంప్లాయీస్ యూనియన్ సీనియర్ నేత మోటూరు పూర్ణచంద్రరావు సభలో పాల్గొని సందేశాలు యిచ్చారు. నివేదికపై జరిగిన చర్చల్లో సత్తిరెడ్డి (నల్గొండ), పి.ఎన్.మూర్తి (హైదరాబాద్), పివిఎస్ఎల్ఎన్ శాస్త్రి (విశాఖ), సుబ్బారావు (ఆర్‌టిసి గుంటూరు), సుజావతి (హైదరాబాద్), ప్రేమ్‌కుమార్ (హైదరాబాద్), ఎస్.ఎన్.రెడ్డి (హైదరాబాద్ ఎల్‌బి నగర్), ఎస్.విజయకుమార్ (మహ బూబ్‌నగర్), అన్నాజీరావు (సర్వే ఆఫ్ ఇండియా హైదరా బాద్), కృష్ణారావు (విజయ నగరం), ఆర్. శ్రీరాములు (ఖమ్మం), సూర్య నారాయణ (వరంగల్లు) పాల్గొన్నారు.




**ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపిఆర్ఇఏ నూతన నాయకత్వం**

అధ్యక్షులు సిహెచ్.సుభాష్‌చంద్రబోస్, ప్రధానకార్యదర్శి ఎం.ఎన్.రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆర్. శ్రీరాములు (ఖమ్మం), వి.బంగారయ్య (నల్లగొండ), డిప్యూటీ ప్రధానకార్యదర్శులలో ఒకరుగా తూపురాణి సీతారాం (వరంగల్లు), కార్యదర్శులుగా మోతుకూరి నరహరి (హైదరాబాద్), వేణుశ్రీ (కరీంనగర్), కార్యవర్గ సభ్యులుగా సి.కమలకుమారి (ఆదిలాబాద్), ఎం.ఎన్.వసంతకుమార్ (వరంగల్లు) ఎన్నికయ్యారు.

నూతన నాయకత్వానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అభినందనలు తెలిపింది. ఉద్యోగానికే తప్ప, ఉద్యమానికి విరమణ ఉండదని నిరూపించుకున్న ఏపిఆర్ఇఏ నాయకత్వానికి యుటియఫ్ సదా అండగా నిలుస్తుందని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వరరావు తెలిపారు. ☯

కవిత

## మాధుర్యం

**డా॥బండారి సుజాత**
ధర్మసాగర్(మం)
వరంగల్ జిల్లా

అమ్మ అనే పిలుపులో అమృతమున్నది
నాన్న అనే పిలుపులో అనురాగమున్నది
అందమైన పిలుపును హేళన చేయకు
అవహేళన చేయకు
తెలుగు తనంలోని గొప్పతనం తెలుసుకో
తేనెలొలుకు పదాల తోనలు ఒలుచుకో
తీయతీయని పలుకుల తీరు తెలుసుకో
తెలుగు భాష మాధుర్యం భవితకిచ్చుకో
ఇతర భాషలన్నీ ఇష్టంగా నేర్చుకో
నీ భాష గొప్పతనం జగమంతా చాటుకో

కవిత

## నిత్య సత్యాలు

**ఎస్. వేణుశ్రీ**
కరీంనగర్

కం॥ పద్యమెపుడు గణములచే
హృద్యమవగును మరిపాట హృదిలో కదలన్
గద్యము నందరి మదిలో
ఉద్యమ బాటలో తెలుగుకు ఊపిరి పోయన్

కం॥ కులము కులమంచి మనుషులు
బలహీనమవగ మతమ్ము బాంబై ప్రేలెన్
ఇల మానవతను చాటగ
వలయు మతపు నాయకులును పంతం విడవన్

కం॥ జూదము లాడుచు తోడుగ
వేన చూపగ ధనమును వీడుచు మతిలో
వాదము లాడగ సమయము
రోదనతోడను గడచును రోజులు తరగన్

# కుటుంబ సంక్షేమ పథకం
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కె.ఎస్.ఎస్.ప్రసాద్
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి
తూర్పుగోదావరి జిల్లా

**తూ**ర్పుగోదావరి జిల్లా యుటియఫ్ కుటుంబ సంక్షేమ పథకం 18 సం॥లు పూర్తి చేసుకొని 19వ యేట అడుగిడిన సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలలో కుటుంబ సంక్షేమ పథకం ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. అమరజీవి అప్పారి వెంకటస్వామి ఆలోచనల కనుగుణంగా తూర్పుగోదావరి జిల్లా యుటియఫ్ కుటుంబ సంక్షేమ పథకం 1995 ఏప్రిల్ 1న ప్రారంభించబడింది. 4000వేల మంది సభ్యులను పథకంలో చేర్చుకోవాలని, మరణించిన ఉపాధ్యాయ కుటుంబానికి లక్షరూపాయలు సంఘీభావ విరాళం సంఘపరంగా అందివ్వాలనేది దీని లక్ష్యం. మొదట కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా, యుటియఫ్ కార్యకర్తల సంకల్పబలం పథకం నిర్విఘ్నంగా కొనసాగేందుకు తోడ్పడింది. ముఖ్యంగా జిల్లాలో ఈ పథకం వ్యవస్థాపకులు చిట్టిబాబు గారి సూచనలు, సలహాలు, నిరంతర పర్యవేక్షణ వల్ల ఈ పథకం ఉన్నత పథానికి చేరుకొంది. 4000 సభ్యత్వాన్ని అధిగమించి, 6300 చేర్చగలిగారు. లక్షరూపాయల సంఘీభావ విరాళాన్ని లక్షాయాభైవేల రూపాయలకు పెంచడం జరిగింది. ఈ పథకంలో ఇప్పటి వరకు 158 ఉపాధ్యాయ కుటుంబాలకు రూ. 1,18,88,875/-లు సంఘీభావ విరాళంగా చెల్లించడం జరిగింది. మొదటగా చేరిన 3486 మంది సభ్యులకు 50సం॥లపాటు సంఘీభావ విరాళాలు చెల్లించనక్కర లేకుండా రాయితీ ఇవ్వబడింది. ఇవికాక, సభ్యులందరికి ప్రతీ రెండేళ్లకొకసారి ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరుగుతున్నది. రిటైరు అయిన సభ్యులకు వారి డిపాజిట్ సొమ్ముతో బాటు, ఎంతమందికి వారు సంఘీభావ విరాళం చెల్లించారో, అంత మందిపై రూ. 10/- చొ॥న లెక్కించి బోనస్ ఇవ్వడం జరుగుతున్నది.

చనిపోయిన పథకం సభ్యుడి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలోపు సంఘపరంగా ఆదుకోవాలనేది ఈ పథకం ఆశయం. కుటుంబ పెన్షనుకు కూడా నోచుకోని సర్వీసుతో ఉపాధ్యాయుల మరణిస్తే, మనమిచ్చే విరాళమే ఆ కుటుంబాలకు ఆసరా అయింది. ముఖ్య కార్యకర్తలు కొందరు రోడ్డు ప్రమాదాలకు గురై ఆకస్మికంగా మరణిస్తే పథకమే ఆ కుటుంబాలను ఆదుకుంది. ముఖ్యంగా గడచిన 2,3ఏళ్ళుగా పథకం నడతను పరిశీలిస్తే పథకం సార్థకమయిందనే అభిప్రాయం కలుగుతున్నది. ఇటువంటి పథకాన్ని ప్రారంభించిన ఏప్రియల్ 1వ తేదీన ఆవిర్భావ దినోత్సవంగా జరపాలని, జిల్లా అంతటా ఒక పండుగ వాతావరణం సృష్టించాలని తూర్పుగోదావరి జిల్లా శాఖ నిర్ణయించింది. కాకినాడలో జరిగిన ఆవిర్భావ దినోత్సవంలో కుటుంబ సంక్షేమ పథకం గౌరవాధ్యక్షులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ "కుటుంబ సంక్షేమ పథకం యుటియఫ్ మానస పుత్రిక అని, దీన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని, రాబోయేకాలంలో మరింత అభివృద్ధి చేసి ఉపాధ్యాయ కుటుంబాలకు ఉపయోగపరచాలని" పిలుపునిచ్చారు. రావులపాలెంలో జరిగిన సమావేశంలో కుటుంబ సంక్షేమ పథకం అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ " ఈ పథక నిర్వహణలో కార్యకర్తలు అందించిన తోడ్పాటు మరవలేనిదని, ఈ పథకంలో సభ్యుల సంఖ్య మరింతగా పెంచి రెండులక్షలు, మూడులక్షలు విరాళం ఇవ్వగలిగేలా పథకాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రభాకర వర్మ రాయవరంలోనూ యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.సత్తిరాజు గొల్లప్రోలులోను, కుటుంబ సంక్షేమం ప్రధానకార్యదర్శి ఎస్.ఎస్.వి.చలపతి ప్రత్తిపాడులో నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ ఆవిర్భావదినోత్సవ వేడుకలు అన్ని మండలాలలో జరిగాయి. 2500పైగా సభ్యులు వేడుకలలో పాల్గొన్నారు. కేకులు కట్ చేశారు. మిఠాయిలు పంచుకున్నారు. ఆవిర్భావ దినోత్సవాలు ఒక పండుగలా జరిగాయి. ఈ సందర్భంగా డిఎస్సీ-2012 లో క్రొత్తగా చేరిన అనేకమంది ఉపాధ్యాయులు పథకంలో సభ్యులుగా చేరారు. సంక్షేమ పథకం మరింత అభివృద్ధి చెందాలని సభ్యులు ఆకాంక్షించారు.

**అమలాపురం :** అమలాపురం మండల, పట్టణ శాఖల సంయుక్త ఆధ్వర్యములో కుటుంబ సంక్షేమ పథకం ఆవిర్భావ దినోత్సవం ఏప్రియల్ 1వ దేతీన ఎంప్లాయీస్ హోమ్, అమలాపురం నందు మండల శాఖ అధ్యక్షులు గూటం ప్రసాదరావు, పట్టణ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి పి.యస్.శిరోమణి ల అధ్యక్ష వర్గం ఆధ్వర్యంలో జరిగింది. సీనియర్ నాయకులు అప్పారి ఉమామహేశ్వరరావు, కడలి సత్యనారాయణ, విప్పర్తి భానోజీరావులు పాల్గొని పథకం ఆవశ్యకతను వివరించారు. కుటుంబ సంక్షేమ మండల శాఖ కార్యదర్శి పితాని రమేష్, పట్టణ శాఖ బాధ్యులు పి.హెచ్.ప్రసాదవర్మలు నివేదికలు ప్రవేశపెట్టారు. అమలాపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి పెన్నాడ శ్రీనావాసరావు ఆహ్వానం పలుకగా, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

**అంబాజీపేట :** అంబాజీపేట మండల శాఖ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ పథకం ఆవిర్భావ దినోత్సవం ఏప్రియల్ 1వతేదీన మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంబాజీపేట (మెయిన్) నందు మండల శాఖ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి టి.కామేశ్వరరావు, సీనియర్ నాయకులు యం.రాంబాబు, మండల శాఖ బాధ్యులు బి.లక్ష్మీపతి, జి.వీరమణ, జె.ఆర్.యస్.బదరినారాయణ, పి.సత్యనారాయణమ్మ, సి.హెచ్.లోకేశ్వరరావు, పి.నారాయణమూర్తి పాల్గొన్నారు. కుటుంబ సంక్షేమ పథకం శాఖ కార్యరద్శి పి.నారాయణమూర్తి నివేదిక ప్రవేశపెట్టారు. పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు కొనసాగుతున్న యం.పుల్లయ్యశెట్టి, జె.ఆర్.యస్.బదరీ నారాయణలకు, మెమెంటోలను అందజేశారు. తదుపరి జరిగిన లక్కీడీప్ కార్యక్రమములో

# ఐక్య ఉపాధ్యాయ కథలు - కవితలు పోటీ - 2013

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 13వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని 'ఐక్య ఉపాధ్యాయ' పత్రిక కథలు - కవితలు పోటీని నిర్వహించింది. పత్రిక పిలుపునందుకున్న ఉద్యమ అభిమానులు, కవులు, కథకులు అనేకులు స్పందించి తమ రచనలను పంపించారు. రచయితలందరికీ ఐక్య ఉపాధ్యాయ ధన్యవదములు తెలుపుతున్నది. 2013 ఏప్రిల్ 27-29 తేదీల్లో తిరుపతిలో రాష్ట్ర మహాసభల్లో విజేతలకు బహుమతి ప్రదానం వుంటుంది. పోటీకి అందిన రచనలన్నింటిని న్యాయ నిర్ణేతల కమిటీ పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కెటాయించింది. ఆ వివరాలను క్రింద పొందుపరుస్తున్నాము. మరికొన్ని సాధారణ ప్రచురణకు ఎంపికయ్యాయి. వాటి వివరాలు వచ్చేనెల పత్రికలో ప్రచురిస్తాము. ఎంపికయిన కథలు, కవితలు మే నెల నుండి ఐక్య ఉపాధ్యాయలో వరుసగా ప్రచురిస్తాము.

**కథలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. ప్రథమ బహుమతి | మ్యాజిక్ తెచ్చిన మార్పు | రచన : **శ్రీ సంపటం దుర్గా ప్రసాదరావు,** ఖమ్మం | ₹ | **5000/-** |
| 2. ద్వితీయ బహుమతి | వీడిన మబ్బులు | రచన : **శ్రీ పి.గోపీనాథ్,** నెల్లూరు | ₹ | **4000/-** |
| 3. తృతీయ బహుమతి | కనువిప్పు | రచన : **శ్రీమతి సిహెచ్.వి.మానస,** విజయవాడ | ₹ | **3000/-** |
| 4. కన్సోలేషన్ బహుమతి | శభాష్.... పని మనిషీ | రచన : **శ్రీ ఎస్.కె.నాగేశ్వరరావు,** పశ్చిమగోదావరి | ₹ | **2000/-** |

**కవితలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. ప్రథమ బహుమతి | దెయ్యం చెట్టు | రచన : శ్రీ **గోలకోటి శ్రీనివాస్,** తూర్పుగోదావరి | ₹ | **1000/-** |
| 2. ద్వితీయ బహుమతి | తిరుగుబాటు బావుటా | రచన : శ్రీ **పురుమళ్ల సునంద,**ఖమ్మం | ₹ | **750/-** |
| 3. తృతీయ బహుమతి | మనుగడ ప్రశ్నార్థకమైన వేళ | రచన : శ్రీ **సాహిత్య ప్రకాశ్,** హైదరాబాద్ | ₹ | **500/-** |
| 4. కన్సోలేషన్ బహుమతి | బ్యానర్ | రచన : శ్రీ **సింహాద్రి పద్మ,** దివిసీమ | ₹ | **500/-** |

**- సంపాదకవర్గం**

# ఫెయిల్యూర్ స్టోరీగా మిగిలిన ఏకసభ్య కమీషన్

తొమ్మిదో వేతన సవరణల్లోని అసంబద్ధతలను సరిచేయటానికి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్ఎం గోనెల నేతృత్వంలో నియమించిన ఏకసభ్య కమీషన్ ఫెయిల్యూర్ స్టోరీగా మిగిలి పోయిందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ, ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిఓ నం.142; తేది.07.03.2012 ద్వారా నియామకం అయిన యీ కమిటీ గడువు మార్చి 10తో ముగిసింది. కానీ నివేదిక మాత్రం యివ్వలేకపోయింది. వివిధ సంఘాలు, వ్యక్తులు యిచ్చిన మొత్తం 326 రకాల ప్రతిపాదనల్లో కేవలం 96 రకాల ప్రతిపాదనలను మాత్రమే కమీషన్ పరిశీలించగలిగింది. మిగిలినవన్నీ పెండింగ్‌లోనే వున్నాయి. ఇందుకోసం గడువు పెంచాలనే కమీషన్ అభ్యర్ధనను ప్రభుత్వం అంగీకరించలేదు. అందువలన పూర్తి నివేదిక యివ్వలేకపోతున్నామని, స్టేటస్ రిపోర్ట్ మాత్రమే యిస్తున్నామని కమీషన్ అధికారులు తమ నిస్సహాయత వ్యక్తం చేశారు. ఏడాది కాలం గడువు యిచ్చినా ఎందుకు నివేదిక తయారు కాలేదని యుటియఫ్ ప్రశ్నించగా తమ కమీషనర్ సకాలంలో పనిలోకి వచ్చేదానికి ప్రభుత్వమే అవకాశం యివ్వలేదని, 3నెలలపాటు సిబ్బందిని, వసతిని కూడా సమకూర్చలేదని పేర్కొన్నారు. కాలయాపనకే ప్రభుత్వం కమీషన్‌లు నియమిస్తుందనే అపవాదుని ప్రభుత్వం నిజం చేసింది. ఈ కమీషన్ వుందనే వంకతో 10వ పీఆర్‌సీ నియమించకుండా కాలహరణం చేసింది. ఏక సభ్య కమీషన్ పరిశీలించలేక అసంపూర్ణంగా మిగిల్చిన పనిని 10వ పీఆర్‌సీకి అప్పగిస్తున్నారు. ఆ కమీషన్ ఏం చేస్తుందో వేచి చూడాల్సిందే మొత్తం మీద 9వ వేతన సంఘం సిఫార్సుల్లోని అసంబద్ధలను పరిశీలించాల్సిన ఆర్ఎం గోనెల ఏకసభ్య కమీషన్ ఫెయిల్యూర్ స్టోరీగా మిగిలిపోయింది. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని యుటియఫ్ స్పష్టం చేసింది.

**కుటుంబ సంక్షేమ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడకలు**

శుభాకర్, పి.ఏడుకొండలు, పి.ప్రభాకరరావులు బహుమతులను గెలుచుకున్నారు.

**అయినవిల్లి :** అయినవిల్లి మండల శాఖ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ పథకం ఆవిర్భావ దినోత్సవం ఏప్రియల్ 1తేదీన మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముక్తేశ్వరం నందు ఏప్రియల్ 1తేదీన మండల శాఖ అధ్యక్షులు బి.బాలాస్వామి అధ్యక్షతన జరిగింది. కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ పెంకె వెంకటేశ్వరరావు, మండల శాఖ బాధ్యులు బి.శ్రీనివాస్, యం.రామకృష్ణ పాల్గొన్నారు. కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి బైరిశెట్టి శ్రీనివాసరావు నివేదికను ప్రవేశపెట్టారు.

**ఉప్పలగుప్తం :** ఉప్పలగుప్తం మండల శాఖ ఆధ్వర్యములో కుటుంబ సంక్షేమ పథకం ఆవిర్భావ దినోత్సవం ఏప్రియల్ 1వ ఏదీన ఎంప్లాయీస్ హోమ్, అమలాపురం నందు మండల శాఖ అధ్యక్షులు బనవా శివానంద్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి యం.టి.వి.ఎ.యస్.సుబ్బారావు, మండల శా ప్రధాన కార్యదర్శి బి.బి.ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు. కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి బద్రి శ్రీనివాసరావు నివేదికను ప్రవేశపెట్టారు.

**అల్లవరం :** అల్లవరం మండల శాఖ ఆధ్వర్యములో కుటుంబ సంక్షేమ పథకం ఆవిర్భావ దినోత్సవం ఏప్రియల్ 1వతేదీన ఎంప్లాయీస్ హోమ్, అమలాపురం నందు మండల శాఖ అధ్యక్షులు బొల్లం ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.ఎన్.వెంకటేశ్వరరావు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి అప్పారి త్రిమూర్తులు, బాధ్యులు యు.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి కె.టి.జె.మోహనరావు నివేదికను ప్రవేశపెట్టారు.

# పాకిస్తాన్‌లో ప్రతినిత్యం ఉపాధ్యాయులపై దాడులు

పాకిస్తాన్‌లో పాఠశాలలపైనా, ఉపాధ్యాయులపైనా, బాలికలపైనా దాడులు నిత్యకృత్యమైనాయి. 2012 అక్టోబర్‌లో విద్యాహక్కు రక్షణ కార్యకర్త మలాలా యూసఫ్ జాయ్‌పై తాలిబన్లు దాడి చేసినది మొదలు దాడుల పరంపర కొనసాగుతూనే ఉన్నది. మతోన్మాదులు, ఉగ్రవాదులు ప్రధానంగా బాలికా విద్యాహక్కుపై తరచుగా దాడులు చేస్తుండడం గమనించాల్సిన అంశంగా పరిశీలకులు భావిస్తున్నారు.

పాకిస్తాన్‌లో చాల్ట్‌కి సమీపంలో రెహబట్ గ్రామంలో బల్దియా టౌన్ స్కూల్‌లో పరీక్షా ఫలితాలు వెల్లడించేందుకు ఉపాధ్యాయులు తమ ఫలితాలు తెలుసుకునేందుకు విద్యార్థులు పాఠశాల ఆవరణకు చేరుకున్నారు. అకస్మాత్తుగా గ్రెనేడ్లు ప్రయోగించబడినాయి. ప్రిన్సిపాల్ అబ్దుల్ రషీద్ అక్కడిక్కడే మృతి చెందగా ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్నారు. నిందితులను తాలిబన్లుగా అనుమానిస్తున్నారు. తాలిబన్లలో ఒక వర్గం వారు బాలికా విద్య కొనసాగింపును తీవ్రంగా వ్యతిరేకిస్తూ విధ్వంసం సృష్టించి ఉపాధ్యాయులను, విద్యార్థులను భయభ్రాంతులను చేస్తున్నారు. ఈ హింసాకాండ గిరిజన ప్రాంతాల నుండి ప్రారంభమై ప్రస్తుతం పెద్ద నగరాలకు, దేశ రాజధాని కరాచికి సైతం విస్తరించింది. ఈ ఘటనకు వారం రోజులు ముందు గిరిజన ప్రాంతమైన ఖైబర్‌లో షహనాజ్ నాజిల్ అనే 41 సంIIల ఉపాధ్యాయినిని ఆమె పిల్లలముందే, తాను పనిచేస్తున్న పాఠశాల సమీపంలోనే అతిదారుణంగా కాల్చిచంపారు. వరుస దాడులతో తాలిబన్లు బెదిరిస్తున్నప్పటికిని జంకకుండా బాలికలందరికీ విద్యనందించేందుకు ఉపాధ్యాయులు, విద్యానార్జం చేందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరింత పట్టుదలతో దాడులను ఎదుర్కొంటున్నారు.

షహనాజ్ అలీ హత్యపై ఐరాస కార్యదర్శి బాన్‌కీ మూన్ తీవ్రంగా స్పందించారు. బాలికల హక్కుల రక్షణకు, విద్యార్జనకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందజేస్తామని ఆయన ప్రకటించారు.

**పాకిస్తాన్ ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి :** గత అక్టోబరు మాసంలో తాలిబన్ల చేత గాయపడిన మలాలా యుసఫ్ జాయ్ ఘటన అనంతరం ముఫై లక్షలమంది సంతకాలతో ప్రభుత్వానికి ఒక మెమోరాండం సమర్పించారు. బాలికలకు ఉచిత విద్య, స్కాలర్ షిప్పులు అందజేయాలని, బాలికా విద్య కొనసాగింపుకు తగు భద్రతా చర్యలు చేపట్టాలని వారు చేస్తున్న డిమాండ్, అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిడితో పాకిస్తాన్ ప్రభుత్వం వారి డిమాండ్లను అంగీకరించింది. అలాగే పాఠశాలల వద్ద బాలికలకు, ఉపాధ్యాయులకు అవసరమైన రక్షణా చర్యలను చేపట్టేందుకు కృషి చేస్తున్నది.

తమపై హింసకు వ్యతిరేకంగా పాకిస్తాన్ ఉపాధ్యాయ సంఘాలు, కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడుతూనే అంతర్జాతీయ కార్మిక సంఘాల కాన్ఫెడరేషన్ సహకారాన్ని కోరుతున్నారు.

# అమెరికా టీచర్స్ యూనియన్ అధ్యక్షురాలి అరెస్టు

అమెరికాలో రెండవ అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం (ఏఎఫ్‌టి) అధ్యక్షురాలైన రాండీ వెన్‌గార్టిన్‌ను పోలీసులు మార్చి 7వ తేదీన అరెస్టు చేశారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న పబ్లిక్ స్కూళ్ళను ప్రభుత్వం దశలవారీగా మూసివేస్తున్నందుకు నిరసనగా అమెరికా అంతటా ఉపాధ్యాయులు ఉద్యమిస్తున్నారు. టెక్సాస్, షికాగో, మిచిగాన్, డెట్రాయిట్‌లో తాజాగా ఫిలడెల్ఫియాలో స్కూళ్ళను మూసివేసేందుకు అధికారులు నిర్ణయించడంతో ఏఎఫ్‌టి నిరసన కార్యక్రమాలను చేపట్టింది. ఈ నిరసనకు నాయకత్వం వహించిన సంఘ అధ్యక్షురాలితో పాటు మరో పద్దెనిమిదిమంది టీచర్లను ఫిలడెల్ఫియాలో అరెస్టు చేశారు.

అమెరికాలో పబ్లిక్ స్కూళ్ళ మూసివేత ఒక పథకం ప్రకారం జరుగుతున్నది. అందరికీ చదువు చెప్పించడం ప్రభుత్వ బాధ్యత కాదంటున్న రిపబ్లికన్ల వాదనే అక్కడ అమలవుతున్నది. 2002లో న్యూయార్కు మేయర్‌గా మైఖేల్ బ్లూమ్‌బర్గ్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 140 పబ్లిక్ స్కూళ్ళు మూతపడ్డాయి. 672మంది టీచర్లను తొలగించారు. మూతపడడం అంటే వాటిని చార్టర్ స్కూల్సుగా మార్చి ప్రైవేట్ యాజమాన్యాలకు అప్పజెప్పడం అన్న మాట. భవనాలు ప్రభుత్వానివి తప్ప ఇక ఏ విధమైన నియంత్రణా, హక్కు వీటిపై ప్రభుత్వానికుండదు. ఆ విధంగా తన బాధ్యతల నుండి అమెరికా ప్రభుత్వం తప్పుకుంటున్న తీరుకు ఇది నిదర్శనం.

షికాగోలో మేయర్ రైమ్ ఇమ్మాన్యుయేలు 80 స్కూళ్ళ వరకు మూసి వేస్తామని ప్రకటించారు. పాఠశాలల మూసివేతలంటే పౌర హక్కులను ఉల్లంఘించడమేనని, దీనివల్ల ఆఫ్రో అమెరికన్ వెనుకబడిన వర్గాల వారి హక్కులను కాలరాయడమేనని తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల వారు విమర్శిస్తున్నారు.

ఫిలడెల్ఫియాలో మార్చి 5వ తేదీన స్కూల్ రిఫార్మ్ కమిటీ (ఎస్ఆర్‌సి) నాలుగు స్కూళ్లను మూసివేస్తూ మరో 23 స్కూళ్ళను మూసివేయడానికి సిద్ధం అవుతున్నట్లు, మూసివేత బాధాకరమైనప్పటికి తప్పడం లేదనీ, ఎన్‌రోల్‌మెంట్ తగ్గడం, విద్యార్థుల్లో స్థాయి తగ్గిపోతుండడంతో ప్రత్యమ్నాయం కొరకు చర్యలు చేపట్టవలసి వచ్చిందని కమిటీ చైర్మన్ రామోస్ చెప్పడం బూటకమని రాండీ వెంగార్టిన్ విమర్శించారు. కమీషన్ సమావేశం వెలుపల వెంగార్టిన్ మాట్లాడుతూ పాఠశాలలను పటిష్టం చేయాలి. మూసివేయవద్దు, కోతల వెంట కోతలతో విద్యార్థులు ఇప్పటికే తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ఈ స్థితే కొనసాగితే వాల్‌స్ట్రీట్ పరిస్థితి ఏర్పడుతుందని ఆమె అధికారులను హెచ్చరించారు. అరెస్టు నుండి బయటికి వచ్చిన అనంతరం వెన్‌గార్టిన్ తన ట్విట్టర్‌లో ఇలా పేర్కొన్నారు. "అమెరికాలోనూ ఫిలడెల్ఫియాలోనూ పిల్లలందరికీ మెరుగైన ప్రభుత్వ విద్య అందేందుకు గాను శ్రేష్టమైన పబ్లిక్ స్కూళ్ళను రక్షించుకోవడం, పటిష్ట పరచుకోవడం కొరకు మన పోరాటం కొనసాగుతుంటుంది".

# ప్రభుత్వ విద్యతోనే ఉపాధ్యాయులకు మనుగడ

## అప్పారి స్మారకోపన్యాసంలో వక్తలు





అప్పారి వెంకటస్వామి

అప్పారి వెంకటస్వామి 12వ వర్ధంతిని పురస్కరించుకొని మార్చి 27న విజయనగరం జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి స్మారకోపన్యాస సభ నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులను, వక్తలకు స్వాగతం పలికారు. అప్పారి జీవిత విశేషాలను, ఉద్యమ కర్తవ్య దీక్షను సభకు పరిచయం చేశారు.

అనంతరం అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి స్మారకోపన్యాస వక్త డా॥వి.బాలమోహనదాసు, ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు కె.విజయగౌరి, కె.ఎస్.ఎస్. ప్రసాద్, అప్పారి సహచరులు, ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టి బాబు, జి.పుల్లయ్య తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

అనంతరం నారాయణ మాట్లాడుతూ ఏవిఎస్ ఆశయాల కొనసాగిం పుకై అంకితభావంతో పని చేయాలని, ప్రైవేట్ విద్యకు ప్రాధాన్యతనిచ్చే పాలకుల చెరనుండి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసుకోవాల్సిన కర్తవ్యం మన సంఘంపై ఉందన్నారు. అందుకోసమే ఏవిఎస్ స్మారకోపన్యాసంలో "మెరుగైన విద్య-ఉపాధ్యాయులు" అనే అంశాన్ని ఎన్నుకున్నామన్నారు.

**మెరుగైన విద్య – ఉపాధ్యాయులు** అనే అంశంపై ముఖ్య వక్త నాగార్జున విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి డా॥ వి.బాలమోహనదాసు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమతుల్యత పరిస్థితులను సరి చేసేందుకు ఉపాధ్యాయులు నడుంకట్టాలన్నారు. ఈనాటి సమాజంలో విద్యారంగంలో వస్తున్న అనేక మార్పులను ఆకళింపు చేసుకొని సరైన మార్గాన్ని సమాజానికి చూపాలన్నారు. చరిత్రలో అటువంటి విజయాల వెనుక ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషించారని అన్నారు. ఉపాధ్యాయుడు ప్రధానంగా తన కుటుంబంకంటే మిన్నగా వృత్తిని ప్రేమించాలన్నారు. విద్యారంగంలో నాణ్యమైన విద్య నేడు ప్రధాన డిమాండ్‌గా మారిందన్నారు. నోట్స్ రాసుకొని విద్యార్థులకు ఇవ్వడం కాకుండా సృజనాత్మకతతో తరగతి గది జీవించాలని అన్నారు. సాంకేతికతను వినియోగించినా దానికి బానిస కాకూడదని అన్నారు. ఉపాధ్యాయుల్లో 25 రకాల ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. ఒక్కొక్క రకం ఉపాధ్యాయుని లక్షణాలను వివరించారు. ఉపాధ్యాయుల్లో చెడు లక్షణాలు ప్రభుత్వాలకు ఊతమిస్తున్నాయన్నారు. అన్నింటికి మించి ప్రైవేట్ పాఠశాలలు మూత పడే దిశగా ఉపాధ్యాయుల కృషి ఉండాలన్నారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఉండవలసిన సుగుణాలను తెలియచేశారు. ఉంటే సరిగాదు ఆచరణలో పెట్టాలన్నారు. (1) ఉపాధ్యాయులు ప్రసన్నంగా ఉండాలి. (2) తనశక్తి తాను తెలుసుకోవాలి. (3) విజ్ఞానం, జ్ఞానం సంపాదించుకోవాలి. (4) ఉమ్మడి విజ్ఞానం తెలుసుకోవాలి. (5) నిరంతర విద్యార్థిగా ఉండాలి. (6) ఉపాధ్యాయుని ఇల్లు గ్రంథాలయం కావాలి. (7) ప్రతి టీచర్ వద్ద 150 పుస్తకాలు వుండాలి. (8) దయాగుణం, సహనం, స్నేహశీలత ముఖ్యం. (9) మానవత, సంఘ నాయకత్వం అవసరం (10) చతురత, దూరదృష్టి, నిజాయితీ, ఉత్సుకత, నూతనత్వం, సృజనాత్మకత ఉండాలి (11) పరిశోధన, వాక్పటిమ కలిగి ఉండాలి. (12) విద్యార్థులకు అందుబాటులో ఉండి తల్లిదండ్రులను మరిపించాలి.

ఇటువంటి అంశాలకు ఆటంకంగా ఉండే ఏ విధానాన్ని అయినా ఎదిరించాలి. పాలకుల ఆర్థిక విధానాల్లో భాగంగా వచ్చే సంస్కరణలనూ తిప్పికొట్టాలి. ఆ రకమైన మార్గదర్శకత్వాన్ని యుటియఫ్ సంఘానికి చూపిన అమరజీవి అప్పారి ఆశయాల మార్గంలో ఉపాధ్యాయులు నడవాలని కోరుతూ, అటువంటి మహనీయుని స్మారకోపన్యాసానికి అవకాశం దొరికినందుకు గర్వపడుతున్నానని అన్నారు.

**ఉపాధ్యాయుల ఐక్యత అవసరం** ఉపాధ్యాయ సంఘాల ఐక్యతను విచ్ఛిన్నం చేసిన పాలకులకు మరల ఐక్య ఉద్యమాలతోనే సమాధానం చెప్పాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్. శర్మ అన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడుకుంటేనే ఉపాధ్యాయులకు మనుగడ ఉందని అన్నారు. ఆర్‌టిసి, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి వంటి సంస్థలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు చేసిన పోరాటాలు ఉపాధ్యాయులకు స్ఫూర్తి కావాలన్నారు. విద్యారంగంలో విశాల ప్రయోజనాలకు, పరిరక్షణ ఉద్యమాలకు పూనుకోవాలని, అదే అప్పారికి నిజమైన నివాళలని అన్నారు. పిల్లలులేని పాఠశాలలు ఎందుకు ఉన్నాయి? క్రమబద్ధీకరణ ఎందుకు చేస్తున్నార నేది యుటియఫ్ పరిశోధన చేయాలని అన్నారు.

అనంతరం వి.బాలమోహనదాసును సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.రాము, కె.శేషగిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. మురళి, శ్రీకాకుళం అధ్యక్షులు జి.గిరిధర్, ప్రధానకార్యదర్శి సిహెచ్. రవీంద్ర, విశాఖ అధ్యక్షులు జాజులు, ప్రధానకార్యదర్శి ప్రసాద్‌లతో పాటు మహిళా నాయకులు కె.విజయగౌరి, అరుణకుమారి, నాగమణి, నిర్మల, పార్వతి, ధనలక్ష్మిలు, తూర్పుగోదావరి, విజయనగరం,

శ్రీకాకుళం, విశాఖ జిల్లాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దాదాపు 930మందికిపైబడి పాల్గొన్న ఈ సభ ఉత్తరాంధ్ర జిల్లా ఉద్యమానికి చైతన్యాన్ని, ఉత్సాహాన్ని యిచ్చింది. సదస్సు నిర్వహణలో విజయనగరం జిల్లాశాఖ కృషిని యుటియఫ్ రాష్ట్ర కమిటీ అభినందించింది.

**ఏవిఎస్ రాష్ట్ర స్థాయి స్మారకోపన్యాసానికి సన్నాహాలు** విజయనగరం యుటియఫ్ జిల్లా కమిటీ, ఏవిఎస్ స్మారకోపన్యాసం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా జరిపేదానికి అహర్నిశలు శక్తివంచనలేకుండా కృషి చేశారు. జిల్లాలో ఉన్న అన్ని మేనేజ్‌మెంట్లలో పనిచేస్తున్న టీచర్లందరికీ ఏవిఎస్ గురించి తెలియ చేయడానికి 10వేల కరపత్రాలు ముద్రించి పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక ప్రత్యేక లేఖను పంపారు. స్మారకోపన్యాసం జయప్రదానికి 1000 వాల్ పోస్టర్లను ముద్రించారు. 20 కేంద్రాలలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయుల హాజరుకు ప్రచారాన్ని ముమ్మరంగా జరిపారు. రాష్ట్ర కార్యదర్శి కె.విజయగౌరితోపాటు జిల్లా ఆఫీస్ బేరర్లు 10 రోజుల పాటు సన్నాహాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మండల / పట్టణాలలో వర్థంతి సభలు** యుటియఫ్ వ్యవస్థాపకులు కా॥ అప్పారి వెంకటస్వామి వర్థంతి సభలను విజయనగరం జిల్లాలో విస్తారంగా నిర్వహించారు. గజపతి నగరం, పార్వతీపురం, బొబ్బిలి, మక్కువ, రామభద్రపురం, మెరక ముడిదాం, పూసపాటిరేగ తదితర మండల కేంద్రాలలో మార్చి 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగాయి. అన్నిచోట్ల వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గజపతి నగరంలో ఉప విద్యాశాఖాధికారి జార్జి ఎబినైజర్, బొబ్బిలి, రామభద్రపురం, పూసపాటి రేగలలో రాష్ట్ర కార్యదర్శి కె.విజయగౌరి, పార్వతీపురంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.మురళీమోహన్, విజయనగరంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, అధ్యక్షులు డి.రాము, ప్రధానకార్యదర్శి కె.శేషగిరి, ఎం.అప్పలనాయుడు, టి.రమేష్, ఎన్.శ్రీరాములు, పి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

**అమలాపురం :** అమలాపురం మండల, పట్టణ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అమరజీవి అప్పారి వెంకటస్వామి మరియు వత్సవాయి సూర్యనారాయణరాజుల వర్థంతి సభలు ఎంప్లాయీస్ హోమ్, అమలాపురం నందు మార్చి 23వ తేదీన జరిగాయి. ఈ వర్థంతి సభలకు అధ్యక్ష వర్గంగా మండల శాఖ అధ్యక్షులు గూటం ప్రసాదరావు, పట్టణ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి పి.యస్.శిరోమణి వ్యవహరించారు. సీనియర్ నాయకులు అప్పారి ఉమామహేశ్వరరావు, కడలి సత్యనారాయణ, సి.హెచ్. చిరంజీవి, పఠాన్ ఇబ్రహీం ఖాన్, జిల్లా బాధ్యులు యం.వెంకటేశ్వరరావు, టి.కామేశ్వరరావులు హాజరైనారు. అమలాపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి పెన్నాడ శ్రీనివాసరావు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, బి.ఎన్.వెంకటేశ్వరరావు, బి.రామకృష్ణ, పి.హెచ్.ప్రసదవర్మ, పి.రమేష్ మూర్తి, విశ్వప్రసాద్, సాల్మన్ రాజు మొదలగువారు నేతృత్వం వహించారు.

**అంబాజీపేట :** అంబాజీపేట మండల శాఖ ఆధ్వర్యంలో అమరజీవి అప్పారి వెంకటస్వామి మరియు వత్సవాయి సూర్యనారాయణరాజుల వర్థంతి సభ మండల శాఖ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి టి.కామేశ్వరారవు, సీనియర్ నాయకులు యం.రాంబాబ్, మండల శాఖ బాధ్యులు జి.వి.రమణ, జె.ఆర్.యస్. బదరీనారాయణ, పి.సత్యనారాయణమ్మ, సి.హెచ్.లోకేశ్వరరావు, పి.నారాయణమూర్తి పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

**అయినవిల్లి :** అయినవిల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అమరజీవి అప్పారి వెంకటస్వామి మరియు వత్సవాయి సూర్యనారాయణరాజుల వర్థంతి సభ ముక్తేశ్వరం నందు మార్చి 6వతేదీన మండల శాఖ అధ్యక్షులు బి.బాలస్వామి అధ్యక్షతన జరిగాయి. జిల్లా కార్యదర్శులు యం.టి.వి.ఎ.యస్.సుబ్బారావు, టి.కామేశ్వరరావు, సీనియర్ నాయకులు పి.వి.సూర్యనారాయణ, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ పెంకే వెంకటేశ్వరరావులు అమరజీవులకు ఘనంగా నివాళలర్పించారు. బి.శ్రీనివాస్, యం.రామకృష్ణ, యస్.సరోజినిదేవి, యు.ప్రసాదరావు, పుల్లేష్, బంగార్రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

## రాజానగరంలో ఏవిఎస్, విఎస్ఆర్ వర్థంతి సభ

అమరజీవులు అప్పారి వెంకటస్వామి మరియు వత్సవాయి సూర్యనారాయణ రాజుల వర్థంతి సభ మార్చి 24న రాజానగరం మండలం లాలా చెరువులో యుటియఫ్ తూ॥గో॥జిల్లా శాఖ నిర్వహించింది. ముందుగా వెంకటస్వామి చిత్రపటానికి యుటియఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పి.బి.ముత్తారావు, సూర్యనారాయణరాజు చిత్రపటానికి జిల్లా మాజీ అధ్యక్షులు కె.బ్రహ్మాజీరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏవిఎస్, విఎస్ఆర్ స్ఫూర్తితో కార్యకర్తలు యుటియఫ్‌ను ముందుకు కొనిపోవాలని ఎమ్మెల్సీ జార్జివిక్టర్ అన్నారు. సభకు అధ్యక్షత వహించిన మాజీ రాష్ట్ర కార్యదర్శి జి.చిట్టిబాబు మాట్లాడుతూ యుటియఫ్ ఉద్యమ నిర్మాణానికి వెంకటస్మామి, సూర్యనారాయణ రాజుగార్లు చేసిన కృషిని వివరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇద్దరు నాయకులు జిల్లా ఉద్యమ నిర్మాతలుగా యుటియఫ్‌కు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారని, అటువంటి నాయకులు ఒరవడిని అందిపుచ్చుకోవాలని ఉద్భోధించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్నా డా॥ఎం.గేయానంద్ “సంస్కరణలు – ఉద్యమాలు” అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిపై, జరుతుగున్న ఉద్యమాలకు, పోరాటాలకు ఉపాధ్యాయుల మద్దతు పలకాల్సిన ఆవశ్యకత గురించి తెలియచేసారు. ఈ సభకు సుమారు 700 మంది హాజరయ్యారు ఈ సభలో సీనియర్ నాయకులు పి.పుల్లయ్య, బి.లచ్చారావు, పి.జానకిరామ్, కె.వీరభద్రరావు, సిహెచ్.సత్యనారాయణ రాజు యుటియఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.ప్రభాకరవర్మ, కె.సత్తిరాజు, రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. రాజానగరం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.తాతారావు, సిహెచ్.దయానిధి, జిల్లా కార్యదర్శి ఏ.షరీఫ్‌ల నాయకత్వంలో ఆతిధ్యంమిచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కర్నూలు

కర్నూలు జిల్లాలో మార్చి 21 నుండి 31 వరకు 25 మండలాలలో అమరజీవి అప్పారి వెంటకస్వామి వర్థంతి సభలు జరిగాయి. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా నాయకులు డి.రామశేషయ్య, కె. సురేష్ కుమార్, ఎన్.నరసింహుడు, ప్రతాప్, జయరాజు, లక్ష్మయ్య, మాణిక్యం శెట్టి, సుబ్బరాయుడు, ఎన్.ఎస్.బాబు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు వివిధ మండలాల్లో పాల్గొని సమస్యల పరిష్కారానికి సామాజిక స్పృహతో సమరశీల పోరాటాలు చేయడమే ఏవిఎస్‌కు ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. **(తరువాయి 22వ పేజీలో)**

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : సిహెచ్. రవి, ప్రధాన సంపాదకులు
mail : ikyopadhyaya@gmail.com

ప్రశ్న : **నా అసలు పుట్టిన తేది.31.10.1980. కాని ఎస్ఎస్‌సి మెమోలో తేది.03.05.1979గా నమోదైన కారణంగా ఎస్ఆర్‌లో కూడా అదే రికార్డయ్యింది. ఈ కారణంగా 1 1/2 సం॥ సర్వీసు కోల్పోతున్నాను. ఇప్పుడు నా పుట్టిన తేదీని సవరించుకోనే అవకాశం ఉందా?**

**- ఎం.ప్రసాదరావు**, ఖమ్మం (రూ), ఖమ్మం జిల్లా

జవాబు : లేదు. ఎ.పి.పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (రికార్డింగ్ అండ్ ఆల్టరేషన్ ఆఫ్ డేట్ ఆఫ్ బర్త్) రూల్స్ 1984 జిఓ ఎంఎస్ నం.165 ఆర్థిక & ప్రణాళిక శాఖ తేది.21.04.1984 మరియు జిఓ ఎంఎస్ నం.94 ఆర్థిక & ప్రణాళిక తేది.15.03.1994ల ప్రకారం సర్వీసులో చేరిన అనంతరం పుట్టిన తేదీ మార్పుకు సాధారణ పరిస్థితులలో అవకాశం లేదు.

ప్రశ్న : **ఇన్-కం-టాక్స్ మినహాయింపులో పిల్లల ట్యూషన్ ఫీజుకు పరిమితి ఉందా? ఏ తరగతి నుండి మినహాయింపు లభిస్తుంది?**

**(ii) ₹ 20,000/- దాటిన మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను ఆదాయంగా చూపించవలసి వుంటుందా?**

**- కె.ఖాజాహుస్సేన్**, సంజామల, కర్నూలు జిల్లా

జవాబు : ఇన్-కం-టాక్స్ యాక్ట్‌లోని సెక్షన్ 80సి ప్రకారం పొదుపు మొత్తాలు, పిల్లల ట్యూషన్ ఫీజులు కలిపి గరిష్టంగా లక్ష రూపాయల వరకు ఆదాయపన్ను మినహాయింపు వర్తిస్తుంది. పాఠశాల నుండి యూనివర్శిటీ స్థాయి వరకు ఇరువురు పిల్లల ట్యూషన్ ఫీజుకు ఈ మినహాయింపు వర్తిస్తుంది.

(ii) మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను ఆదాయంగా చూపించాల్సిన అవసరం లేదు.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయుడు కోర్టు కేసు కారణంగా 110 రోజులు సస్పెన్షన్‌లో ఉన్నారు. సదరు కేసు డిస్మిస్ అయిన కారణంగా సస్పెన్షన్ కాలమును ఆన్‌డ్యూటీ ఇవ్వమని ఉపాధ్యాయుడు కోరగా డిఇఓ తిరస్కరించి "నో వర్క్, నో పే"గా ఉత్తర్వులు యిచ్చి ఎస్ఆర్‌లో నమోదు చేయమన్నారు.**

**(i) నో వర్క్ - నో పే కాలానికి అర్హతగల సెలవు మంజూరు చేయవచ్చా?**

**(ii) ఆ సెలవును ఎవరు మంజూరు చేయాలి?**

**- ఎం.టి. చంద్రశేఖర్‌రాజు,హెచ్ఎం**, నున్న, కృష్ణా జిల్లా

జవాబు : శాఖేతర లేదా ప్రైవేటు కేసులలో సస్పెన్షన్‌కు గురైై కోర్టు చేత నిర్దోషిగా ప్రకటించబడినప్పటికీ సస్పెన్షన్ కాలాన్ని "నాట్ డ్యూటీ"గా పరిగణించి, "నోవర్క్-నో పే"నిబంధన అమలు చేయాలని, ఉద్యోగి కోరితే ఆ కాలాన్ని అర్హతగల సెలవుగా మార్పు చేయాలని ఆర్థికశాఖ మెమో నం.32818/ఎ/521/ఎఫ్ఆర్ఐ/2008, తేది.05.12.2008 (అ.ద.29, పే.71) ద్వారా ఉత్తర్వులు యిచ్చింది. కనుక

(i) సస్పెన్షన్ కాలాన్ని అర్హతగల సెలవుగా పరిగణించమని సదరు ఉపాధ్యాయుడు డిఇఓకు దరఖాస్తు చేసి ఉత్తర్వులు పొంద వలసి వుంటుంది.

(ii) సస్పెన్షన్ కాలం 110 రోజులు కనుక డిఇఓ ఆదేశాల ప్రకారం ఆ కాలానికి అర్హతగల సెలవును మంజూరు చేసే అధికారం ప్రధానోపాధ్యాయునికే వుంటుంది.

ప్రశ్న : **ఆర్‌పిఎస్-1993లో తేది.01.07.1992 నుండి తేది.31.03.1999 వరకు రిటైరైన ఉపాధ్యాయుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ లెక్కించే పద్ధతి తెలియజేయండి.**

**- జి.రుద్రమదేవి**, సరూర్‌నగర్, హైదరాబాద్

జవాబు : 1993 వేతన స్కేళ్ళలో గ్రాట్యుటీ లెక్కింపు సూత్రం :
చివరి నెల మూలవేతనం× 4
అర్థ సంవత్సరం యూనిట్లలో అర్హతగల సర్వీసు × 1/4
లేదా చివరి నెల వేతనానికి 15 రెట్లు లేదా రు.1,65,000 వీటిలో ఏది తక్కువైతే అది గ్రాట్యుటీగా పొందవలసి వుంటుందని జిఓ నం.234 ఆర్థిక & ప్రణాళిక తేది. 01.06.1993 (అ.ద.11 పే.69) ద్వారా పేర్కొనబడింది.

**కమ్యూటేషన్** : పెన్షన్‌లో గరిష్టంగా 40% వరకు కమ్యూట్ చేసుకోవచ్చు.

కమ్యూట్ చేసిన పెన్షన్ × 12 × సివిపి (వయసు ప్రకారం నిర్ణయించబడే విలువ) అనే సూత్రం ప్రకారం కమ్యూటేషన్ మొత్తం లెక్కించ బడుతుంది.

ప్రశ్న : **మా పాఠశాలలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ తేది.28.07. 1988న నియామకమయ్యారు. ఎస్ఎస్‌సి పాసయ్యాడు. 8,16,18 సం॥ల స్కేళ్ళు పొందివున్నారు. తేది.28.07.2012 నాటికి 24 సం॥ సర్వీసు పూర్తి అయినది. ఆయనకు 24 సం॥ల ప్రమోషన్ స్కేలు ఇవ్వవచ్చా? SPP-II, SAPP-II లలో ఏ స్కేలులో ఫిక్సేషన్ చేయాలి.?**

**- పి.విజయలక్ష్మి**, కొనకంచి, కృష్ణా జిల్లా

జవాబు : ఆఫీస్ సబార్డినేట్‌కు 24 సం॥ల స్కేలు SPP-II అనగా (ద్వితీయ శ్రేణి పదోన్నతి) జూనియర్ అసిస్టెంట్ స్కేలు మంజూరు చేయాలి. ఎ.పి.మినిస్టీరియల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారం జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్. మీ పాఠశాలలోని ఓ.ఎస్.కు ఇంటర్ విద్యార్హత ఉంటే SPP-II స్కేలు పొందడానికి అర్హత ఉంటుంది. లేకుంటే 24 సంల స్కేలు మంజూరుకు అవకాశం లేదు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని బోధనేతర సిబ్బందికి ఏ.ఎ.ఎస్ స్కేళ్ళు మంజూరు చేసే అధికారం జిల్లా పరిషత్ సిఇఓ / డిప్యూటీ సిఇఓలకే ఉంటుంది.

ప్రశ్న : **నేను తేది.22.12.1987 నుండి ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్‌లో ఎస్‌జిటిగా పనిచేస్తున్నాను. బిఏ, బిఇడి అర్హతలున్నాయి. హెచ్ఎం అక్కౌంట్ టెస్ట్ పాస్ కాలేదు. 50 సం॥ల వయసు నిండింది. తేది.22.12.2011 నాటికి 24 సం॥ల సర్వీస్ పూర్తి అయ్యింది. 24 సం॥ల స్కేలు కొరకు ప్రతిపాదనలు పంపగా డిఇఓ ఆఫీస్ వారు SAPP-II కు బదులుగా SPP-II స్కేలు మంజూరు చేసినారు. సమంజసమా?**

**- సి.వి.వి.రామయ్య**, రావులపాలెం(మం), తూ॥గో॥ జిల్లా

జవాబు : సమంజసం కాదు. ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌కు తదుపరి ప్రమోషన్ ఛానల్ లేనందున 24 సం॥ల స్కేలుగా SAPP-II మాత్రమే మంజూరు చేయబడుతుంది. SPP-II కాదు. అందుకు టెస్టులు అర్హతలతో నిమిత్తం లేదు. జిఓ నం. 93 ఆర్థిక, తేది.03.04.2010 మరియు జిఓ నం.96 ఆర్థిక; తేది.20.05.2011ల ప్రకారం స్కేలును సవరించమని డిఇఓకు దరఖాస్తు చేసుకోగలరు. స్కేలు ఏదైనా ఆర్థిక ప్రయోజనంలో మార్పేమీ వుండదు.

ప్రశ్న : **నేను మరొక ఉపాధ్యాయుడు తేది.15.08.1998న ఎస్‌జిటిగా సర్వీసులో చేరాము. నా సెలక్షన్ ప్యానల్ నం.1250/98**

**అతనిది 739/98. నేను తేదీ.31.01.2009న ఎస్ఏ మాథ్స్ పదోన్నతి పొందగా, అతను 12 సంıı‌ల స్కేలు (SPP-IA) తీసుకున్న తదుపరి తేదీ.24.01.2011న ఎస్ఏ మాథ్స్‌గా పదోన్నతి పొందాడు. నాకంటే ఎక్కువ వేతనం పొందుచున్నాడు. నాకు అతనితో స్టెప్అప్‌కు అర్హత ఉన్నదా?**

**- పి.ఆనందరావు,** గాడిలంక, తూıı‌గోıı‌జిల్లా

జవాబు : లేదు. ఎస్‌జిటి పోస్టులో అతను మీకంటే సీనియర్ కనుక అతనితో స్టెప్పింగ్‌అప్‌కు ప్రస్తుత నిబంధనలు అనుమతించవు.

ప్రశ్న : **నేను 1984 జనవరి నుండి 1985 ఏప్రిల్ వరకు 14 నెలలు ₹ 398/- వేతనంతో స్పెషల్ టీచర్‌గా పని చేశాను. ఆ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు వచ్చే అవకాశం ఉందా?**

**- కె.శ్రీమన్నారాయణ,** ఆచంట, పıı‌గోıı‌జిల్లా

జవాబు : వచ్చే అవకాశం ఉన్నది. అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు పోరాడి సాధించుకున్న విధంగానే ఐక్య ఉద్యమం ద్వారా సాధించుకోగలమనే ఆశాభావం ఉన్నది.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయుడు 7వ తేదీ ఉదయం (06.02.2013 అర్థ రాత్రి) మరణించారు. అతని కుటుంబానికి 7వ తేదీ వేతనం చెల్లించాలా? పెన్షన్ ఎప్పటి నుండి మంజూరు చేస్తారు?**

**- ఎం.నరసింహాచారి,** సంగెం, వరంగల్ జిల్లా

జవాబు : ఏపి రివైజ్డ్ పెన్షన్ రూల్స్ 1980లోని రూల్ 5(బి) ప్రకారం ఉద్యోగి / ఉపాధ్యాయుడు మరణించిన రోజును డ్యూటీగా పరిగణించాలి. ఇంకా రూల్ 50(3) ప్రకారం మరణించిన మరుసటి రోజు నుండి కుటుంబ పెన్షన్ చెల్లించబడుతుంది. మీరు తెలిపిన ఉపాధ్యాయుని మరణధృవీకరణ పత్రం ప్రకారం 7వ తేదీ వరకు వేతనం 8వ తేదీ నుండి పెన్షన్ సంబంధిత కుటుంబ సభ్యులకు చెల్లించబడుతుంది.

ప్రశ్న : **నేను తేదీ.06.10.2012 నుండి తేదీ.11.10.2012 వరకు సిఎల్ పెట్టి 12న ఉదయం పాఠశాలకు హాజరయ్యాను. ఎంఏ పరీక్ష కోసం మధ్యాహ్నం 1/2 రోజు సెలవు పెట్టాను. తేదీ.13.10. 2012 నుండి తేదీ.27.10.2012 వరకు దసరా సెలవులు వున్నాయి. నా సెలవులను ఏ విధంగా నిర్ణయిస్తారు? ఇఎల్ / హెచ్‌పిఎల్ ఎన్ని రోజులు మంజూరు చేయించుకోవాలి.**

**- ఎం.మాణిక్యాల రావు,** దేవరపల్లి, తూıı‌గోıı‌జిల్లా

జవాబు : మీరు తేదీ.12.10.2012న ఒక్క రోజు ఇఎల్ / హెచ్‌పిఎల్ మంజూరు చేయించుకుంటే సరిపోతుంది. తేదీ.12.10.2012న ఉదయం పాఠశాల విధులకు హాజరైనందున, 6 నుండి 11 వరకు సిఎల్స్ మంజూరు చేస్తారు. 12 మధ్యాహ్నం పెట్టిన సెలవును ఆకస్మికేతర సెలవుగా పరిగణించి పూర్తి రోజుకు మంజూరు చేస్తారు. 13 నుండి 27 వరకు దసరా సెలవులు 14 రోజులకుమించినవి కనుక సి & డిఎస్‌ఇ ఉత్తర్వులు ఆర్‌సి నం.815/ఇ1/99, తేదీ.01.09.199 ప్రకారం క్లోజింగ్, రి ఓపెనింగ్ డేలలో ఒక రోజు హాజరైతే టర్మినల్ హాలిడేస్ ప్రి ఫిక్స్ / సఫిక్స్ చేసుకునే అవకాశం ఉన్నది.

ప్రశ్న : **నేను 1984 డిఎస్‌సిలో స్పెషల్ టీచర్‌గా ఎంపికై 1988 ఆగస్ట్‌లో ఎస్‌జిటిగా నియామకమయ్యాను. 16 సంıı‌ల స్కేలు తీసుకున్నాను. 2010 జూన్‌లో ఎస్ఏ తెలుగు ప్రమోషన్ పొందాను. మరొక ఉపాధ్యాయుడు 1986 డిఎస్‌సిలో స్పెషల్ టీచర్‌గా ఎంపికై 1988 నవంబర్‌లో ఎస్‌జిటిగా నియామక మయ్యారు. ఆయన 18 సంıı‌ల స్కేలు తీసుకున్న తర్వాత 2012 డిసెంబర్‌లో ఎస్ఏ (ఎస్ఎస్) ప్రమోషన్ పొందారు. అతని వేతనం నాకంటే ఎక్కువగా ఉంది. అతనితో స్టెప్అప్ లేదా ప్రీపోన్‌మెంట్ చేసుకోవచ్చా?**

**- ఎన్.నారాయణ,** మార్కాపురం, ప్రకాశం జిల్లా

జవాబు : మీరు, మీ జూనియరు వేర్వేరు సబ్జెక్టులకు ప్రమోషన్ పొందినందున స్టెప్పింగ్ అప్ ఆఫ్ పే కి అవకాశం లేదు. అయితే మీరు జూన్ 2010 వరకు ఎస్‌జిటిగానే కొనసాగినందున 24 సంıı‌ల ప్రమోషన్ స్కేలు SPP-II తీసుకోకుండా వుండివుంటే ఆర్థిక శాఖ మెమో నం. 23400-ఏ/పిసి-11/2011, తేదీ. 09.09.2011 మరియు డిటిఏ మెమో నం.ఎం.1/9440/ 2011, తేదీ. 09.09.2012ల ప్రకారం ఫిబ్రవరి 2010 నుండి 18 సంıı‌ల స్కేలు SPP-I B పొందే అర్హత ఉన్నది. ఒకసారి ఎస్ఆర్ పరిశీలించి, అవకాశం వుంటే ప్రయత్నించంది.

ప్రశ్న : **నేను తేదీ.30.11.2000న ఎస్‌జిటిగా గిరిజన సంక్షేమ శాఖలో నియామకమై తేదీ.19.04.2012న ఎస్ఏ ఇంగ్లీష్ ప్రమోషన్ పొందాను. నాతోపాటే సెలెక్ట్ అయి రోస్టర్‌లో, సీనియార్టీ లిస్ట్‌లో నాకంటే వెనుకవున్న మరొక ఉపాధ్యాయుడు తేదీ.29.11.2000 నాడు ఎస్‌జిటిగా చేరి 12 సంıı‌ల SPP-IA స్కేలు తీసుకున్న తదుపరి తేదీ.21.01.2013న ఎస్ఏ ఇంగ్లీష్ ప్రమోషన్ పొందాడు. అతని వేతనం నాకంటే ఎక్కువగా వున్నది. నాకు అతనితో స్టెప్అప్‌కు అర్హత ఉంటుందా? ఇంక్రిమెంటు తేదీ ఏ విధంగా ఉంటుంది?**

**- బి.భావ్‌సింగ్,** ఉసిరికాయలపల్లి, ఖమ్మం జిల్లా

జవాబు : ఉంటుంది. సెలక్షన్ లిస్ట్ మరియు సీనియార్టీ లిస్ట్‌ల ప్రకారం ఆ ఉపాధ్యాయుడు మీకంటే జూనియర్‌గా నిర్ధారించ బడినందున, మీరు అతనితో స్టెప్పింగ్ అప్ ఆఫ్ పే చేయించు కోవచ్చు. ఇంక్రిమెంటు తేదీ నవంబర్ (జూనియర్ ఇంక్రి మెంట్ తేదీ)గా ఉంటుంది.

ప్రశ్న : **మా పాఠశాలలో 2008 డిఎస్‌సిలో వివిధ సబ్జెక్టులకు ఎంపికైన 5గురు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వీరి పేర్ల హాజరు రిజిష్టరులో ఏ విధంగా వ్రాయాలి.**

| క్ర. సం. | పేరు | సబ్జెక్టు | చేరిన తేదీ | పుట్టిన తేదీ | రోస్టర్ ర్యాంకు |
|---|---|---|---|---|---|
| 1 | బి.ప్రభాకరరెడ్డి | సోషల్ | 21.10.2009 | 04.06.1980 | 21/II |
| 2 | కె.మహేశ్వరరెడ్డి | గణితం | 24.10.2009 | 01.07.1981 | 76/I |
| 3 | ఎం.రెడ్డినాయక్ | భౌతిక | 19.10.2009 | 15.06.1987 | 75/I |
| 4 | జి.మల్లేష్ | ఆంగ్లం | 19.10.2009 | 25.01.1975 | 89/I |
| 5 | కె.సుస్మిత స్వప్న | ఆంగ్లం | 19.10.2009 | 17.04.1980 | 96/I |

**- ఎం.శ్రీరాములు,హెచ్ఎం,** సంజామల, కర్నూలు జిల్లా

జవాబు : ఏపి స్టేట్ & సబార్డినేట్ సర్వీస్‌రూల్స్‌లోని రూల్ 33(బి) మరియు 34 ప్రకారం ఒకే సబ్జెక్టుకు చెందిన వారి సీనియార్టీ డిఎస్‌సి సెలక్షన్ లిస్ట్ ర్యాంకు ప్రకారం నిర్ణయించాలి. వేర్వేరు సబ్జెక్టుల వారి ఇంటర్ పే సీనియార్టీని వారు చేరిన తేదీల ప్రకారం, ఒకే తేదీన చేరిన వారిలో పుట్టిన తేదీ ప్రకారం సీనియార్టీ నిర్ణయించబడుతుంది.

పై నిబంధనల ప్రకారం మీరు తెలిపిన వివరాలను పరిశీలించగా, హాజరు పట్టీలో పేర్లు వ్రాసే క్రమం ఈ విధంగా ఉండాల్సి వుంది.

1) జి.మల్లేష్, (2) కె.సుస్మిత స్వప్న, (3) ఎం.రెడ్డినాయక్, (4) బి.ప్రభాకర్‌రెడ్డి (5) కె.మహేశ్వరరెడ్డి

(19వ పేజీ తరువాయి)

**ఆత్మకూరులో :** కర్నూలు జిల్లా ఆత్మకూరులో మార్చి 21న అప్పారి వెంకటస్వామి వర్ధంతి నిర్వహించారు మండల అధ్యక్షులు ఎం.జనార్థన్, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చిన్నవీరారెడ్డి, పొలయ్య, కృష్ణుడు, నాగరాజు, నాగస్వామినాయక్, రాందాసు, బొజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా



మహబూబాబాద్‌లో మార్చి 25న జరిగిన ఏవిఎస్ వర్ధంతి సభలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు సింగరాజు సదానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు అవారి శ్రీనివాస్, వివిధ మండలాల నాయకులు మురళీకష్ణ, వెంకటరమణ, శ్యామల్‌రావు, యాకుబ్, ముత్తయ్య, ఇమామ్, రాజయ్య, అరుణకుమారి, స్వప్న, బాలు, హరినాయక్, సత్తార్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరులో :** వరంగల్ జిల్లా తొర్రూరులో ఏవిఎస్ వర్ధంతి సమావేశము ఎస్ఎస్ఆర్ మల్లిక్ అధ్యక్షతన మార్చి 29న పిఎస్ తొర్రూరు యందు జరిగింది. ఈ సమావేశానికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి బంధు నారాయణ, తొర్రూరు ప్రధానకార్యదర్శి టి.కుమార్, యుటియఫ్ నర్సింహులు పేట ప్రధాన కార్యదర్శి కె.నాగమల్లయ్య, కొడకండ్ల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ కృష్ణమూర్తి, ఎస్.కె.దుర్గహుస్సేన్, నెల్లికుదురు ప్రధానకార్యదర్శి ఎర్రవెంకన్న రాయపర్తి కార్యదర్శి టి.వెకంటరమణ తదితరులు పాల్గొన్నారు.

**పస్రాలో :** వరంగల్ జిల్లా గోవిందరావుపేట మండల పస్రాలో ఏప్రిల్ 1న అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి ఆర్.వాసుదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి చావ రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రంజిత్ కుమార్, గోవిందరావుపేట మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.రవికుమార్, పి.శ్రీనివాస్, తాడ్వాయి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఇ.లక్ష్మినారాయణ, ఏ.భాస్కర్, సీనియర్ నాయకులు కె.సత్య నారాయణ, కె.భూమ్‌రెడ్డి, పి.వి.సత్యనారాయణ, కె.సమ్మేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

**జనగామలో :** యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి మార్చి21న జనగామలో మండల శాఖ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కె.రంజిత్‌కుమార్, యుటియఫ్ జిల్లా నాయకులు శ్రీధర్, డివిజన్ కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు, వివిధ మండలాల బాధ్యులు చంద్రశేఖర్ రావు, అశోక్, మహేశ్, మాధవరెడ్డి, ఆగయ్య, శ్రీహరి, ప్రకాశ్, శ్రీనివాస్, నర్సింహాచారి, వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్

యుటియఫ్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి 12వ వర్థంతి సభను ఎం.నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో మార్చి 30న జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్.కిష్టయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రధానకార్యదర్శి ఎం.వెంకటప్ప, సీనియర్ నాయకులు కె.రామదాసు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఉమాదేవి, సహాధ్యక్షులు డబ్ల్యు హేమలత, నాయకులు ఎన్.వెంకటేష్, రవి, శ్రీధర్ శర్మ, అజయ్, కన్నమ్మ, ఖాదరయ్య, భాస్కర్, మల్లయ్య, కళ్యాణము నర్సింహా, శంకరయ్య, పాపయ్య, అరవింద్‌లతోపాటు 50మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి 12వ వర్థంతి సభను మార్చి 30న యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు దుర్గాభవాని అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. రవి, రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు, జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.విక్రమ్‌రెడ్డి, అధ్యక్షులు జి.రాజశేఖర్, సీనియర్ నాయకులు కె.శ్రీనివాసులు, సాహితీ స్రవంతి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఆనందాచారి, జిల్లా నాయకులు ఎన్. వీరబాబు, ఎస్.కె.మహబూబ్అలీ, ఏ.రమాదేవి, ఎం.నరసింహారావు, ఉద్దండు సాహెబ్, వీరస్వామి, నాగేశ్వరరావు, ఆరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**మధిరలో :** యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి (ఏవిఎస్) 12వ వర్ధంతి సభ మధిరలోని యుటియఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి టి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షుడు జి.రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు ఆర్.బ్రహ్మారెడ్డి, ఎం.కస్తూరిబాయి నాయకులు మీరాఖాన్, ఎ.వినోదరావు, ఆర్.లక్ష్మణరావు, వి.రాంబాబు, కె.రమేష్‌బాబు, ఎస్.కె.నాటూర్‌వలీ, డి.రమేష్ ఎస్.కె.ఇబ్రహీం, టి.వెంకటేశ్వరరావు, సాంబయ్య, ఇ.వీరయ్య, డి.భాస్కర్‌రావు, ఖాదర్‌బాబా, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో :** మార్చి 29న ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జిల్లా గౌరవాధ్యక్షులు కె.నాగేశ్వరరావు అధ్యక్షతన ఏవిఎస్ వర్ధంతి సభ జరిగింది. రాష్ట్ర కార్యదర్శులు చావ రవి, బి.నరసింహారావు, జిల్లా నాయకులు మురళీ మోహన్, కె.సి.వెంకటేశ్వర్లు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్

**నారాయణ్ ఖేడ్‌లో :** మెదక్ జిల్లా నారాయణఖేడ్‌లోని యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. జిల్లా సహాధ్యక్షులు కంటపురం అశోక్, జిల్లా కార్యదర్శి పత్రి కిషన్, నాయకులు బి.సాయితేజ, మదుపతి.నరేష్, కాశీనాథ్ జాదవ్, మటం.విజయ్‌కుమార్, ఏసుదాస్, రాజ్‌కుమార్, హరిసింగ్, ఆర్.రాథోడ్, రవీందర్, సైమన్, గణేష్ పవన్ కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు

**కావలి :** నెల్లూరు జిల్లా కావలి యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు మార్చి 28న అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.జానకిరాం, అధ్యక్షతన జరపడినది. జిల్లా ప్రధాన కార్యదర్శి పరంధామయ్య, జిల్లా కార్యదర్శి జి.వి.చలపతిశర్మ జిల్లా మహిళా విభాగం కన్వీనర్ బి.శ్రీదేవి సీనియర్ నయకులు, శ్రీరామ్మూర్తి, గుణశేఖర్ రెడ్డి, సుబ్బారామశర్మ, జిల్లా నాయకులు బి.మాధవరావ్ ప్రాంతీయ మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు పి.లక్ష్మయ్య, యస్.వి.దుర్గాప్రసాద్, వేణుగోపాల్, రమేష్, పి.శ్రీనివాసులు, అశోక్ కుమార్, రమణారెడ్డి, మధుసుధన్ రావ్, టి.శ్రీనివాసరావ్, కె.వి.రమణ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్లపాలెంలో బొడ్డు నాగేశ్వరవు అభినందన సభ

గుంటూరు జిల్లా కర్లపాలెంలో మార్చి 13న కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి ఘనవిజయం సాధించిన బొడ్డు నాగేశ్వరరావు అభినందన సభ జరిగింది. ఈ సభకు యుటియఫ్ మండల శాఖ అధ్యక్షుడు వై.భూపతిరావు అధ్యక్షత వహించగా, బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు, పెన్షనర్స్, సిఐటియు మరియు వివిధ కార్మిక సంఘాలు సంయుక్తంగా పనిచేయడం వల్లనే తను విజయం సాధించానని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి జి.రవికాంత్ మాట్లాడుతూ నాగేశ్వరరావు గెలుపుకోసం యుటియఫ్ కర్లపాలెం మండలశాఖ చేసిన కృషి వివరించారు. ఈ కార్యక్రమమునకు సుమారు 250 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఆర్.రమేష్, కె.విజయబాస్కర్, ఎస్కె.మస్తాన్‌వలీ మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**నాయుడుపేటలో :** నెల్లూరు జిల్లా నాయుడుపేట యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సాయిమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏవిఎస్ వర్ధంతి సభ మార్చి 28న నిర్వహించారు. నాయుడుపేట, ఓజిలి, పెళ్ళకూరారు, చిట్టిమూరు, డి.వి.సత్రం మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీహరి, జిల్లా కార్యాదర్శులు పి.చిరంజీవి, పి.ప్రసాద్, సీనియర్ నాయకులు సి.చంద్రశేఖర్ ఓజిలిశాఖ కోశాధికారి ఏ.వి.శివప్రసాద్, నాయుడుపేట అధ్యక్షలు టి.గోవర్ధన్‌రెడ్డి నాయకులు గుర్నాథం, చక్రపాణి, ధర్మయ్య, శ్రీనివాసులు, మల్లికార్జున సుబ్బారావు, సురేంద్ర, సురేష్ రుద్రకుమార్, స్వరూపకుమారి, నాగమణి, శారద, సిహెచ్.వెంకటేశ్వర్లు, రమేష్ కెవికెవి ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు.



## అనంతపురం

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 12వ వర్ధంతి సభ అనంతపురంలో మార్చి 29న ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్ర అధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ డా॥గేయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షుల ఎస్.మహ్మద్ జిలాన్, రాష్ట్ర కార్యదర్శి సి.కె.నాగేంద్రబాబు, ప్రధానకార్యదర్శి ఎన్.విజయ భాస్కర్, కోశాధికారి పి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.భాస్కర్, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్ బాబు, సీనియర్ నాయకులు సి.ఈశ్వరయ్య, ఎన్.ఈశ్వరయ్య మండల పట్టణ నాయకులు టి.ఎన్.రామక్రిష్ణ, పి.జనార్ధన్, కె.రామక్రిష్ణయ్య, గోవిందు శ్రీధర్, జి.శ్రీనివాసులు, సురేష్‌బాబు, లింగమయ్య, మారుతి, అనిల్ వీరితో 80మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండలో మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 30న ఎవిఎస్ వర్ధంతి సభజరిపి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు ఎం.సుభాకర్, ఇ.నారాయణస్వామి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్

సమైక్య ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి అప్పారి వెంకటస్వామి 12వ వర్ధంతి సభ మార్చి 21న దోమల్‌గూడలోని యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగటి నారాయణ మాట్లాడుతూ వెంకటస్వామి ఆశయాల స్ఫూర్తితో రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని మరింత సంఘటితం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.

హైద్రాబాద్‌జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్వై కొండలరావు అధ్యక్షత వహించగా రాష్ట్ర సీనియర్ నాయకులు ఎంఏకె దత్తు, రాష్ట్ర కోశాధికారి పి.మాణిక్‌రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి హైద్రాబాద్, రంగారెడ్డి శాఖల ప్రధానకార్యదర్శులు మేడే దేవదాసు, ఎం.ఆంజనేయులు జిల్లా గౌరవాధ్యక్షులు రమేశ్ జిల్లా సహాధ్యక్షులు రేణు, కార్యదర్శులు సుబ్రమణ్యం, లక్ష్మణరావు, రమాదేవి, శారద, ఎస్.వి.రామకృష్ణ, శ్యాంసుందర్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యావాలంటీర్లను ఏప్రిల్ 23వరకు కొనసాగించాలి

విద్యావాలంటీర్లను మార్చి 31న విధుల నుండి తొలగించాలని విడుదల చేసిన ఉత్తర్వుల పట్ల యుటియఫ్ అభ్యంతరం తెలియజేసింది. వీరిని విద్యా సంవత్సరం చివరి పని దినమైన ఏప్రిల్ 23వరకు కొనసాగించాలని కోరుతూ ఎస్‌పిడి మరియు పాఠశాల విద్యా కమీషనర్ వి.ఉషారాణిని మార్చి 13న కలిసి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ, ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు మెమోరాండం సమర్పించారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ బడ్జెట్ ప్రావిజన్‌ను బట్టి కొనసాగించే నిర్ణయం తీసుకుంటామని హామీ యిచ్చారు. అందుకనుగుణంగా విద్యావాలంటీర్లను ఏప్రిల్ 23 వరకు కొనసాగించాలని ఆదేశిస్తూ ఆర్‌విఎం ఎస్‌పిడి మార్చి 30న ఉత్తర్వులు యిచ్చారు.

# ఇ-మెయిల్ / పోస్ట్ కార్డు క్యాంపెయిన్

## గుంటూరు

యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదాయపు పన్ను పరిమితిని ₹ 3లక్షలకు పెంచాలని కోరుతూ ప్రధానమంత్రికి ఇ-మెయిల్ / పోస్ట్‌కార్డులు పంపించే కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ రావు గుంటూరులో మార్చి 16న ప్రారంభించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.తాండవకృష్ణ, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జి. ప్రభుదాస్, ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, నాయకులు పి. ప్రేమ్‌కుమార్, ఎం.కళాధర్, బి.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నందలూరు



ఉద్యోగుల ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి రూ.3లక్షలకు పెంచాలని కోరుతూ కడప జిల్లా నందలూరులో యుటియఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమాన్ని యుటియఫ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.బాష, మస్తాన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ క్యాక్రమంలో మోహన్ క్రిష్ణా, గోపాల క్రిష్ణ, సుబ్రమణ్యం, చౌదరీ, అమల, మనోహర్, జనార్థన్, నాగేంద్ర ప్రసాద్, గౌష్ తదితరులు పాల్గొన్నారు.

## జఫర్‌గఢ్



ఆదాయపన్ను పరిమితిని 3లక్షలకు, పొదుపు మొత్తాన్ని పన్ను రాయితీని 2లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 15న వరంగల్ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో జడ్‌పిఎస్‌ఎస్ ఉప్పుగల్లు ఉపాధ్యాయులు అందరూ దేశ ప్రధానమంత్రికి పోస్టుకార్డులను, ఇ-మెయిల్‌ను పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, ఎ.జ్ఞానేశ్వర్, ఎల్.కరుణాకర్ రెడ్డి, ఎస్.జోగిప్రసాదరావు, ఎం.బాబు, పి.కిషన్ కుమార్, అన్నపూర్ణ, శ్రీనివాసరావు, రాంమోహన్ రెడ్డి, మహేందర్, జనబాబు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబా బాద్ :** ఆదాయ పన్ను పరిమితిని ₹ 2 లక్షల నుంచి ₹ 3 లక్షలకు పెంచాలని కోరుతూ ప్రధానమంత్రికి పోస్టుకార్డులు పంపే కార్యక్రమాన్ని యుటియఫ్ వరంగల్ జిల్లా, మహబూబా బాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మార్చి 14నాడు శనగపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎ.మురళీకృష్ణ, ఎస్‌బి వెంకటరమణ,ఉపాధ్యాయు లు కిరణ్, శ్రీనివాస్, బి.గీత, జి.అనిత, టి.మమత, బి.సీత, జి. మంజు భార్గవి దితరులు పాల్గొన్నారు.

## కర్నూలు

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి రు.2లక్షల నుండి రు. 3లక్షలకు, పొదుపు మొత్తాలపై పన్ను రాయితీని రు.1లక్ష నుండి రు.2లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని కోరుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రధానమంత్రికి ఇ-మెయిల్, పోస్ట్‌కార్డ్ ఉద్యమం చేపట్టారు. కర్నూలు జిల్లాలో యుటియఫ్ ఆధ్వర్యంలో 2500 పోస్టు కార్డులు పంపారు.

## ఆత్మకూరు

ఆదాయపన్ను పరిమితిని రూ.2లక్షల నుండి రూ.3లక్షల వరకు పెంచాలని యుటియఫ్ కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలశాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రిగారికి పోస్టుకార్డు/ ఇ-మెయిల్ ద్వారా సమాచారాన్ని పంపుతున్నట్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.జనార్థన్, సిహెచ్. చిన్నవీరారెడ్డిలు తెలిపారు.

## నల్లగొండ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ వద్ద ఇన్‌కంట్యాక్సు పరిధిని పెంచాలని కోరుతూ మార్చి 13న ప్రధానమంత్రికి పోస్టు కార్డు ఇ-మెయిల్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.రాజశేఖర్ రెడ్డి, సిహెచ్.రాములు కోశాధికారి వై.సైదులు కార్యదర్శులు పి.వెంకటేశం, బి.అరుణ, జె.యాకయ్య, మురళయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ స్పెషల్ డిఎస్‌సి ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్కేలు ఇవ్వాలి

గిరిజన సంక్షేమశాఖలో 2011 స్పెషల్ డిఎస్‌సిలో నియామకమైన ఉపాధ్యాయులకు టైమ్ స్కేల్‌లో పూర్తి వేతనాలు చెల్లించాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ, ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రవి మార్చి 12న గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ సోమేష్ కుమార్‌ను కలిసి మెమోరాండం సమర్పించారు. 2010 పీఆర్‌సీ సిఫారసుల మేరకు 2008 తర్వాత జరిగిన ఉపాధ్యాయ నియామకాలు రెగ్యులర్ స్కేలుతోనే జరుపుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు 2012 డిఎస్‌సి ఉపాధ్యాయులకు టైమ్ స్కేలులో జీతాలు చెల్లింపుకు పాఠశాల విద్యాశాఖ వివరణ ఉత్తర్వులు యిచ్చిన విషయాన్ని గిరిజన సంక్షేమ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఆ మేరకు 2011, 2012 స్పెషల్ డిఎస్‌సిల ద్వారా నియామకమైన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు టైమ్ స్కేలు యివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. అందుకు కమీషనర్ సానుకూలంగా స్పందించారు.

# జిల్లా మహాసభలు

## పశ్చిమ గోదావరి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) పశ్చిమగోదావరి జాల్లా 13వ మహాసభలు మార్చి 17,18 తేదీలలో దెందులూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.సోమరాజు, ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని సుభాస్‌చంద్రబోస్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన విద్యా సదస్సుకు బోసు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఎయిడెడ్ పాఠశాలల పట్ల వివక్షతగదన్నారు విశిష్ట అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్. శర్మ మాట్లాడుతూ విద్యారంగాన్ని ప్రైవేటు పరం చేయడానికి బిర్లా, అంబానీల నివేదికను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు తెలిపారు. దీని ఫలితమే కొంతకాలంగా వస్తున్న మార్పులు అంటూ పలు ఉదాహరణలు చెప్పారు. ఎంఇఓల నియామకం చేపట్టకపోవడాన్ని కూడా ఆయన దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ కచ్చా జార్జివిక్టర్, మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.సోమరాజు, సుభాస్‌చంద్రబోస్‌లు మాట్లాడుతూ యుటియఫ్ గెలుపు ఓటములను సమానంగా చూస్తుందన్నారు. 1974లో ఏర్పడిన నాటినుండి ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఆక్టా చైర్మన్ ఎల్.వెంకటేశ్వరరావు, సీఐటియు కార్యదర్శి సిహెచ్.బాబురావు, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శ్రీకాంత్, షేక్ సాబ్జి, తదితరులు మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసిన పెదపాడు ఎంఇఓ ఘంటా సత్యనారాయణ, యుటియఫ్ జిల్లా కోశాధికారి బీవి రమణమూర్తిలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆర్‌విఎం పీవో రామ్మోహనరావు, జిల్లా నలుమూలలు నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

మహాసభ రెండవ రోజు జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన విద్యాసదస్సులో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగటి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల విద్యను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం కుట్రచేస్తుందని ఆరోపించారు. ఇందుకు రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కేటాయించిన నిధులే నిదర్శనమన్నారు. గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.15020 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.16,990 కోట్లు కేటాయించిదన్నారు. ఫలితంగా పర్యవేక్షణ, తనిఖీలులేక దెబ్బతింటుందన్నారు. ఎయిడెడ్ పాఠశాలల పట్ల పభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతుందన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చెరుకూరి సుభాస్‌చంద్రబోస్ ప్రధాన కార్యదర్శి షేక్ షాబ్జి సీనియర్ నాయకులు ఇజ్రాయల్ రాజు పాల్గొన్నారు. జిల్లా కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి సాబ్జీ, ఆర్థిక నివేదికను కోశాధికారి రమణమూర్తి ప్రతిపాదించగా, ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలపై పలు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. అనంతరం నూతన జిల్లా కమిటీ ఏక్రగ్రీవంగా ఎన్నికైంది.

## కృష్ణాజిల్లా

**మైలవరంలో** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణాజిల్లా శాఖ 13వ జిల్లా విద్యా మహాసభలు మార్చి 17,18తేదీలలో మైలవరంలో మండల శాఖ ఆతిథ్యంతో అత్యంత జయప్రదంగా జరిగాయి. మార్చి 17వ తేది జాతీయ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ఎస్.టి.యఫ్.ఐ. పతాకాన్ని యుటియఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి.రమేష్ చంద్, యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు బి.జె.సుందరరావు ఆవిష్కరించారు.

తదుపరి ప్రారంభ సభకు యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.పాల్ బాబూరావు స్వాగతం పలకగా జిల్లా అధ్యక్షులు కె.ఎ.ఉమామహేశ్వర రావు అధ్యక్షత వహించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ మహాసభను ప్రారంభించి మాట్లాడుతూ, ఈ మహాసభల ద్వారా యుటియఫ్‌కు నూతన జవసత్వాలు రావాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగేశ్వరరావు ఎమ్మెల్సీగా ఎన్నికకావడం ఈ మహాసభలకు ప్రత్యేకం అన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల విజయోత్సవానికి స్ఫూర్తిగా యుటియఫ్ బలాన్ని, చైతన్యాన్ని పెంచేందుకు వినియోగించుకోవాలన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరు అయిన ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ

విద్యారంగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదని, సక్సెస్ పాఠశాలల్లో+2 పెడతామన్నా, ఇప్పుడు దానిపై నిర్దిష్టమైన అభిప్రాయం ప్రభుత్వానికి లేదన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్సు సాధించుకోవడం, యుటియఫ్, పిడిఎఫ్, ఎమ్మెల్సీల విజయం అన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డు లు, విజయవాడ కార్పొరేషన్ ఉపాధ్యాయులకు 010 ద్వారా సాధిస్తామన్నారు.

నూతన ఎమ్మెల్సీ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు నాగేశ్వరరావు, మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మీరు అప్పటించిన బాధ్యతను తప్పక నెరవేరుస్తాను. ఉద్యమ లక్ష్యాలు సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు.

నూజివీడు ఉపవిద్యాశాఖాధికారి సి.వి.ఎల్.నరసింహారావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.కృష్ణ, ఎంఇఓ కె.పూర్ణచంద్రరావు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి తాండవ కృష్ణ, సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి పి.వి.ఆంజనేయులు, సీనియర్ నాయకులు డి.రమేష్‌చంద్, ఎస్.పార్వతీశం, జెఏసి పశ్చిమకృష్ణ చైర్మన్ ఎ.విద్యా సాగర్, సెక్రటరీ ఇక్బాల్‌లు సందేశాలిచ్చారు. జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాస రెడ్డి వందన సమర్పణ చేశారు.

మధ్యాహ్నం ప్రతినిధుల సభ జిల్లా అధ్యక్షులు ఎ.ఉమామహేశ్వర రావు అధ్యక్షతన జరిగినది. ఈ సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు నాగేశ్వరరావు కార్యదర్శి నివేదిక, జిల్లా కోశాధికారి కె.సంజీవరెడ్డి ఆర్థిక నివేదిక, వై.నాగభూషణరావు ఆడిట్ నివేదిక మరియు ఎస్.పి.మనోహర్ కుమార్ ఐక్యఉపాధ్యాయ పత్రిక నివేదికలను సమర్పించారు.

2వరోజు జిల్లా మహాసభ ప్రతినిధులు నివేదికలపై చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఈ నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించారు. మహాసభలు పలు తీర్మానాలను ఆమోదించింది.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు మహాసభలో ముగింపు ఉపన్యాసం చేస్తూ 2 జిల్లాల కృషి ఫలితంగా మంచి మెజారిటీతో శ్రీ బొడ్డునాగేశ్వరరావు ఎమ్మెల్సీగా గెలవడం అభినందనీయం అన్నారు. ఐ.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జిల్లా నూతన కార్యవర్గాన్ని మరియు రాష్ట్ర మహాసభ ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ** గౌరవాధ్యక్షులు జి.పాల్ బాబూరావు, అధ్యక్షులు కె.సంజీవరెడ్డి, సహాధ్యక్షులు జి.రమేష్, డి.నవభారతి, ప్రధాన కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు, కోశాధికారి ఎస్.పి.మనోహర్ కుమార్, కార్యదర్శులు ఎం.డేవిడ్ రాజు, వి.రాధాకృష్ణ, ఎం.ఎస్.సి.రాజు, డి.శ్రీనివాసరెడ్డి, షేక్ దస్తగిరి, పి.శోభన్ బాబు, జె.లెనిన్‌బాబు, ఎం.డి.షౌకత్ హుస్సేన్, బి.కనకారావు, కె.భగీరథ, కె.వరప్రసాదు, ఎం.లక్ష్మీనారాయణ, ఎన్.రాజా, కె.ఎల్.వి.ఎన్.వి ప్రసాద్, ఐ.కొర్నేలు, పి.శివకోటేశ్వరరావు, పి.లీల, టి.వేణుగోపాల్, జి.వెంకటేశ్వరరావు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.కృష్ణ సుందర్‌రావు, సభ్యులు పి.శ్రీరామమూర్తి, కె.వి.సుబ్బారావు, ఎం.శ్రీనివాస్, కె.మల్లికార్జునరెడ్డి, పి.శ్రీనివాస మూర్తి, వై.నాగభూషణం.

## నెల్లూరులో

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా నాల్గవ మహాసభలు నెల్లూరులో మార్చి 16,17 తేదీలలో నిర్వహించారు. 16వ తేదీ ఉదయం ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు కొండాచారి, యుటియఫ్ పతాకాన్ని బి.రమణయ్య ఆవిష్కరించారు.

జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీహరి అధ్యక్షతన ప్రారంభమైన సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.జానకిరాం ఇటీవల మరణించిన ప్రముఖుల కు సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు.

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగాను, అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహలు లక్ష్యాలుగా కలిగిన యుటియఫ్ నాయకులు విద్యారంగంలో జరుగుతున్న పరిణామం పట్ల మరింత అవగాహనతోటి ఉండాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అందుతున్నదని తెలిపారు.

రాష్ట్ర సహాధ్యక్షులు పి.బాబురెడ్డి మాట్లాడుతూ యుటియఫ్ నాయకులు కార్యకర్తలు శిక్షణా తరగతులను ఏర్పాటుచేసుకొని సర్వీసు రూల్సు పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్.శంకరయ్య మాట్లాడుతూ యుటియఫ్ కార్యకర్తలు సామాజిక చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మాజీ శాసన మండలి సభ్యులు, యస్‌టియఫ్ఐ స్థాపకులు, యుటియఫ్ అగ్రనాయకులు డి.రామిరెడ్డి తొలుత మహాసభను ప్రారంభించి స్ఫూరిదాయకంగా మాట్లాడుతూ, యుటియఫ్ ఏ ఆశయంతో పుట్టిందో వివరించి నేటి నాయకత్వం కూడాదానికనుగుణంగా వ్యవహరించాలని కోరారు. మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరంధామయ్య కార్యదర్శి నివేదికను, కోశాధికారి జి.వి.భాస్కర్ ఆర్థిక నివేదికను, కె.నాగిరెడ్డి కుటుంబ సంక్షేమ పథకం నివేదికను ప్రవేశపెట్టారు. వివిధ మండలాల ప్రతినిధులు చర్చించారు.

రెండవరోజు విద్యాసదస్సు జరిగింది. ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగం అధ్వాన్నస్థితికి చేరిందని, గత 15 సంవత్సరాల్లో రోజు రోజుకు నిర్వీర్యమై పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ తరగతులను ఎంత ఆర్భాటంగా ప్రారంభిచారో అంతే వేగంగా మూతవేసే పరిస్థితి దాపురించిందని అభిప్రాయపడ్డారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఏ దేశంలో అయితే ప్రాథమిక విద్య బలంగా ఉందో ఆ దేశం ముందుందన్నారు. ప్రభుత్వం కార్యాలయాల్లో వేలాది ఖాళీలు భర్తీ కావడం లేదని, నిరుద్యోగుల సంఖ్య రోజు రోజుకు పెరిగి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రబాబు మాట్లాడుతూ అత్యంత అవినీతిపరుడైన డీఈవోను ఇప్పటి వరకు జిల్లా నుంచి సాగనంపకుండా ఆలస్యం చేస్తుంటే విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, మంత్రులు సిగ్గుతో తలదించుకోవల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా వెబ్‌సైట్‌ను విఠపు బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు కె.అజయ్‌కుమార్ యుటియఫ్ సీనియర్ నాయకులు సి.చంద్రశేఖర్, డి.గోపాల్, వి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు. చివరగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది.

**నూతన కమిటీ :** గౌరవాధ్యక్షులు పి.జానకిరాం, అధ్యక్షులు సిహెచ్. శ్రీహరి, అసోసియేట్ అధ్యక్షులు డి.గోపాల్, వి.రమాదేవి, ప్రధాన కార్యదర్శి కె.పరంధామయ్య, కోశాధికారి కె.నాగిరెడ్డి, కార్యదర్శులు జి.వి.భాస్కర్, ఎన్.వి.సుబ్బారావు, ఎం.మస్తానయ్య, పి.జనార్దనం, కె. చంద్రశేఖర్‌రెడ్డి, కె.తులసీరాంబాబు, ఏ.మురళీధరరావు, ఎన్.నవ కోటేశ్వరరావు, జి.ఎస్.రాజశేఖర్, పి.ప్రసాద్, జి.సుబ్బరాయుడు, జి.వి. చలపతిశర్మ, టి.స్వర్ణలత, జి.వెంకటేశ్వర్లు, వి.వి.శేషులు, పి.చిరంజీవు లు, బి. వెంకటేశ్వర్లు, ఎం.నాగేశ్వరరావు, ఎస్.కె.వలీ, ఆహ్మద్. ఆడిట్ కమిటీ కన్వీనరు ఓ.వెంకటేశ్వర్లు, సభ్యులు కె. శేఖర్, జి.వి.రత్నం, వై.రాఘవేంద్రరావు, ఎస్.కె.నూమాయిస్, కె.సి.నారాయణ, బి.మాధవ రావు. కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు ఎస్.కె.ఖాదర్‌భాషా, జి. నాగేశ్వరరరెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, ఎస్.హరిశ్చంద్రప్రసాద్, ఎస్.కె. ఖాజావతి, రవిబాబు, వి.వీరేంద్ర, ప్రభాకర్.

## ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా యుటియఫ్ మహాసభ మార్చి 31న ఆదిలాబాద్ పట్టణంలో సామల సదాశివ ప్రాంగణంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ మహాసభలను ప్రారంభించి ప్రసంగించారు. అంతకు ముందు సీనియర్ కార్యకర్త సాయిరి నర్సయ్య యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజం పట్ల బాధ్యత, వృత్తి పట్ల నిబద్ధతతో వ్యవహరించకపోతే విద్యావ్యవస్థ భ్రష్టుపట్టి అది ఉపాధ్యాయులకే చేటు తెస్తుందన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం పెట్టుబడిదారులకు మాత్రం భారీగా రాయితీలు ఇస్తోందని దుయ్యబట్టారు. విద్యారంగ పటిష్టతకు తోడ్పడే పర్యవేక్షణాధికారులు ఖాళీలను భర్తీ చేయడానికి మీనవేషాలు లెక్కిస్తూ, సర్కారు విద్యా హక్కు చట్టం అమలును పక్కనబెడుతూ విద్యారంగాన్ని బలహీన పరుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే తాత్సార వైఖరి విడనాడి మండల విద్యాధికారి, దిగువ శ్రేణి అధ్యాపక పదోన్నతులకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన సీనియరు కార్యకర్తలు ఎ.సుదర్శన్, జి.ఆశన్నలను, అవార్డులు పొందిన ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, పరమేశ్వర్‌లను సత్కరించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.వెంకట్ కార్యదర్శి నివేదికను, కోశాధికారి శ్రీనివాస్ ఆర్థిక నివేదికను ప్రతపాదించగా సభ్యులంతా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్ర కార్యదర్శి టి.లక్ష్మారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు మధుర్, సహాధ్యక్షులు లక్ష్మణ్‌రావు, శాంతికుమారి, కోశాధికారి శ్రీనివాస్‌లతో పాటు జిల్లా కార్యదర్శులు అత్రం ఇస్తారి, ఎన్.రవిందర్ రెడ్డి, అంజయ్య, ఊశన్న, గంగయ్య, బిక్కయ్య, బిక్కన్న, టి.సూర్యకుమార్, ఆడిట్ కన్వీనరు ఎ.లక్ష్మీకాంతరావులతో పాటు సీనియర్ నేతలు కుటుంబరావు, ఎన్.దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి టి.లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ** : గౌరవ అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్, అధ్యక్షుడు సి.లక్ష్మణరావు, సహాధ్యక్షులు అంజయ్య, శాంతి కుమారి, ప్రధానకార్యదర్శి ఎ.వెంకట్, కోశాధికారి కె.శ్రీనావాస్ కార్యదర్శులు ఎ.సురేఖ, ఊశన్న, ఎస్. గంగయ్య, సిహెచ్. బిక్కయ్య ఎన్.బక్కన్న, ఆత్రం ఇస్తారి, టి.సూర్య కుమార్, ఎన్.రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు.

## రంగారెడ్డి జిల్లా

విద్యాహక్కు చట్టాన్ని సమగ్ర రూపంతో అమలు చేసేందుకు ప్రభుత్వంపై తగు ఒత్తిడి పెంచేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులందరితో ఒక విశాల ఉద్యమం అవసరమని అలాంటి ఉద్యమ రూపకల్పనలో యుటియఫ్ ప్రధాన భూమిక నిర్వహించాలని శాసనమండలి సభ్యులు ప్రొ॥కె.నాగేశ్వర్ పిలుపునిచ్చారు. యుటియఫ్ రంగారెడ్డి జిల్లాశాఖ ఆధ్వర్యంలో దోమల్‌గూడలోని యుటియఫ్ భవన్‌లో మార్చి 31న జరిగిన జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కె.నాగేశ్వర్ ప్రసంగిస్తూ విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చి మూడేళ్ళు పూర్తి చేసుకొని పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన కర్తవ్యం ముందుకొస్తున్నా ప్రభుత్వం నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసం ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

తొలుత ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గం సభ్యులు ఎన్.పురుషోత్తమ రావు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు మహాసభను ప్రారంభించి మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించే యుటియఫ్ కార్యకర్త విధి నిర్వహణలో నిజాయితీకి, ఉద్యమ భాగస్వామ్యానికి నిదర్శనమని అన్నారు. సూత్రబద్ధవైఖరితో కూడిన విద్యారంగ సమస్యలపై కృషే నేడు యుటియఫ్‌ను అగ్రగామి సంఘంగా నిలబెట్టిందని అదే స్ఫూర్తిని కొనసాగిస్తున్న రంగారెడ్డి జిల్లా కమిటీని ఆయన ప్రశంసించారు. జిల్లా అధ్యక్షులు పి.మాణిక్‌రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎం.అంజనేయులు, కోశాధికారి ఇ.గాలయ్య నివేదికలు ప్రవేశపెట్టగా అన్ని మండలాల నుండి హాజరైన ప్రతినిధులు చర్చించి ఆమోదించారు.

మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు జిల్లా విద్యాధికారి సమస్యల పట్ల వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా దుయ్యబట్టారు. లోపాయికారీ పోస్టింగులు, అక్రమ డిప్యుటేషన్లపై చూపుతున్న శ్రద్ధ సమస్యల పరిష్కారం పై లేదని అన్నారు.

**"డిఎస్‌సి-12 నియామకాలలోని అవకతవకలపై తక్షణమే విచారణ జరిపించి అర్హతగల అభ్యర్థులకు న్యాయం చేయాలని** తదితర 10 తీర్మానాలను మహాసభ ఆమోదించింది. తదుపరి రాష్ట్ర అకడమిక్ విభాగం కార్యదర్శి ఎం.ఏ.కె.దత్తు పర్యవేక్షణలో జరిగిన ఎన్నికలలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

**నూతన కమిటీ :** గౌరవాధ్యక్షులు ఆర్.నర్సింహాచారి, అధ్యక్షులు పి.మాణిక్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎం.అంజనేయులు, సహాధ్యక్షులు ఎస్.రాజశేఖర్, డిఎల్ ప్రసన్నకుమారి, కోశాధికారి ఇ.గాలయ్య, కార్యదర్శులు పి.రమేష్‌కుమార్, ఎం.శ్రీధర్, ఎం.విజయలక్ష్మి, జి.వందన, వి.బాలకోటి, బి.రాములయ్య, బి.టెలీశ్వరయ్య, సిహెచ్. వెంకటరత్నం, డి.శ్రీనివాస్. ఆడిట్ కమిటీ : కన్వీనరు ఎన్.మహిపాల్ రెడ్డి, సభ్యులు బి.అనిల్‌కుమార్, కె.జయసింహారెడ్డి, ఎన్‌యుబి శివకుమార్, నర్సింహులు, ఎం.డి.సలీమ్, రవీందర్ గౌడ్, అకడమిక్ సెల్ కన్వీనర్ పి.జగన్నాథ్‌శర్మ, శ్రీమతి సువర్ణ రాణి, పోకల మాణిక్యం, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌నాయక్, కె.చంద్రమౌళి, కె.గోపాల్, నర్సింహులు, కె.కరుణాకర్‌రెడ్డి మహిళా సబ్ కమిటీ కన్వీనరు భువనేశ్వరి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి.సుందరయ్య.

## ప్రకాశం జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్



కె.క్రిష్ణమూర్తి రిటైర్మెంట్

యుటియఫ్ సీనియర్ కార్యకర్త కె.క్రిష్ణమూర్తి కనిగిరి మండలము చింతలపాలెం ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ మార్చి 31న ఉద్యోగ విరమణ చేశారు. కనిగిరి మండలములో అధ్యక్షులుగా చాలా సంవత్సరాలు పనిచేసి అనంతరము ప్రకాశం జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనరుగా పనిచేస్తున్న కృష్ణమూర్తిని మార్చి 31న కనిగిరి ప్రాంతీయ మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి ఎన్.రామచంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షులు కె.వెంకట్రావు, యుటియఫ్ రాష్ట్ర నాయకులు ఎం.వెంకటేశ్వర రెడ్డి, వి.ముకుందారెడ్డి, జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, నాయకులు ఎం. తిరుపతిరెడ్డి, ఏ.రామిరెడ్డి, ఎం.కోటేశ్వరరావు, ఎం.రాజు, కనిగిరి, వెలిగండ్ల, పామూరు, వై.ఎస్.పురం, హెచ్‌ఎం పీడు, పి.సి.పల్లె, మండల నాయకులు, ఉపాధ్యాయులు హాజరై ఘనంగా సన్మానించారు.

## నాగులుప్పలపాడులో విద్యా చైతన్య సదస్సు

ప్రకాశం జిల్లా నాగులుప్పపాడు మండల శాఖ ఆధ్వర్యంలో మార్చి 31న విద్యా చైతన్య సదస్సు నిర్వహించబడినది. సభ ప్రారంభంలో జాతీయ పతాకం ఎస్‌టిఎఫ్ఐ, యుటియఫ్ పతాకాలను జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ మారెళ్ల శేషయ్య, కె.ఆదినారాయణ, టి. నారాయణరావులు ఆవిష్కరించారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు డి.వీరాంజనేయులు అధ్యక్షత వహించిన ఈ సభకు నాగులుప్పలపాడు మండల శాఖ ప్రధాన కార్యదర్శి వై.వెంకట్రావు స్వాగతం పలికారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు మాజీ జెడ్‌పి వైస్ చైర్మన్ మారెళ్ల శేషయ్య స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం విద్యా చైతన్య సదస్సును రాష్ట్ర యుటియఫ్ సీనియర్ నాయకులు మరియు మాజీ ఎమ్మెల్సీ రామిరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ విద్యా చైతన్య సదస్సులు, ఉపాధ్యాయులలో చైతన్య భావాన్ని మరియు వృత్తి పట్ల అంకిత భావాన్ని పెంపొందించాలని, తద్వార ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవచ్చు నన్నారు. ఎస్‌టిఎఫ్ఐ ఆలిండియా ఉమెన్ సెల్ కన్వీనర్ ఎం.సంయుక్త మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు చైతన్య వంతులై ఉద్యమాల్లో పాల్గొనాలని, మహిళలపై జరిగే దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న పరిణామాలను, కార్పొరేట్ శక్తులు విద్యా రంగాన్ని శాశిస్తున్న విధానాలను, విద్యారంగం యెడల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలు, విద్యారంగాన్ని కాపాడుకోవడానికి తీసుకోవలసిన కర్తవ్యాలను వివరించారు.

విద్యా చైన్య సదస్సుకు వివిధ మండలాల నుండి దాదాపు 1000 మందికిపైగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హాజరైనారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.చినస్వామి వందన సమర్పణ చేశారు.

మధ్యాహ్నం మండల యుటియఫ్ శాఖ అధ్యక్షులు ఎలిక శ్రీనివాసరావు అధ్యక్షతన ఉద్యమ సదస్సు నిర్వహించారు. ఈ సభకు మండల శాఖ సహాధ్యక్షురాలు కె.పద్మ స్వాగతం పలికారు. ఈ సదస్సులో ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె. శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, జెడ్‌పి డిప్యూటీ ఇఓ కె.వెంకట్రావు, జిల్లా ఉప విద్యాశాఖాధికారి బి.విజయకుమార్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు - సదస్సులు -సమావేశాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యుటియఫ్ ఆధ్వర్యంలో మహిళా సదస్సులు, సమావేశాలు నిర్వహించారు. కొన్ని కేంద్రాలలో మహిళలకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. యుటియఫ్ మహిళా విభాగం రాష్ట్ర జిల్లా నాయకుల చొరవతో ఏర్పాటైన ఈ సదస్సులలో పలువురు మహిళా ఉన్నతా ధికారులు, మహిళా ప్రజా సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు, వృత్తి నిపుణులు హాజరై సందేశాలిచ్చారు. మహిళా ఉపాధ్యాయులలో నూతనోత్సాహాన్ని, ఉద్యమ స్ఫూర్తిని కలిగించారు. వివిధ కేంద్రాలలో నిర్వహించిన మహిళా దినోత్సవ వార్తా విశేషాలు సంక్షిప్తంగా........

## చట్టాల సక్రమ అమలుతో మహిళల సమస్యలు దూరం



సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను సక్రమంగా అమలు చేస్తే మహిళల సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని హైకోర్టు న్యాయ మూర్తి జస్టిసఌ బి.చంద్రకుమారఌ అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుస్కరించుకొని మార్చి 8న హైదరాబాద్ జిల్లా యుటియఫ్ ఐద్వా, సిటుల ఆధ్వర్యాన సుందరయ్య కళా నిలయంలో మహిళా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఎక్కడైనా సరే మహిళలకు అన్యాయం జరిగిందని తెలిస్తే యువత తక్షణం స్పందించి బాధితులకు బాసటగా నిలవాలన్నారు. ఫ్యూడల్ వ్యవస్థ వల్లే మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని, ఆందోళన వ్యక్తం చేశారు. సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకోవడమే దీనికి ప్రత్యామ్నాయం అన్నారు. హింసకు వ్యతిరేకంగా గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ఒక పది కలిసి బృందంగా ఏర్పడి మహిళలకు రక్షణగా నిలవాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎం.సంయుక్త, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు టి.జ్యోతి, సిఐటియు కార్యదర్శి కె.ధనలక్ష్మి సదస్సునుద్దేశించి ప్రసంగించారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులురాలు కె.రేణు, ఐద్వా జిల్లా కార్యదర్శి మీనా, సిటు జిల్లా కార్యదర్శి ఎం.పద్మశ్రీ అధ్యక్షత వహించారు. 80 మంది ఉపాధ్యాయినులు, 200మంది ఐద్వా, సిటు కార్యకర్తలు, మూడు సంఘాల జిల్లా నాయకులు హాజరైనారు.

### విజయనగరం జిల్లా

విజయనగరం జిల్లాలో మార్చి 6 నుండి 12వ తేదీ వరకు మహిళా దినోత్సవాలను జరిపారు. కొన్ని కేంద్రాలలో ఐద్వా, శ్రామిక మహిళల తో ఉమ్మడిగా, మరికొన్ని కేంద్రాలలో యుటియఫ్ బ్యానర్‌పై స్వతంత్రం గా నిర్వహించారు. వ్యాసరచన (మహిళలు-రక్షణ), క్విజ్ పోటీలు, పాట పోటీలు, కుర్చీలాటలు వంటివి నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు సదస్సులలో బహుమతులు అందజేశారు.

విజయనగరం జిల్లా కేంద్రంలో, మెరకముడిదాం, రామ భద్రపురం, బొబ్బిలిలో "మహిళలు-రక్షణ-సమాజం పాత్ర" అనే అంశంపై సదస్సులు జరిగాయి. గంట్యాడ, పార్వతీపురం, కొత్తవలసలలో మహిళా సాధికారితపైన, సీతానగరం, తెర్లాం మండల కేంద్రాలలో "వినిమయ సంస్కృతి – మహిళలపై ప్రభావం" అనే అంశంపై సదస్సులు జరిగాయి. అన్ని సదస్సులలో పోలీసు, ప్రభుత్వ అధికారులు, యుటియఫ్, ఐద్వా, శ్రామిక మహిళా సంఘాల నాయకులు పలువురు ప్రసంగించారు.

వారోత్సవాల చివరి రోజున బొబ్బిలిలో ముగింపు సభను జరిపారు. ముగింపు సభకు మున్సిపల్ కమీషనర్ కుమారి వి.చంద్రిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న మహిళా టీచర్లు పద్మావతి, ఉషారాణిలను సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో 80 రకాల ఫోటోలను ప్రదర్శించారు. ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కార్యదర్శి కె. విజయ గౌరి, సహాధ్యక్షులు జి.నిర్మల, జిల్లా కార్యదర్శి వి.పార్వతి, మహిళా నాయకులు జి.పద్మజ, జిఆర్ లావణ్య,గీత, జ్యోతి, ఇ.దేవి, కామేశ్వరి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.రాము, కె.శేషగిరి, గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, జిల్లా కార్యదర్శులు ఎం.కృష్ణారావు, పి.మధు, వై.స్వామినాయుడు, యుటియఫ్ మండల నాయకులు, ఐద్వా, సిఐటియు నాయకులు వి.ఇందిర, లక్ష్మి, ఆర్.శ్రీదేవి, బి.సుధ, టి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా

**పి.గన్నవరం :** యుటియఫ్ సారధ్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవము అత్యంత వైభవంగా జరిగింది. 60మంది మహిళలు పాల్గొన్నారు. మహిళా కార్యదర్శి కె.సుజాతారాణి అధ్యక్షతన జరిగిన ఈ సభలో యుటియఫ్ కార్యకర్త కె.జనార్ధన్‌స్వామి సేకరించిన డా॥అంబేద్కర్ సూక్తులు అనే పుస్తకాన్ని ఎంఇఓ కోట రామ్మోహనరావు ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు జి.ఆనంద రావు, కార్యదర్శి వి.రత్నం, పలువురు యుటియఫ్ కార్యకర్తలు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మామిడికుదురు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మార్చి 8న నిర్వహించారు. మండల శాఖ సహాధ్యక్షురాలు ఎన్.శారద అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి మరియు మండల అభివృద్ధి అధికారిణి వి. ధనలక్ష్మీ దేవి, మండల రెవిన్యూ శాఖాధికారి పి.వి.వి.సత్యనారాయణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస్ పాల్గొన్నారు. అంగన్‌వాడీ నాయకురాలు సూర్యావతి, ఆశ వర్కర్లు, మహిళా ఉపాధ్యాయినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రంపచోడవరం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యుటియఫ్ మరియు మహిళా శ్రామిక సంఘాల ఆధ్వర్యంలో మార్చి

8న రంపచోడవరంలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి మండల సహాధ్యక్షురాలు ఇ.శ్రీమణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఐటిడిఏ పిఓ సిహెచ్. నాగరాణి, సబ్-కలెక్టర్ గంధం చంద్రుడు హాజరైనారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏజెన్సీ మేజిస్ట్రేట్ గోపాలకృష్ణ మరియు ఉపాధ్యాయినులు మరియు సిఐటియు శ్రామిక మహిళలు పాల్గొన్నారు.

**తాళ్ళరేవు :** తూర్పుగోదావరి జిల్లా తాళ్ళరేవులో మహిళా సదస్సు నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.




**జగ్గంపేట :** యుటియఫ్ జనవిజ్ఞాన వేదిక మండల శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల యుటియఫ్ సహాధ్యక్షురాలు ఆర్.కరుణశ్రీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ ఎన్.బుజ్జి మాట్లాడారు. వాకర్స్ క్లబ్ జిల్లా గవర్నరు జి.ప్రభావతి సందేశం అనంతరం రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను 10మంది వివిధ రంగాలకు చెందిన మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు టి.సూర్యనారాయణ, ఎం.మల్లేశ్వరరావు, హెచ్‌ఎంలు ఇందిరదేవి, కె.జయలక్ష్మి, జిల్లా కౌన్సిలర్ పి.లీల, జెవివి అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీహరి, పిహెచ్‌యు వర్మ తదితరులు పాల్గొన్నారు.

**అమలాపురం :** అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాలు, అమలాపురం పట్టణ శాఖల ఆధ్వర్యములో మార్చి 8వ తేదీన అమలాపురం నందు యుటియఫ్, ఐద్వా, శ్రామిక మహిళ సంఘాల ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించబడినది. పట్టణ శాఖ అధ్యక్షురాలు పి.యస్.శిరో మణి అధ్యక్షత వహించగా, యుటియఫ్ జిల్లా కార్యదర్శి శ్రీమతి యం.విజయగౌరి, ఐద్వా జిల్లా కార్యదర్శి సి.హెచ్.రమణి, లయన్స్ క్లబ్ విశిష్ట బాధ్యులు శ్రీమతి కె.సంధ్యావళి, అమలాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శాంతామణి, ప్రముఖ న్యాయవాది పచ్చిమాల బాబ్జీ, శ్రామిక మహిళా బాధ్యులు శ్రీమతి విజయలక్ష్మీ, జిల్లా యుటియఫ్ బాధ్యులు ఎం.వెంకటేశ్వరరావు, టి.కామేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు. ఆర్.యం.డి.లక్ష్మీ, సిహెచ్.గౌరీనాగమణి, ఎన్.వి.రత్నకుమారి, ఎం.హిమలావతి, ఆర్. వసంత ఆధ్వర్యం వహించారు. ఎల్.ఐ.సి. మహిళా ఉద్యోగుల సమకూర్చిన వస్త్రములను పేద వృద్ధ మహిళలకు పంచడం జరిగింది. సదస్సు అనంతరం సుమారు 200 మందితో మానవహారం నిర్వహించారు.

**అంబాజీపేట :** అంబాజీపేట మండల శాఖ ఆధ్వర్యంలో మార్చి 5న ఉదయం మహిళా సదస్సు, మధ్యాహ్నం ఆటల పోటీలు నిర్వహించారు. సదస్సుకు మండల శాఖ అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీమతి పి.సత్యనారాయణమ్మ అధ్యక్షత వహించారు. జిల్లా యుటియఫ్ అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి, అంబాజీపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.రాంబాబు, మండల విద్యాశాధికారి జె.సోమేశ్వరశర్మ, యుటియఫ్ జిల్లా కార్యదర్శి టి.కామేశ్వరరావు, ఐద్వా బాధ్యులు ఎస్తేరు రాణి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయిని యస్.దుర్గాదేవి, మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు.

**అయినవిల్లి :** అయినవిల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మార్చి 8వ తేదిన మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముక్తేశ్వరం నందు మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మండల శాఖ అసోసియేట్ అధ్యక్షురాలు యస్.సరోజినిదేవి, రంగమహాలక్ష్మీ సుబ్బలక్ష్మీలు నేతృత్వం వహించారు. జిల్లా కార్యదర్శి యం.విజయగౌరి, ప్రముఖ వైద్యురాలు అనంతలక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

**దుగ్గిరాల :** యుటియఫ్ దుగ్గిరాల మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యుటియఫ్ మండలశాఖ సహాధ్యక్షురాలు బి.ఫాతిమా మేరి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా సహాధ్యక్షులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మరియమ్మ, పెనుమూలి ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.శేషవర్ధిని, మహిళా కార్యదర్శి ఎం.కళ్యాణి, జిల్లా మహాసభ ప్రతినిధి పి.అన్నేమేరి, మండలశాఖ ప్రధానకార్యదర్శి ఎం.డి. గయాసుద్దొలా తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకం అందరిని అలరింపజేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.

## ప్రకాశం జిల్లా

**కనిగిరి :** 2013 మార్చి 8న యుటియఫ్, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. యర్రం ప్రమీల కుమారి అధ్యక్షత వహించగా స్థానిక శాసనసభ్యులు ముక్క ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాజకీయాలలో స్త్రీలు రాణించాలని, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను గురించి వివరించారు. జిల్లా సహాధ్యక్షురాలు ఎం.ప్రేమమ్మ, మహిళా కన్వీనింగ్ కమిటీ సభ్యురాలు ఆర్ఎం ఝాన్సీపాల్, ప్రముఖ వైద్యులు డా॥ అనూరాధ ప్రసంగించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వి.మాల కొండారెడ్డి, జిల్లా కార్యదర్శి నల్లపు రామచంద్రారెడ్డి, యుటియఫ్ మహిళా విభాగం సభ్యులు జి.సబ్బరత్నం, వై.ప్రమీల, ఎం.వెంకటలక్ష్మమ్మ, వి.కవిత, జి.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా




**సూళ్ళూరుపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ యుటియఫ్ తడ, సూళ్ళూరు పేట, దొరవారి సత్రం మండల శాఖల సమిష్టి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు మూడు మండలాల నుండి 74 మంది మహిళా ఉపాధ్యాయినులు హాజరైనారు. అరుణకుమారి సభకు

అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) సూళ్ళూరు పేట ప్రధానోపాధ్యాయిని ఆర్.మెర్సీ మాణిక్యం, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.చలపతి, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సి.చంద్రశేఖర్ సందేశాలిచ్చారు.

ఈ సభలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎస్.చెంగయ్య, యుటియఫ్ జిల్లా కార్యదర్శి జి.జె.రాజశేఖర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.సుబ్రహ్మణ్యం, జి.రవి, కె.సుబ్బారావు, కె.నాగభూషణం, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

**కావలి :** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా యుటియఫ్ కావలి ప్రాంతీయ మండల శాఖల ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. మహిళా సదస్సుకు మహిళా విభాగం కన్వీనర్ బి.శ్రీదేవి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా హరితా దేవి, జిల్లా శ్రామిక కార్యదర్శి ఎస్‌కె రహనాబేగం, యుటియఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.బాబురెడ్డి, కావలి మండల ఎండిఓ వసుంధర, కొండాపురం మండల తహసిల్దారు, బోగోలు మండి ఎంఇఓ జి.శైలజ, యుటియఫ్ సీనియర్ నాయకురాలు సంపత్ కుమారి, జెవివి కావలి పట్టణ కార్యదర్శి కళ్యాణిలు పాల్గొని మాట్లాడారు.




ఈ కార్యక్రమంలో యుటియఫ్ మహిళా నాయకులు ఏవిఎన్ఆర్ లక్ష్మి, కె.పద్మ, ముత్తులక్ష్మి, సుమతిదేవి, శ్రీవేణి మరియు యుటియఫ్ జిల్లా కార్యదర్శి జి.వి.చలపతి శర్మ, పి.జానకిరాం, ప్రాంతీయ శాఖల నాయకులు, ఇతర మహిళలు పాల్గొన్నారు.

**వేదాయపాళెం**: నెల్లూరు నగరం వేదాయపాళెంలో యుటియఫ్ ఆధ్వర్యంలో మార్చి8న "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డ్వామా పిడి గౌతమి, ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసుల రెడ్డి హాజరయ్యారు. ఇతర మహిళా సంఘాల బాధ్యులు సందేశాలు ఇచ్చారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు వి.రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి జె.స్వర్ణలత సమన్వయం చేశారు. ఎల్ఐసి మహిళా విభాగం నుంచి జగదీశ్వరి మాట్లాడుతూ నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళా దినోత్సవం విశిష్టతను తెలిపే ఘట్టాలను పవర్‌పాయింట్ ద్వారా ప్రదర్శించారు. పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలు హరిత, శ్రామిక మహిళా క్యారదర్శి ఎస్.కె.రెహనాబేగం, పొదలకూరు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బాలనాగమ్మ, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు పి.బాబురెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి కె.పరంధామయ్య, సహాధ్యక్షులు డి.గోపాల్, కోశాధికారి జి.విభాస్కర్, జిల్లా కార్యదర్శులు కె.తులసీరాంబాబు, ఎన్.వి.సుబ్బారావు, ఐరేంద్రలతో బాటుగా మహిళా నాయకురాళ్ళు లత, సుభాషిణి, భారతి విజయకుమారి, ప్రమీల, పద్మావతి పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయినులు హాజరయ్యారు. ఇంకా జిల్లాలోని కేంద్రాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

### కర్నూలు జిల్లా

కర్నూలులో యుటియఫ్ సిఐటియు, ఐద్వాల ఆధ్వర్యంలో మార్చి 8 మరియు 9 తేదీలలో మున్సిపల్ హైస్కూల్‌నందు సదస్సులు, ఆటల పోటీలు నిర్వహిచబడినవి. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.నిర్మలతోపాటు యుటియఫ్ నాయకులు రమాదేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. డోన్‌లో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు ఆధ్వర్యంలో, ఆదోనిలో జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య ఆధ్వర్యంలోను, వెల్దుర్తిలో జిల్లా కార్యదర్శులు ఎస్ఎం జయరాజు, సహాధ్యక్షులు ఎస్.వి.రమణమ్మ ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు. ఆత్మకూరులో జరిగిన సదస్సులోల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వీరారెడ్డి, జనార్ధన్ పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

**హిందూపురం :** యుటియఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా హిందూపురం మహిళా డిగ్రీ కళాశాలలో మార్చి 8న మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం (రూరల్ & అర్బన్), లేపాక్షి, పరిగి మండల శాఖల నుండి యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు, మహిళా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎన్ఎస్‌పిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖాదర్, విశ్రాంత ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, హిందూపురం ఎంఇఓ సిరాజుద్దీన్, లేపాక్షి ఎంఇఓ నాగరాజు, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేంద్ర, విజయభాస్కర్, అనంతపురం ఆర్ట్స్ కళాశాల లెక్చరర్ ప్రగతి, ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి మారుతీ శ్రీనివాస్, హిందూపురం జోన్ మహిళా విభాగం ప్రతినిధులు శారద, శ్రీదేవి, పద్మావతి, శ్రీలక్ష్మి, సావిత్రి, విజయలక్ష్మి యింకా 50మందికిపైగా యుటియఫ్ కార్యకర్తలు, 150మందికి పైగా మహిళా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

### ఖమ్మం జిల్లా

భవిష్యత్ తరాన్ని ఉన్నత భావాలు కల్గిన వారుగా తీర్చిదిద్దే అవకాశం కేవలం మహిళలకు మాత్రమే ఉందనీ, పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఆ అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, జిల్లా ఆడిట్ ఆఫీసర్ ఎస్.మోనికా జీవన్మయి అభిప్రాయపడ్డారు. యుటియఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్చిన జరిగిన "మహిళా సదస్సు"లో మాట్లాడారు. ఐద్వారాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు వివక్షతలేని సమానత్వాన్ని బోధించాలనీ, స్త్రీ స్వశక్తి మీద నిలబడేలా శిక్షణ యివ్వాలన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.విక్రమ్‌రెడ్డి సందేశం ఇచ్చారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఏ.రమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రామిక మహిళా కన్వీనర్ పి.రూన్సీ కుమారి, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బి.ఉదయశ్రీ ప్రసంగించారు. సమావేశానికి ముందు ఉపాధ్యాయినులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమాని కి యుటియఫ్ మహిళా నాయకులు గీత, శాంతి, షమ్మి తదితరులు నాయకత్వం వహించారు. ఖమ్మంతోపాటు సత్తుపల్లి, మధిర, పాల్వంచ, కొత్తగూడెం, కల్లూరు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో కూడా సదస్సులు నిర్వహించారు.

## ఆదిలాబాద్ జిల్లా

**కాగజ్‌నగర్ :** ఆర్థిక స్వాతంత్ర్యం కోసం మహిళలు ఉద్యమించాలని శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 7న సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి భవన్‌లో శ్రామిక మహిళా సదస్సు నిర్వహించారు. అలిండియా నవోదయ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.మంజుల, ప్రముఖ వైదుర్యాలు అనిత, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు శాంత కుమారి మాట్లాడారు. శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ త్రివేణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ముంజం శ్రీనివాస్, ఐకెపి సిఏల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సునీత, అంగన్ వాడీ యూనియన్ నాయకురాళ్లు వెరోనికా, కె.విజయ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా కేంద్రంలోని యుటియఫ్ కార్యాలయంలో జరిగిన మహిళా సదస్సుకు మహిళా విభాగం జిల్లా కన్వీనర్ ఇ.వి.జయలక్ష్మి, అధ్యక్షత వహించగా, జిల్లా విద్యాశాఖాధికారి ఎ.జగదీష్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఉమాదేవి, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి "లింగ వివక్షత – నివారణ– బాలికా విద్య – మహిళా ఉపాధ్యాయుల కర్తవ్యం" అనే అంశంపై ప్రసంగించారు. డిఇఓ జగదీష్ మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో సగభాగమైనప్పుడు మాత్రమే సమాజాభివృద్ధి సవ్యంగా ఉంటుందని, ఈ 21వ శతాబ్దంలో కూడా మహిళలపై వివక్ష కొనసాగడం సహించరానిదని, ప్రతి మహిళ చదువుకుంటేనే అన్ని రంగాలలో రాణిస్తుందని తెలిపారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, నల్లగొండ మండల విద్యాధికారి కె.అరుంధతి, తిప్పర్తి మండల విద్యాధికారి ఎం.సుశీల, యుటియఫ్ జిల్లా కార్యదర్శు లు ఎన్. సరళ, బి.అరుణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శంకరమ్మ, విజయలక్ష్మి, లలితాదేవి, సుజాత, బి.శైలబాల, కార్యకర్తలు నర్సమ్మ, అరుణ, రజిత, కమలాదేవి, రమాదేవి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలో యుటియఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మహిళా సదస్సుకు జిల్లా కార్యవర్గ సభ్యురాలు పద్మలీల అధ్యక్షత వహించగా, స్థానిక వైద్యులు దుర్గాబాయి, ప్రముఖ అడ్వకేట్ రమాదేవి, జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి సిహెచ్. రాములు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి ఎన్.సోంబాబు, వివిధ మండలాల మహిళా ఉపాధ్యాయులు అరుణ భారతి, ఝాన్సీ, రజిత, మంజుల, లీలావతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మిర్యాలగూడెం :** పట్టణంలో నిర్వహించిన మహిళా సదస్సులో జిల్లా కార్యవర్గ సభ్యులు వై.అరుణకుమారి అధ్యక్షత వహించగా స్థానిక ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, తహసీల్దార్ రమాదేవి, డా॥ భవాని, యుటియఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి.లక్పతినాయక్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసాచారి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

## మహబూబ్‌నగర్ జిల్లా

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య వక్తలుగా డా॥ ప్రతిభ, డిఇఓ సుదర్శన్‌రెడ్డి, డివైఇఓ గోవిందరాజులు హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు జిల్లా సహాధ్యక్షురాలు డబ్ల్యు హేమలత అధ్యక్షత వహించగా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ప్రధానకార్యదర్శి ఎన్.కిష్టయ్య, ఎం.వెంకటప్ప, కార్యదర్శి ఉమాదేవి మరియు సుజాతలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతున్నప్పటికి యింకా ఆర్థిక స్వావలంభన రావాలసిన అవసరం ఉందన్నారు.

## మెదక్ జిల్లా




**నారాయణఖేడ్ :** మార్చి 8న నారాయణఖేడ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సుకు అతిథులుగా రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు జ్ఞానమంజరి, జిల్లా ప్రధానకార్యదర్శి డి.సాయిలు, నారాయణఖేడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎంఇఓ ఎస్.భీంసింగ్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా కులకర్ణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.సుజాత, శ్రామిక మహిళా అధ్యక్షురాలు నాగేశ్వరి హాజరై తమ సందేశాలను యిచ్చారు. సదస్సుకు కె.శశికళ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో 150కిపైగా మహిళలు పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** మెదక్ జిల్లా సంగారెడ్డిలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యుటియఫ్, ఐద్వా, శ్రామిక మహిళా సంఘం (సిఐటియు)ల సంయుక్తాధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.అరుణశ్రీ, సిఐటియు శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ కె.నర్సమ్మ అధ్యక్షవర్గంగా వహించగా, డిఇఓ జి.రమేష్ ముఖ్య అతిథిగా, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎం.సంయుక్త ప్రధాన వక్తగా పాల్గొన్నారు. సంయుక్త మాట్లాడుతూ మహిళా దినోత్సవ స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలన్నారు. పాఠశాలల్లో భౌతిక వసతుల కల్పన తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వం కదలాలని డిమాండ్ చేశారు. నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో మహిళల పరిస్థితి పెనంలోంచి పొయ్యిలో పడ్డట్లయిందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాధికారి జి.రమేష్ మాట్లాడుతూ మహిళా సదస్సుకు విచ్చేసిన మహిళలను అభినందిస్తూ స్త్రీ ఆలోచనా సరళిలో మార్పు తీసుకు రావడానికి యిలాంటి సామాజిక చైతన్య సదస్సులు తోడ్పడుతాయని అన్నారు. ప్రముఖ మహిళా న్యాయవాదికి శైలజ, జిల్లా అధ్యక్షులు టి.లక్ష్మారెడ్డి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి శైలజ మాట్లాడారు. అంతకుముందు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.సువర్ణ, కార్యవర్గ సభ్యులు కె.శ్రీదేవి, కల్పన, శైలజ, అనిత, ప్రగతి, సబిత తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం 3 సెంటర్లు 250, విజయనగరం 8 సెంటర్లు 535, తూర్పుగోదావరి 27 సెంటర్లు 1770, పశ్చిమ గోదావరి : 6 సెంటర్లు 610, కృష్ణ : 6 సెంటర్లు 450, గుంటూరు : 4 సెంటర్లు 250, ప్రకాశం 16 సెంటర్లు, 1545, నెల్లూరు : 5 సెంటర్లు 675, చిత్తూరు : మదనపల్లి, అనంతపురం : 1 సెంటరు 150, కడప : 1 సెంటరు 21, కర్నూలు 9 సెంటర్లు 285, ఖమ్మం : 8 సెంటర్లు 750, నల్లగొండ 6 సెంటర్ల 666, అదిలాబాదు: 1 సెంటరు 100, మెదక్ 3 సెంటర్లు 304, ఎం.నగర్: ఒకే సెంటరు 330, కరీంనగర్ : 1 సెంటరు 40, రంగారెడ్డి: 1 సెంటరు 100, హైదరాబాద్ : 1 సెంటర్ 100 మంది పాల్గొన్నారు.**

## హైదరాబాద్‌లో ఎయిడెడ్ టీచర్ల ఆకలి యాత్ర

హైదరాబాద్ జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది 2నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భంలో జీతాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ హైదరాబాదు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి7న డిఎస్‌సీ ఆఫీసు ముందు ఆకలియాత్ర, మెరుపు ధర్నా నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్ల పట్ల ప్రభుత్వం సవతి తల్లిప్రేమను చూపుతుందని, కనీసం నెలవారీ జీతాలను కూడా సకాలంలో అందించకపోవడం గర్హనీయమైందని పేర్కొన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎం.సంయుక్త మాట్లాడుతూ రోజు రోజుకు ఎయిడెడ్ స్కూళ్ళ ప్రాధాన్యతను ప్రభుత్వం తగ్గిస్తుందని, జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో వుందని, ప్రమోషన్లు, నియామకాలు కూడా ఇవ్వకుండా వారిని నానా ఇబ్బందులు పాలు చేస్తుందంటూ, ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని ఖండించారు.

ఆ తర్వాత జె.డి.సర్వీసెస్ మస్తానయ్యను, సిఇఓ వెంకటరత్నంలకు మెమోరాండం సమర్పించగా వారు వెంటనే స్పందించి ఉపాధ్యాయుల వద్దకు వచ్చి రెండు,మూడు రోజుల్లో జీతాల బడ్జెట్ విడుదలచేస్తామని హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వై.కొండలరావు, మేడె దేవదాస్‌లు తెలిపారు. ఎన్.రమేష్, సంజీవరావు, రేణు, సుబ్రహ్మణ్యం, ఇబ్రహీం, లక్ష్మణ్‌రావు, రమాదేవి, రామకృష్ణ, శ్యాం, నర్సింగ్‌రావు, చారి, మొ॥వారు పాల్గొన్నారు. అధికారుల హామీల మేరకు 11వ తేదీన రు10కోట్లు జీతాల గ్రాంటు విడుదల చేశారు.

## యుటియఫ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం, ప్రతిభా పరీక్షలు




యస్.పి.యస్.ఆర్.నెల్లూరు జిల్లా జలదంకి మండల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28తేది జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదికతో కలిసి 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు పిల్లలకు ప్రతిభా పరీక్షలు, వ్యాస రచన, చిత్రలేఖనం క్విజ్ వంటి పోటీలు నిర్వహించారు. దీనికి మండలంలో 40 పాఠశాలలు నుండి 350 మంది పిల్లలు పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. పాల్గొన్న పాఠశాలలకు యుటియఫ్ మండల శాఖ పక్షాన జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షుడు పి.లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.రవికుమార్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు పి.జానకిరాం, జిల్లా కార్యదర్శి జి.వి.చలపతి శర్మ ముఖ్య అథిధులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల ప్రతిభను, సృజనాత్మకతను పరీక్షించుకుని ప్రతిభను మెరుగు పురుచుకోనుటకు దోహదపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ ప్రధాన కార్యదర్శి యస్.వి.దుర్గాప్రసాద్, కోశాధికారి ఎం.చాంద్ భాషా, యం.భాస్కర్ నారాయణ, విద్యావిభాగం కన్వీనర్ జి.శ్రీనివాసరావు, జె.రాంమోహన్, బి.శ్రీనివాసులు, ఎం.పున్నారావు, వి.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు జె.వి.వి జిల్లా కార్యదర్శి బి.వెంకటేశ్వర రావు మరియు మండలంలోని ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## సిసిఏ వార్షిక గ్రేడింగ్ నమూనా

**Rajiv Vidya Mission (SSA) AP Hyderabad**

**Annual Grading of Child under CCE for 2012 - 13**

1. Formative Test (4) - 25%
2. Summative I & II (2) - 25%
3. Summative III (1) - 50%

100%

| Grade | Grade Range | Level | Value | In the form of Marks |
|---|---|---|---|---|
| A+ | 3.5 - 40 | Out standing | 4 | Above 70 |
| A | 2.5 - 3.49 | Excellent | 3 | 61 - 70 |
| B+ | 1.5 - 2.49 | Good | 2 | 51 - 60 |
| B | 0.5 - 1.49 | Fair | 1 | 41 - 50 |
| C | 0 - 0.49 | Need Help | 0 | Below 40 |

Example :

Child Name : K.Ramana, Class :V Year : 2012-13

Calculation :

One student grading after Annual Examinations (Summative -3) at the end of Academic year.

**Formative Tests :**

| Formative Test | Grade | Value | Average |
|---|---|---|---|
| F1 | B | 1 | $\frac{10}{4} = 2.5$ |
| F2 | A | 3 | |
| F3 | A+ | 4 | |
| F4 | B+ | 2 | |
| **Total** | | **10** | |

**Summative I & II**

| Summative Test | Grade | Value | Average |
|---|---|---|---|
| S1 | A | 3 | $\frac{7}{2} = 3.5$ |
| S2 | A+ | 4 | |
| **Total** | | **7** | |

**Summative III**

| Summative Test | Grade | Value | Average |
|---|---|---|---|
| Summative III | A+ | 4 | 4 |

**Final Calculation**

| Level of Test | Average Marks | Weightages |
|---|---|---|
| Formative Tests (4) | 2.5 | 2.5 x 1/4 = 0.625 (25%) |
| Summative I & II (2) | 3.5 | 3.5 x 1/4 = 0.875(25%) |
| Summative III | 4 | 4 x 1/2 = 2.000(50%) |

Annual Grade of the Child : A+

# ఎమ్మెల్సీ ఎన్నికల నిధికి విరాళాలు అందచేసినవారు

